చట్ట రీత్యా prohibition అమలు పెడితే తీయలేని పరిస్థితి ఉన్నది. ఈ legal difficuly ఎట్లా అధిగమించడం అనే సమస్య ఉన్నది. లేదని నేను అనను, దానికి ఆలోచి-చండి ఈ నాడు కేంద్ర ప్రభుత్వం అనేక సవరణలు తెచ్చిపెట్టింది. Constitution లో ఎక్కడైతే బాగాలేదు అనుకుంటున్నదో అక్కడ సవరించడం, ఎక్కడైతే అవసరం అనుకుంటున్నదో అక్కడ చేర్చడం జరుగుతూనే ఉన్నది. సమాజాన్ని నైతికంగా, సాంఘికంగా, ఆర్థికంగా, ఆరోగ్య రీత్యా సర్వ విధాల నాశనం చేస్తున్నటువంటి ఈ విధానమును సవరించడం అవసరం. మన ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి చెప్పడంలో తప్పు ఏమి ఉన్నది ఎందుకు చెప్పకూడదు? నిజంగా నమ్మకం ఉన్నది అంటారా నమ్మకం ఉన్నట్లు చేయండి. లైసెన్సు పుచ్చుకొని త్రాగితే తప్పు లేదని licence లేకుండా త్రాగిన వాడు శిక్షార్హుడు అని ఆలోచిస్తున్నది. ప్రభుత్వం సామాన్య ప్రజల దగ్గరనుంచి పిండుతున్న డబ్బు, ఇంకా పిండదలచుకున్న డబ్బును ఏమి చేస్తున్నది? జైలులో ఈ నాడు 60, 70 వరకు ప్రొహిబిషన్ ముద్దాయిలు తప్ప మరొకరు లేరు. వారి యొక్క భోజన వసతులు, నదుపాయములు, ఈ administrative cost నంతా ఎవరి డబ్బునుండి భరిస్తున్నారు? ఈ రోజున sales tax, ఇంకా ఇతర taxes అనేకం వసూలు చేస్తున్నారు ఆఖరికి అడుక్కునే అనాధ కూడ మనకు sales tax ఇస్తున్నాడు. Experimental క్రింద మేము ఒక మారు ఈ మాట అన్నాము కాబట్టి మేము పుచ్చుకుంటే పుచ్చుకుంటాము ఈ విధానం రద్దు చేయము అనే వాడన చాల ప్రమాదకమైనటువంటి, విపరీతమైనటువంటి పరిణామాలకు దారితీస్తుందన మనవి చేస్తున్నాను. త్రాగుడు కావాలని కాదు. 3, 4 తరాల తరువాత బంగారం ముద్దలు పంచిపెట్టినా గీత వృత్తికి పోవడానికి ఇష్టపడరు. గీతవృత్తి ఉండాలని కాదు పోవడానికి ప్రయత్నిస్తున్నాను వేరే గత్యంతరం లేక దీనిమీద ఆధారపడి ఉన్నాడు. ఈనాడు గీత పనివాడియొక్క కొడుకు 3rd form చదువుతున్నవాడిని చెట్టుగీతకు వెళ్ళమంటే— వాడి ప్రాణం అయినా యిస్తాడుగాని చెట్టుగీతకు వెళ్ళడు. పరిస్థితిని గమనించండి. గీత పని వాళ్ళగురించి prohibition వద్దంటున్నాము అనే భావం ఎవరిలోనైనా ఉంటే విరమించుకోవాలని, అటువంటి భావం మాకు ఏమాత్రం లేదని మనవి చేస్తున్నాను ఈ మధ్యలోనే 800 సొసైటీలకు లైసెన్సులు యిచ్చాము అన్నారు. మంత్రిగారితో మనవి చేసుకున్నాను అందరికి న్యాయంగా అన్ని జిల్లాలకు సమానంగా పంచుతామని అన్నారు నిన్ననే జాబితా ఒకటి supply చేశారు. ఈ జాబితాలో వరంగల్—42, నల్గొండ-40, కరీంనగర్-48, మహబూబ్‌నగర్—49, నిజామాబాద్-30, మెదక్-40, ఆదిలాబాద్-16 ఖమ్మం-16, హైదరాబాద్ 17. Equality ఉన్నదో లేదో సభ్యులందరికీ ప్రత్యక్ష నిదర్శనమే అయితే ఒక విషయం చెప్పవచ్చు. ఆయా జిల్లాలలో ఉన్నటువంటి individual shops యొక్క సంఖ్యనుబట్టి proportionate గా భాగించాము. అంటే ఎంత strength ఉన్నదో మాదగ్గర ఆ సంఖ్యలేదు. మొత్తంమీద పంపకం చేసినారు కొంత మంది స్నేహితులు వచ్చి బాధపెట్టారో ఏమో అందువల్ల యిచ్చారు అని అనుకోడానికి ఆస్కారం యిచ్చినది ఈ జాబితా అని మనవిచేయక తప్పదు. అందు

చేత సమానమైన దృక్పథం అవలంభిస్తున్నాం అని చెప్పడానికి యిందులో అవ కాశంలేదు ఈ మధ్య calling attention notice కు మంత్రిగారు సమాధానం యిచ్చారు. ఆ సమాధానం తమరు పరిశీలించే ఉంటారు ఇప్పుడున్న గ్రూపులు రద్దు చేశాము ఆ గ్రూపులు రద్దుచేసి వేలంవేస్తే 9 లక్షల రూపాయలు అద నంగా లాభంవచ్చినట Individual shops కు కూడ లాభం ఉంటుంది. కాబట్టి ఈ సంవత్సరం వేసిన రు. 6-4-0 చాలదు. గవర్నమెంటుకు నష్టం వస్తున్నది కాబట్టి ఆ నష్టాన్ని భర్తీ చేసుకోడానికి మరొక 6-4-0 వేస్తాము అంటున్నారు. ఈ పోలిక ఎట్లా ఉన్నదో తమరే పరిశీలించండి గ్రూపులలో లాభం వచ్చినది కాబట్టి individual society మీద అదనమైన levy వేస్తామంటున్నారు ఇది న్యాయమా? అప్పటికే మనవి చేశాను. 2 మాసాలు time ఉన్నది. August September ఇప్పుడు 1,012 Village Co-operatives నడుస్తున్నాయి అంటు న్నారు ఒకటో రెండో పరిశీలించండి గత సంవత్సరం ఏవిధంగా వ్యవహారం నడిపారు. చెట్టు పన్ను ఎంతకట్టినారు. వారియొక్క కొట్టు పన్ను ఎంత? వారి ఖర్చులు ఎంత? ఎంతమంది దానిమీద పనిచేశారు వారు ఎంత వ్యాపారం చేశారు వారి ఖర్చులుపోను వారియొక్క labour బోను ఎంతమిగిలింది అని లెక్క చెప్పండి ఒకరోజు పట్టదు మేము నెత్తి నోరు కొట్టుకొని మొరపెట్టుకొని 20 రోజులనుంచి అవస్థపడుతుంటే ఏసేమిరా వల్లకాదు, మా డిపార్టుమెంటు ఒప్పుకోదు అంటారు డిపార్టుమెంటు ఒప్పుకున్న పనినే నడిపించాలంటే ఈ శాసనసభ మంత్రివర్గం అంతా దండగేమోనని నా మనవి పరిశీలించి రు. 6-4-0 ఎక్కువచేయండి వ్యవధి యివ్వడానికి కూడ సందేహిస్తున్నారు ఎందుకో వాకు అర్థం కాలేదు. గత రెండుమూడు సంవత్సరాలనుంచి తమకు తెలుసు. సెప్టెం బరు 20వ తేదీన auction కావలసిన పాపు సెప్టెంబరు 25వ తేదీకి వాయిదా వేసినవి ఉన్నాయి. అక్టోబరు 1వ తేదీనుంచి official year ప్రారంభం అవు తుంది. ఇప్పుడు July నడుస్తున్నది. August వరకు renewal దరఖాస్తులకు పొడిగించండి. గ్రూపులవల్ల ప్రజలకు లాభంలేదు అని statement చేశారు. గ్రూపులు విడదీయమంటే విడదీయరు. గ్రూపులలో ఉన్న సొసైటీల వాళ్లు స్వార్థం చూసుకుంటున్నారు పేదవాళ్ళకు లాభంలేదు అని ఏ ఒకరిద్దరో చేసిన మోసానికి అన్నిటిని వేలం వేయుటకు మాకేమి అభ్యంతరం లేదనే ఈ ధోరణి, ఈ విధానం ప్రభుత్వంయొక్క ప్రధాన సూత్రాలకు, పదే పదే శాసనసభలో ప్రకటించిన policy కి ప్రత్యక్ష విరుద్ధమైన విధానమని మనవి చేస్తున్నాను దానిని విచారించి, రు. 6-4-0 ను తగ్గించడం, వ్యవధి యివ్వడం గురించి మంత్రిగారు తప్పకుండా పరిశీలన చేయాలని కోరుతూ విరమిస్తున్నాను.

శ్రీ ఎమ్ రామగోపాల రెడ్డి (మైదారం).—అధ్యక్షా, Prohibition scrape చేయాలనే ప్రతిపాదనలు వస్తున్నాయి కాని ఆటువంటి ప్రతిపాదనలు సాధ్యంకావు. కాంగ్రెసుపాలసీకి సంబంధించిన మూలసూత్రం అయినప్పటికి దానిని తెలంగాణాకు వర్తింప చేయాలనే ఉద్దేశం తగదు అని వేనమనవిచేసు కుంటున్నాను. మద్యపాననిషేధ చట్టం రాకముందు 100 కి 20 మంది త్రాగే వాళ్ళు ఉండిరి. ఇప్పుడు దేశంలో 100 కి 70, 80 మంది త్రాగేవాళ్ళు ఉన్నారు.

ఆంధ్ర ప్రాంతంనుండి హైదరాబాదు వచ్చేవారు, యితరపనులు ఏవైనా వుంటే ఉండవచ్చునుగాని, ముఖ్యంగా దీనికొరకు మాత్రం వచ్చేవారు లేరు పోలేదు ఏ హోటల్లో చూచినా వారే కనబడుతున్నారు. ఇటువంటిపరిస్థితిలో దీనిని తెలంగాణా ప్రాంతములలోకూడ ప్రవేశ పెట్టాలి అనుకుంటే, అది ఆంధ్ర ప్రాంతంలో జరుగుతున్న అవినీతిపనలన్ని తెలంగాణాలోకూడా తాండవ మాడగలవుఅని మనవి చేస్తున్నాను అందువలన, మద్యపాన రద్దువిషయం, వేరే మార్గాలు యోచించాలి. స్వాతంత్ర్య సముపార్జనకు పూర్వం ఆర్యసమాజం మద్యపాన నిషేధంకొరకు ప్రచారం చేసింది. క్రిస్టియన్ మిషినరీస్ నుండి కాంగ్రెసు వైపునుండి పెద్దఎత్తున ప్రచారాలు జరిగాయి. అప్పుడుత్రాగేవారిని చాలా హీనంగా చూసేవారు సెక్యులర్ స్టేట్ పర్వడుటచె ఆర్యసమాజం ఎంటి సంస్థల ప్రాబల్యం చాల తగ్గిపోయింది. ఇందులో వున్నవానికి గౌరవం లేకుండా పోయింది తెన్నేటి విశ్వనాథంగారు సూచించినట్లుగా పరోపదయ నామకులకు తగుసహకారం, ప్రోత్సహంయిస్తే మద్యపానం నిషేధించడం అవసరం లేకుండావే ప్రజలుత్రాగుడు మానివేయగలరు మంత్రిగారు చేప్పినట్లుగా త్రాగుడువలన గృహజీవనం చెడిపోతున్నది. కొట్లాటలకుమాత్రం కారణం కాదని వేను మనవిచేస్తున్నాను. త్రాగుడే కొట్లాటలకు కారణం అయితే అమెరికా, ఇంగ్లండు మొదలైన దేశాలలో త్రాగికొట్టుకోరే? ఇక్కడ కొట్లాటలకు ప్రధాన కారణం బీదతనం. కుటుంబంలో ఒకరు ఎక్కువ తిన్నరని ఒకరు ఎక్కువ ఖర్చు చెతుతున్నరని, ఒకరు పనిచేస్తులేరని కుటుంబంలో కలహాలాజరపుతున్నాయి. యిటువంటి కొట్లాటలన్ని బీదతనం నుండే వస్తున్నాయి, త్రాగుడువల్ల కాదు. Administration చాలా efficient గా నడవవలసి వుంది. ఇంతకుముందు కె. వి రంగారెడ్డిగారు ఉన్నప్పుడు చాలా సమర్థవంతంగా వుండేది. ఆఫీసర్సు మంచిగానే ప్రవర్తిస్తు వుండేవారు మధ్యకాలంలో కొన్ని పొరపాట్లుజరిగాయి. శ్రీ అప్పారావుగారు మంత్రిగావచ్చారు సమర్థులు, నీతి నిజాయితికి పేరు గాంచినవారు. చక్కగా పరిపాలన సాగిస్తారని నేను ఆశిస్తున్నాను. డిపార్ట్ మెంటులో, అవినీతికి కారణంవున్నది ప్రభుత్వానికి రావలసిన ఆదాయంతో కూడ నష్టం అయిపోవుచున్నది. Tree tax ఎన్ని చోట్లనో ఎగవేస్తున్నారో తెలుసు తేదు. మంత్రిగారు కరీంనగరం వచ్చినప్పుడు టూపర్సుతోను, ఆఫీసర్సుతోను కలిసిమాట్లాడారు. అడేవిధంగా ప్రతితాలూకా హెడ్ క్వార్టర్సుకు వెళ్లి Tappers తో కలసి మాట్లాడితే పరిస్థితులు కొంతవరకు మెరుగుఅయ్యేఅవకాశాలు ఉన్నాయి. ఇప్పుడువస్తున్న Tree tax యింకా 25/- వరకు పెరగడానికి అవకాశమున్నది. దీనిని గురించి అలోచించవలసిందిగా కోరుతూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ జి చినమెంకన్న (ఉరవకొండ) — అధ్యక్షా, నిన్నటినుండి ఎక్సయిజ్ డిమాండ్లపై చర్చ జరుగుతున్నది. ఏ వుద్దేశంతో మద్యపాన నిషేధం ప్రారంభించబడిందో అది నెరవేరకపోవడమేగాక, విఫలమైనదని చెప్పడానికి చాలా విచారిస్తున్నాము. దీని వలన మన ఆదాయానికికూడా ఎంతో నష్టంవస్తున్నది. అందువలన మరోవైపు నుండి ప్రజలపై అనేక రకాలైన టాక్సులు విధింపబడుతున్నాయి. దీనిని గూర్చి చాలామంది గౌరవ సభ్యులు అంతకుముందు మాట్లాడినారు. ఈ చట్టం

తీసుకురావడంవలన మన ఆశయం ఎంతవరకు నెరవేరిందనే విషయం యీ సమయంలో ఆలోచించవలసిన అవసరం ఎంతయినావున్నది ఆర్థికంగా గాని, సాంఘికంగాగాని, నైతికంగాగాని, ప్రజలు ఏమైనా బాగుపడ్డారా! ప్రభుత్వం యీ విషయం ఆలోచించాలి. జరిమానాలు జైలు శిక్షలు ఎవరికెక్కువగా విధించబడ్డాయి, ధనికులకా, బీదలకా, ధనికులెవరో లేరు, అంతా బీదవారే. ఇది బీదలను శిక్షించడానికి తయారైన శిక్షవలెవుంది లంచంయివ్వడానికి శక్తివున్నవారు తప్పించుకుంటున్నారు. ఈ చట్టాన్ని సక్రమంగా ప్రభుత్వం అమలు చేయలేక పోతున్నది. అందుకు నేనొక సూచన చేయదలచుకున్నాను ఇది ప్రవేశపెట్టగానే అనంతపూర్ జిల్లాలో అమలుజరపడంలో అందోళన చేసినవారిలో నేనుకూడా ఒకడిని. అయితే యిప్పుడు యిది ఎలా అమలు జరుపబడుతోంది, అమలు జరిపేవారికి ఏమైనా ఆశయాలున్నయా, అనే విషయాలు ఆలోచించాలి వారికి ఏవిధమైన ఆశయాలులేవు. జాతీయోద్యమంలో పాల్గొన్న మహానీయులెందరో వున్నారు. ప్రాణాలకైనా తెగించి యీ శాసనాన్ని సక్రమంగా అమలు జరపడానికి యింకావారు తయారుగావున్నారు. అటువంటివారిని ఆహ్వానించండి. రిక్రూట్ చేసుకోండి, వారికి అధికారాన్ని యివ్వండి కొంతవరకైనా అప్పుడు పరిస్థితి మెరుగుకాపడానికి అవకాశముంటుంది దీనిని గూర్చి సీరియస్‌గా ఆలోచించవలసిందిగా తమద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. నీరాఅంగళ్లు పెడుతున్నాము. అయితే యీ నీరాసొసైటీలలో సభ్యులెవరు, వీటివల్ల ఎవరు లాభంపొందుతున్నారు అనేది ఆలోచించాలి. టాపర్స్ అసలు మెంబర్స్‌గానే లేరు. వారేమీ ఆదాయం పొందడంలేదు. ధనికులే కొన్ని పేర్లు ప్రాపకొఱకి, కో-ఆపరేటివ్ డిపార్టుమెంటువారిని కట్టుకొని రిజిష్ట్రీ చేయించుకొని లాభాలు పొందుతున్నారు. టాపర్స్‌కు ఆసలు ప్రవేశమే లేదు. అందువల్ల ఆయాప్రాంతాలలో టాపర్స్ ఎవరో విచారించి వారినే సభ్యులుగా చేర్పించి, రిజిష్ట్రీ చేయించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. నీరా అంగళ్లలోదొరికే నీరాయేనా లేక కల్లా అనేది చూడవలసి యున్నది. అది కల్లే. కల్లు త్రాగగానే కైపు వస్తుంది. ఒకప్రక్క కల్లు అమ్మిస్తూ కల్లు త్రాగారని డాక్టరుదగ్గరకు తీసుకుపోయి, తరువాత శిక్షలు వేస్తున్నారు. త్రాగడం వారికి అలవాటై పోయింది. మనం కాఫీ, టీలు త్రాగుతుంటాము ఇక్కడ కాఫీ అంగళ్లు పెట్టి త్రాగకూడదు అంటే మనం ఊరుకుంటామా? ఏదోవిధంగా త్రాగుతాము. అదే విధంగా కల్లు త్రాగడం జరుగుతోంది. అందువల్ల వాటిలో నీరాగానే అమ్మే ప్రయత్నంచేయాలి. తగుకట్టుదిట్టాలు చేయాలి అది నీరాయా కల్లా అనేది పరీక్ష చేసే వర్ధతి లేదు. దీనికి ఒక పరిష్కారమార్గం కనిపెట్టాలనే ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

(శ్రీ జి. గంగారెడ్డి (మధోల్)—అధ్యక్షా, మద్యనిషేధం పద్ధతిని తెచ్చిన డిమాండును బలపరుస్తూ కొన్ని సలహాలు చెప్పదలచుకున్నాను దీనిమీద చాలమంది గౌ సభ్యులు మాట్లాడారు, గీతపారిశ్రామికులగతి ఏమి కావాలి అంటున్నారు. వారివిషయం ఏమి ఆలోచిస్తున్నారు అన్నారు పాపం. ఒక్క మనిషి గీసి తయారుచేసిన కల్లుతో 20 కుటుంబాలు నాశనమైపోతున్నాయి.

అయితే, మాట్లాడిన సభ్యులు వారివిషయం ఏమీచెప్పలేదు గీత పారిశ్రామికుల గతి ఏమికావాలి అంటున్నారు. గీతగీసుకొనే వృత్తి వున్నదంటున్నారు. అయితే యీనాడు మెహిందీలోపల వ్యభిచారం చేయడంకూడ వృత్తిగానే వున్నది అంధేరీనగిరీ చౌపట్‌రాజ్ అన్నట్లుగా వున్నది. బందిపోటు దొంగ ఒక యింటిగోడకు కన్నం త్రవ్వి లోపలకు వెళ్లేసరికి యజమాని కనుపించాడట. దొంగిలించిన సరుకు యజమాని తీసేసుకుంటే, సరుకు తీసేసుకున్నావు, ఎరి నేను మెహనత్ చేసినదానికి ఏమి యిస్తావు అన్నాడట ఇప్పుడు యీ వృత్తి వల్ల ప్రజలకు నష్టం వస్తోందని తెలిసికూడ వారిగతి ఏమిటి అంటున్నారు ఇది చాల ఆశ్చర్యం కలుగజేస్తోంది. ఒక్కరికోసం 40 మందిని చంపేయడం ఏమి న్యాయం? కల్లు చాలమంది త్రాగితే దవాఖానాలు ఎక్కువగా కావలసి వుంటుంది. కల్లు త్రాగినవారికి వచ్చే రోగాలకోసం దవాఖానాలలో మంచాలు ఎక్కువ చేయాలి పూర్వం విధవావివాహాలు జరిగేవి కావు కొంతమంది సంఘసంస్కర్తలు వచ్చారు తిరిగి విధవావివాహాలు ప్రారంభించారు. అంతకుపూర్వం సహగమనాలుండేవి ఇప్పుడు యీ మగడువద్దు, ఆ మగడు వద్దు అంటున్నారు దీనికి సంబంధించి నేటికి 90 కేసులుంటాయి పెళ్లి చేయకుండా మానేస్తే నే బాగుండుననిపిస్తోంది మనం నీరా కోట్టాలు పెట్టాము. అవి దినదినానికి అభివృద్ధి అవుతున్నాయి. మద్యపాననిషేధం సరిగా జరగడం లేదని రద్దు చేయాలంటున్నారు. అయితే పోలీసువారున్నాకూడ దొంగతనాలు జరుగుతున్నాయని అసలు పోలీసువారినే ఎత్తేస్తామా? మద్యం త్రాగినవారు మంచిచేసినా, చెడుచేసినా ఒళ్లు తెలియకుండా తీవ్రంగా చేస్తారు. చంపాలనుకుంటే గట్టిగానే కొట్టి చంపుతాడు. ప్రేమించినట్లయితే ప్రేమలో రెండు కాళ్లు పట్టుకొని యీడుస్తాడు ఏమతంగాని, ఏసాంప్రదాయంగాని ఒప్పని యీ పనికి 8 కోట్లు రూపాయలు వస్తాయని చేయడం మంచిదికాదు మద్యనిషేధం కట్టుదిట్టంగా అమలు జరిపినప్పుడే దేశం వృద్ధిలోకి వస్తుంది. పూర్వం హైదరాబాదు స్టేటులో హాక్కేమాలికానా వుండేది. ఒక చెట్టు చెడిపోతే ప్రభుత్వం జుల్మానా వేసేది. చెట్టును ఎన్ని అంగుళాలలోతుగీసినదీ లెక్క వుండేది. ఒక్క రేవా రెండు రేవులా అనేది వుండేది. ఇప్పుడు మొవ్వుదాకా గీసేసినా అడిగేవారు లేరు. అది నిగరానా చేసేవారికి తెలుస్తుంది కంచెయే చేను మేస్తే యిక కంచె ఎందుకు? హాక్కేమాలికానా సరైన పద్ధతిలో దొరకడం లేదు. గీతపారిశ్రామికుల సంఘం అంటున్నారు. అట్టి సంఘం నిజంగా వున్నదా? వారు ఛాతీమీద చేయి వేసుకొని మాట్లాడాలి. ఈ లేబర్ ఎందుకు వచ్చింది, కూలీలు ఎందుకు వచ్చింది? మనం మూర్తి ఆకారానికి నైవేద్యం పెడుతున్నాముగాని ఒక్క మెతుకైనా తినడం లేదు. నడుం కట్టుకొని, కత్తి పట్టుకొని గీస్తున్నవారి సంఖ్య ఎంతవుంది? ఏ ప్రాంతంలో, ఏగ్రామంలో ఎంతమంది వున్నారు?

Sri M. Subba Reddy, (Nandyal) Mr Speaker, Sir, I oppose this prohibition policy of the Government because it is a policy which is not liked by the people and which is pursued by the Government without the consent of the people and without their co-operation.

After all prohibition is intended for the good of the people Only ten per cent of the people take to drinking habit Out of the ten per cent, five per cent of them are able to adjust themselves and look after their families They are not in any way causing or doing anything which is detrimental either to their interests or to the interests of their families, So, what remains will be only five per cent Of the five per cent, only a few can be said to be irredeemable. A few of them can also be redeemed For the sake of two or three per cent, should we forgo so much of revenue? Is it desirable? Is it commensurate with the loss that is caused to the Government? I would say it is not. It is not a good policy because this Government is trying to raise revenues by other means and this Government wants to impose additional assessment on land. Most of the people in Andhra, say about 90 per cent, are making a living on agriculture and this Government is seeking to impose additional assessment This Government wants to redeem only five per cent of the people at so much cost Why should the Government impose taxes which cause great burden to 90 per cent of the people It is not at all desirable The present policy of prohibition is also not working well It is making people not only immoral but lawless also Most of the children and some women are doing this business as carriers At every stage they are breaking the laws The laws are not properly implemented The officials who are convincing and the middlemen who are manufacturing illicitarrack are benefitted by this prohibition policy. It looks as though this prohibition policy is pursued by the Government only for the sake of the officials and middlemen Most of the officials are corrupt. They are making thousands and thousands This is a fact known to everybody. Every Sub-Inspector makes a thousand or two through this prohibition policy And what is more, there is no prohibition in Telargana. There is prohibition in Rayalaseema and Circars. Is it possible that a law can be administered in two different ways? Suppose I get drunk or possess liquor bottles, is it possible to find fault with me in Telangana When I take some liquor bottles to Kurnool, the police men can catch me because there is prohibition. It is absurd. It must either be introduced here or scrapped there. There cannot be a Minister for Excise as also for Prohibition. Either there must be a Minister for Prohibition or Excise This is incompatible. So, what I would suggest is that it is undesirable that this kind of legislation should be continued It is high time that this Act is repealed. In order to raise some more money, it is better that this Act is repealed. It would be also better if the proposed additional assessment on land is dropped for the present because the ryots, as it is, are not able to make any money The poor ryot who has got three or four acres cannot educate his children because he will not be able to save a thousand or two Therefore, I oppose this Demand and I thank you Mr Speaker for the opportunity given me.

(శ్రీ) కె సూర్యనారాయణ, (అమలాపురం):—అధ్యక్షా, సిద్ధాంత రీత్యా చెడ్డది అని కాక అనులు చేయడంలో మధ్యపాననిషేధం పూర్తిగా అపజయం పొందిందనే కారణంచేతనే నేను ఈ ప్రొహిబిషన్ డిమాండును వ్యతిరేకిస్తున్నాను. ఒకప్పుడు సమాజం బాగుపడుతుందని, నీతి వర్ధిల్లుతుందనే

పవిత్ర ఉద్దేశంతో ఈవిధానాన్ని అవలంబించి ఉండవచ్చును. కాని ఆచరణలో చూస్తే అదిపూర్తిగా అపజయం పొందింది అన్న తరువాత ప్రతిష్ఠకోసం పెనుగులాడుతూ దానినే ఆనుసరించాలని చెప్పడంలో అర్థంలేదు దానివల్ల సమాజానికి ఏమైనా లాంఛకలిగిందా అంటే కనిపించడంలేదు. పూర్వకంటే త్రాగుబోతులు సంఖ్య పెరిగింది. అలాగే దొంగ సారాయి కాపు కుటీర పరిశ్రమ క్రింద తయారైనది, ఇక దానిని గురించి ఎందుచేత ప్రభుత్వం ఇంత పట్టుదల వహిస్తోంది అంటే ఒకవైపు గాంధీగారు చెప్పారు కాబట్టి ఇది తుచ తప్పకుండా ఎంతనష్టం వచ్చినప్పటికి ఆచరణలో పెట్టడానికి ప్రయత్నం చేయాలని చెప్పడం ఒకటి—కాని ప్రజలలోవుండే అభిమానం ఏమిటంటే దొంగసారాయి బట్టీలు ధనవంతులే పెట్టించి కూలీలచేత కాపించి అందువల్ల వచ్చేలబ్ధి వారే పొందుతూండడంవల్ల ఇది capitalist class monopoly క్రింద తయారైనది, వారి interests కు భంగంవస్తుందనే అభిప్రాయంతోనే ప్రభుత్వం దానిని scrap చేయడానికి అంగీకరించడం లేదని సర్వే సర్వేత్రా తెలిసిన విషయం ప్రపంచంలోని ఏదేశంలోను జయప్రదంకానిది కేవలం మతరీత్యా, ఆచారరీత్యా వారికి మనుకు తేడా ఉంది కాబట్టి ఇక్కడ జయప్రదం అవుతుందని చెప్పడం నాకు ఏమీ అర్థం కావడంలేదు. మానసికప్రవృత్తులను బట్టి జయం పొందడమో, అపజయం పొందడమో తేలుతుంది కాని కేవలం ఊరికే మతరీత్యా, ఆచారరీత్యా మానవుల ప్రవృత్తి మారుతుందని చెప్పడం సబబైన విషయంకాదు ఇది శాసనరీత్యా అమలు జరపడం సాధ్యంకాదని స్పష్టమైపోయింది ఇదిపూర్తిగా అపజయం పొందిందనేది నిర్వివాదమైన విషయం కాబట్టి ఈమద్యపాననిషేధాన్ని అమలు జరపడంలో కొన్ని మార్పులను నేను సూచించదలచుకున్నాను దొంగ సారా త్రాగుతూండడంవల్ల సమాజ ఆరోగ్యం పూర్తిగా చెడిపోతోంది అందువల్ల అనేకమంది అకాల మరణానికి గురికావలసివస్తోంది కాబట్టి దానిని ప్రభుత్వం మొండి పట్టుదలతో ఆచరణలో పెట్టాలంటే సమాజం యొక్క ఆరోగ్యాన్ని పణ్ణు చేసినదనే ఘోరమైన నేరానికి గురికావలసి వస్తుందని నేను హెచ్చరిస్తున్నాను. సారాయి అయినట్లయితే బాగా కైపు చేస్తుంది. అందువల్ల అనేకనేరాలు చేయవచ్చు, కాబట్టి దానిని నిషేధించడానికి ప్రభుత్వం చర్య తీసుకున్నదంటే అర్థం ఉంది. కల్లు విషయంలో చూస్తే అట్టేకైపు చేసేదికాదు. అందులో 3% కంటె alcoholic content లేదని చెబుతున్నారు. అందుచేత సారాయి నిషేధించినా కల్లును అమలులో ఉంచితే కొంతవరకైనా కాపు సారాయి త్రాగడం తగ్గిస్తారు. అందువల్ల సమాజ ఆరోగ్యం వృద్ధి చెందడానికి అవకాశం ఉంటుందని నేను అనుకుంటున్నాను ఇక నీరా వేరు మీదుగా గల్లే యీ ప్రభుత్వం అమ్మిస్తోందని అనుకోవలసివస్తుంది. ఎందుచేతనంటే నీరా సాయిటీలని చెప్పుకోవడమే తప్ప నీరా మాత్రం గీయడం లేదు, కల్లేగీసి నీరా పేరుతో అమ్ముతున్నారు ఆ విధముగా ప్రజలను మోసగించడం జరుగుతోంది. వాస్తవిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఆచరణలోపెట్టడం కోసం ప్రభుత్వం ప్రయత్నం చేయడం చాల అవసరం. అందుచేత నీరా సొసైటీలను రద్దుచేసి తెల్ల కల్లుగీసుకొనడానికి అనుమతియిస్తే

చాలవరకు దొంగ సారా కాచడం తగ్గుతుందని మనవిచేస్తున్నాను. ప్రభుత్వానికి యీ విధానం అమలు పరచడంవల్ల కోటాను కోట్లు రూపాయిలు నష్టం వస్తుంది. దీనిని భర్తీచేయడం కోసం మొట్ట మొదట సేల్సుటాక్సు వేశారు. ఇదివరకు ఎన్నడూ కూడా వసూలు చేయని సర్వసంగ పరిత్యాగులైన సన్యాసులదగ్గర అడుక్కుతినే భిక్షుకుల దగ్గర పన్ను వసూలుచేయడం ప్రారంభించారు ఈ ధనం ఏ విధముగా వినియోగపడుతోందని చూస్తే ప్రాగుబోతులను ఉద్ధరించడం కోసం ఖర్చు పెడుతున్నామని చెబుతున్నారు అదయినా సార్థకమయినదా అంటే సార్థకమయినట్లు కనిపించడం లేదు పూర్వంకంటే ప్రాగుబోతుల సంఖ్య అనేక రెట్లు పెరిగింది

(శ్రీ జె. నరసింగరావు (శిర్పిల్ల).—అధ్యక్షా, ఎక్సయిజుశాఖా మాత్యులు ప్రవేశపెట్టిన డిమాండును బలపరుస్తూ నేనుకొన్ని అభిప్రాయాలను తెలుపుతున్నాను. ప్రొహిబిషనుగురించి చాలమంది గౌరవ సభ్యులు మాట్లాడారు. వివరాలలోకి పోక ఒక విషయం మాత్రం మనవి చేస్తున్నాను. ప్రొహిబిషను మంచిదే అయినప్పటికీ అది సరిగా అమలు జరగడంలేదు కాబట్టి రద్దుచేయాలని చెబుతున్నారు. అందరూ ఒప్పుకొన్నమీదటనే శాసనం అయినది కనుక దానిని అమలు జరిపేబాధ్యత శాసన సభ్యులందరిపైన ఉన్నది సరియైన పద్ధతిలో జరగడం లేని కారణంచేత శాసనం తీసి పారేయాలనడం సమంజసంకాదు. దొంగతనం నేరం అని శాసనం చెబుతోంది చేసిన వారిని శిక్షిస్తున్నాము. అయినప్పటికీ కొన్ని చోట్ల దొంగతనం జరుగుతూనే ఉన్నది. ఆకారణంచేత దొంగతనం నేరమని చెప్పేశిక్షాస్మృతిని రద్దుచేయడం న్యాయంకాదు కదా. అదే విధముగా ప్రాగేవారు ప్రాగుతున్నారని ప్రొహిబిషను రద్దుచేయాలనడం సమంజసమా అని అడుగుతున్నాను, సరిగా అమలు జరగడానికి కృష్ణాజిల్లాలో పైలట్ స్కీముగురించి మంత్రిగారు చెప్పారు. అటువంటి స్కీముద్వారా అధికారులను, అనధికారులను కమిటీ సభ్యులుగావేసి వారి సలహా ప్రకారం చేస్తే సరియైనపద్ధతిలో జరుగుతుందని భావిస్తున్నాను. తెంగాణాకు సంబంధించినంతవరకు ప్రొహిబిషను తెచ్చే ఉద్దేశ్యం యిప్పుడు లేదని మంత్రిగారన్నారు. ఒకవేళ తెచ్చినప్పటికీ యిప్పటినుంచి నీరా సొసైటీలను తెలంగాణాలో ఖాయంచేస్తే ప్రొహిబిషను వచ్చినప్పుడు కష్టాలురాకుండా పోతాయి. ఇప్పటినుంచి నీరా సొసైటీలను పెట్టాలని సూచిస్తున్నాను. తెలంగాణాలో యీ సంవత్సరం 800 సొసైటీలు యిచ్చామని చెప్పారు. ఇంకా ఎక్కువ సొసైటీలు యిస్తే బాగుంటుంది. గూప్స్‌అనే పద్ధతి బాగులేదు. దానివల్ల పెద్ద కంట్రాక్టర్లు లాభపడతారు. డబ్బుండదుకాబట్టి చిన్నవారు పోటీచేయలేరు. ఆదాయం ఎక్కువ వస్తుందని వేలంపేస్తే illicit tapping ఎక్కువగా జరుగుతుంది. పాటడబ్బు ఎక్కువగా పెరిగితే కంట్రాక్టర్లు గ్రామాలకుపోయి చిన్న కంట్రాక్టర్లకు ఎక్కుడబ్బుపైన యివ్వడంవలన illicit tapping తప్పకుండా జరుగుతుంది. గీత వనివారల సొసైటీలకుయిస్తే చిన్న చిన్న tappenns లాభపడతారని మనవిచేస్తున్నాను. కొత్త సొసైటీలను ప్రారంభించినప్పుడు అని

చిన్న చిన్న తప్పులుచేస్తే తీసివేయాలనడం సమంజసంకాదు చిన్న చిన్న సొసైటీలను ప్రోత్సహించాలని మనవిచేస్తూ శలవుతీసుకుంటున్నాను.

* శ్రీ ఎస్. ఆర్. దాట్ల (అత్తిల్లి) —అధ్యక్షా, మొదటిలో ఎక్సయిజు ఒకే భాగంగా ఉండడంకంటె ఎక్సయిజు డిమాండు, ప్రొహిబిషను డిమాండు రెండుగా విభజిస్తేమంచిది. ఒకటి డబ్బు సంపాదించేది; రెండవది డబ్బు రాకుండా ఆరికట్టడానికి మాత్రం ఉపయోగించేది. ఈ రెండు సందర్భాలలోను ఒకటి లోపించింది. అదేమంటే మన ఆంధ్ర రాష్ట్రంలో వ్యవసాయ కూలీల తరువాత గీత పారిశ్రామికులసంఖ్య లక్షలకొలది ఉన్నది. వారి శ్రేయస్సు కోసం ప్రభుత్వ కర్తవ్యం ఏమిటనే ఆలోచన లోపించినది. తెలంగాణా ప్రాంతంలో 1957-58 సంవత్సరంలో గత కార్మికులకు కోఆపరేటివు సొసైటీలను పెట్టాలని నిర్ణయం జరిగింది 1959-60లో పెద్ద పెద్ద సొసైటీలయితే లాభంలేదు, చిన్న సొసైటీలు పెట్టాలన్నారు మొత్తం సొసైటీలు అవసరంఅయితే 5684 ఈమూడు నాలుగు సంవత్సరాలలో 1012 సొసైటీలను మాత్రమే ఏర్పాటుచేశారు. దానిలోకూడా 569 సొసైటీలకు మాత్రమే గత సంవత్సరం ఆబ్కారీ యివ్వడం కోసం ప్రభుత్వం ఒప్పుకుంది. అయితే దానిలో ఉన్న చిక్కు ఏమంటే 399 మాత్రమే తీసుకోవడం జరిగింది ఇప్పుడు తిరిగి 300 యిస్తున్నారంటే గతంలో మింగేసిన 186 పోను 114 మాత్రం అదనంగా యిస్తున్నారన్నమాట. ఏర్పాటు చేయబడ్డ 1012 సొసైటీలలో యింకా 329 మిగిలి ఉంటాయి. మొత్తం 1012 సొసైటీలకు యివ్వడం తప్పని సరిగా అవసరం. దాని గురించి చర్యతీసుకోవాలని తమద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను ఎవరో ఆఫీసరును పంపించితే ఆయన అషామాషీగా నాలుగు సొసైటీలనుచూచి లాభం వస్తున్నదని అంచనావేస్తే దానిని ఆధారం చేసుకొని అద్దె నూటికి 6.25 పెంచడంన్యాయం కాదు. గత సంవత్సరం rentals ఎక్కువగా ఉన్నాయని భరించలేక 186 సొసైటీలు వదలిపెట్టారు. ఆ పరిస్థితులలో rentals యింకా పెంచడం న్యాయంకాదు శ్రీ లచ్చన్నగారు చెప్పినది నిజంగా లాభాలు వస్తున్నాయో లేదో తెలుకొని యిచ్చుకోగలరని సంపూర్తి పడిన తరువాత పెంచాలిగాని ఆషామాషీగా ఊహాగానాలపై ఆధారపడి పెంచడం ధర్మంకాదు. అందుచేత 1012 సొసైటీలకు తప్పనిసరిగా ఈ సంవత్సరమే మామ్లూ యిచ్చివేయాలి. అద్దె పెంచడం అవసరమో కాదో enquiry చేయించి సంతృప్తి పడిన తరువాత పెంచడం గురించి ఆలోచించవలెనుగాని యిప్పుడు ఆపుచేయాలని నా సూచన. బకాయిల విషయము. 1947-48 లో బకాయిలు 4 కోట్ల, 48 లక్షలు పైచిల్లర వుంది. 1958 లో మాఫీ చేసిన తరువాత తయారుచేసిన లెక్కల ప్రకారము చూస్తే 3 కోట్ల, 66 లక్షలు వుంది. ఈనాటివరకు వున్న బకాయిలు 3 కోట్ల, 12 లక్షల 21 వేలు అని చెప్పారు. ఎవరెవరు ఎంత ఇవ్వాలో ఒక list తయారు చేసిన సభముందు పెడితే అందరికి అర్థము అవుతుంది D. T. ఇటాలియా వారు-చాల బీదవారు అనుకొంటాను-60 లక్షలు బకాయీ వున్నట్లు చెప్పుకొంటున్నారు. పింగళి వెంకటరెడ్డిగారు 30 లక్షలు బకాయీ వున్నట్లు చెప్పుకొంటున్నారు. ముందువున్న మంత్రిగారు మాఫీ చేశారు అని, అలా మాఫీ

చేయడం తప్పు. వసూలు చేయాలని కీ॥ శే॥ కళా వెంకటరావుగారు అన్నారు అని రకరకాలుగా చెప్పుకొంటున్నారు, బాలరాజ్ గౌడ్‌గారు ఇంచుమించు 3, 4 లక్షలు బకాయి వున్నారు. వారు హైదరాబాదు కాంగ్రెసు సంస్థకు Cashier. ఇంతకాలము నుంచి ఈ బకాయిలను ఎందుకు వసూలు చేయడము లేదు దీనిలో రాజకీయాలు వున్నవి అనుకొంటే ఏమైన తప్పు వుందా? ఆస్థిమీద రాబట్టుకొంటామని వారి ఆస్థిని కూతుళ్ల పేర, కొడుకుల పేర బ్రాసి వుంటారు. సీలింగు పెడతామని అన్నపుడు అంతా తలో కాస్త పంచుకొన్నారు. కౌలుదారీ ఆక్టు తీసుకొని వస్తున్నాము అంటే కౌలుదారులను భూములనుంచి తప్పిస్తున్నారు. ఆస్థిని అన్యాక్రాంతము చేశారని cheating case పెడితే అన్ని రూపాయలు గలగలా రాలుతాయి అవసరమయితే అనధికారుల సహాయముకూడ తీసుకొని, ప్రభుత్వానికి నష్టము లేకుండా చేయాలని మనవిచేస్తున్నాను. Prohibition గురించి అంతా చెప్పారు దీనిని మూడు దృక్పథాలలో చూడాలి. మన మనస్సులోని ఆశయము విజయము పొందినదా? ఈ వృత్తిని ఆశ్రయించినవారికి ఇంకొక వృత్తి కల్పించగలిగామా? దీనివల్ల వచ్చిన నష్టాన్ని పూడ్చుకొన గలిగామా అనేవి మూడు కోణాలున్నవి విజయము పొందలేదనే దానిలో అందరికి ఏకాభిప్రాయమే కొంచెము తగతమ భేదాలు తప్ప. గౌరవనీయ కాంగ్రెసు సభ్యులు, ఇక్కడ మాట్లాడివలసి వచ్చినపుడు ఒకటి, లాబీలకి వెళ్లి మాట్లాడేది మరొకటి. ఈ సిద్ధాంతాన్ని గాంధీగారు చెప్పారు. పోనిద్దూ ఏమి చేస్తాము. మనము తీసివేయాలని అన్నా వారు వూరుకొనరు ఇది Policy కి సంబంధించిన విషయము. అని రకరకాలుగా లోపలవున్నది చెప్పుకోలేక పోతున్నారు. ఇది విజయము పొందినదా అంటే చాల బాగా విజయము పొందినదని నా అభిప్రాయము. కాని తలక్రిందులుగా నష్టాన్ని విపరీతముగా తీసుకొని వచ్చినది. రామమూర్తి కమిటీ సిఫార్సులను తిరగవేయ వక్కరలేదు. 10 12 గ్రామాలలోని లెక్కలు తయారుచేశాను. నేనుకూడ నిక్కరు, చొక్కా వేసుకొని బ్రాటిచెట్టు క్రింద నిలబడి కుండలు బద్దలు కొట్టినవాణ్ణే. దీనిని అమలు పరచడము కోసము ప్రయత్నము చేశాము. దానికి బదులుగా టీ పాపులు పెట్టించాము బోడా పాపులు పెట్టించాము. జరిమానాలు వసూలు చేశారు. తృప్తికరముగా 2 సంవత్సరాలు సాగినది. తరువాత ఏమీ సాగలేదు. కొన్ని పేటలలో ఏమైన తగాదాలు వచ్చినపుడు అవి తీర్చడానికి రాత్రిళ్లు కూర్చోవడానికి వీలుండదు. తెల్లవారకట్ల 3 గంటలకు లేచి తగాదాలు తీర్చుకొనవలసి వుంటుంది. గున్నయ్యగారు మాట్లాడుతూ ఇదివరకు పెళ్ళిళ్లు అయితే కుండలు మాల పల్లెలలోకి వచ్చేవి. ఇప్పుడు లేకుండా పోయినవి అని చెప్పారు. అది నిజమే. కుండలు రావడము లేదు. కాపుసారా tubes వస్తున్నవి. అవి వారికి కనిపించలేదేమో! ఒక గ్రామంలో 1945-46, '47-'48 లెక్కలు ప్రకారము సారా పాట రు. 150/- 175/-, రు. 200/-లు అప్పుడు బ్రాగేవారి సంఖ్య 15 నుంచి 28 వరకు వుండేది. ఇప్పుడో 20 బట్టీలున్నవి. రోజువారి విడుదల 100 శేర్లు. బ్రాగేవారి సంఖ్య 600 నుంచి 800 వరకు వున్నది. ఏ మాసాలకు ఇచ్చే పోలీసు మామూళ్లు రు. 1000/- లు. ఇంకొక గ్రామములో

చూస్తే సారాపాట ఒకసంవత్సరం రు 200/- ఇంకొక సంవత్సరము రు 250/- తరువాత రు. 440/- లు. అప్పుడు రోజువారి విడుదల 8 శేర్లు మాత్రమే. ఇప్పుడు 150 శేర్లు విడుదల అవుతోంది. అప్పుడు త్రాగేవారి సంఖ్య 40 మంది నుంచి 50 మంది ఇప్పుడు 1000/- మంది. ఇప్పుడు labour classes కాకుండా ధనవంతులుకూడ త్రాగడము అయిపోయినది కులభేదాలు లేకుండా అంతా త్రాగుతున్నారు. పిల్లలు, ఆడవారు త్రాగడము జోరు అయినది. మద్యపాన నిషేధ చట్టములేని తెలంగాణాలో త్రాగుడు పెరిగినమాట నిజమే. ఈ చట్టము అమలులోవున్న ఆంధ్రలో మరీ ఎక్కువ పెరిగినవి మద్యపాన నిషేధ చట్టము అమలువున్న ప్రాంతములోనే లేనిప్రాంతంకన్న 22 % ఎక్కువగా వున్నట్లు తెలుస్తున్నది. ఒక కమిటీ వేసినట్లయితే రుజువు అవుతుందని మనవి చేస్తున్నాను. కాపు సారాయివల్ల దేశానికి చాల అనర్థకము వుంది తరువాత ఉద్యోగస్థులలో లంచగొండితనము పెరుగుతోంది. గతములో గీతవృత్తివారు దొంగసారా బట్టీలు పెట్టినమాట నిజమే. Prohibition Department వారు వారికి లాభముకోసమని దొంగచాటుగా కల్లు, సారాయి అమ్ముకొనడానికి అవకాశము కల్పించినమాట నిజమే. పెద్దచేప వచ్చి చిన్నచేపలను మింగివేసి, తిమింగలం అయిపోయినట్లు పుంతలలోను, గడ్డిమేట్లదగ్గర బట్టీలు లేవు పట్టణాలలో మేడలలో తయారు చేస్తున్నారు. దొంగచాటుగా సారాకాచే చిన్నబట్టీవాడు ఎంత ఇస్తాడు అంటే రు. 25/- లు ఇస్తారు అని prohibition వారు చెబుతారు. ఈ పట్టణాలలో తయారుచేసేవారు రు 400/ లు ఇస్తామని చెప్పి వారిని పట్టివేయమంటారు నూటికి 80 లాలూచీ కేసులుగా నే వుంటున్నవి అని మనవిచేస్తున్నాను గౌరవనీయులైన ప్రముఖులెవరువచ్చినా ఈ పలుకుబడిగలవారే వారి ఎదుట గౌరవంగా నిలబడేది. గ్రామాలలో పలుకుబడిగలవారే సారాబట్టీలు పెట్టుకొని, జీతగాళ్ళను పెట్టుకొని సారాకంపెనీలను నడిపిస్తున్నారు. గీతకార్మికులు ఎవరూ నడిపించటంలేదు. ఎవరైనా నిజాయితీగల ఉద్యోగస్తుడు నేను లంచం పుచ్చుకోను, strict గా వుంటాను అంటే అతడిని శంకరగిరి మాన్యాలు పట్టిస్తాను చూడు అన్నవిధంగా ఆ పలుకుబడిగల వారు ప్రవర్తిస్తూ వుంటే వారు చెప్పినప్రకారం మామూళ్ళు పుచ్చుకోవాలి, వారు చెప్పిన ప్రకారం చిన్నచిన్నబట్టీలవారిని అరెస్టుచేయాలి. వారుచెప్పిన ప్రకారం సారా అమ్మేవారికి సహాయం చేయాలి. అలాంటివాడే ఉద్యోగస్తుడుగా వుంటున్నాడు. Strictగా వుంటే ఉద్యోగం పోతుంది కాబట్టి వచ్చేదాన్ని పోగొట్టుకోవటం ఎందుకని వారు పుచ్చుకొంటున్నారు. ఆ విధంగా ఆ సారాబట్టీలు పెద్దవారిచేత, పలుకుబడిగలవారిచేత నడపబడుతున్నాయి విశ్వనాధంగారు పైలట్ స్కీమ్‌గురించి చెప్పారు. ఇది ఆచరణ సాధ్యం చేద్దాం అన్న నమ్మకం కల్గినవారుకూడా ఆచరణలో అసాధ్యం అని తెలుసుకొని 100 కి 90 మంది ఆ అభిప్రాయాన్ని మార్చుకొన్నారు. ఇది సాధ్యంకాదు, అనవసరంగా దేశానికి వచ్చేడబ్బు పాడుచేసుకోవటం ఎందుకు అని అనుకొంటున్నారు. పైవారు ఏమనుకొంటారో అని కొందరు అలాగే వున్నా చాలామంది ఈ అభిప్రాయానికే వచ్చారు. విశ్వనాధంగారు

నమ్మకంవున్నవారితో చేయించండి అన్నారు నమ్మకం వున్నవారు ఏమి చేస్తారు? వారికి T. A లు ఇవ్వాలి, జీపులు ఇవ్వాలి రాజకీయ భాధితులకు అయిదు ఎకరాలు ఇస్తామంటే ఆనాడు జస్టిస్ పార్టీలోవుండి కాంగ్రెస్ వారి వీపులు పగలగొట్టించినవారంతా నేడు కాంగ్రెస్ వారయ్యారు. అలాగే రేపు ఈ పైలట్ స్కీముపేస్తే దానికి కొలతబద్ద పదండి?—నేను ఒకసారి అనంతపురం జిల్లాలోని పెనుకొండకు వెళ్ళాను అక్కడ నాకు తెలిసిన విషయం అక్కడి బట్టీదార్లు ఆ గ్రామ కాంగ్రెస్ ప్రెసిడెంటుకు నెలకు 120 రూపాయలు ఇవ్వాలిట ముందు ప్రొహిబిషన్ అనేది ప్రొహిబిషన్ డిపార్టుమెంటుకు ఇచ్చాము. దానివల్ల లాభం లేదనుకొని పోలీసు డిపార్టుమెంటువారికి ఇచ్చాము. అదికూడా లాభం లేదనుకొని ప్రొహిబిషన్ కమ్ ఎక్సైజ్ డిపార్టుమెంటుకు ఇదికూడా లాభంలేదని అనుకొంటున్నాము ఇన్నిటివల్ల లాభం లేదనుకొన్నప్పుడు పంచాయితీలకు ఇద్దామా లేక నమ్మకం వున్నవారిని ఏర్పాటు చేద్దామా అని అనుకొన్నా ప్రయోజనం వుండదు. తినేవారంతా తింటున్నప్పుడు మనంమాత్రం ఎందుకు తినకూడదని చాలామంది దానిలో ప్రవేశించి ప్లానును బ్రద్దలుకొట్టటానికి అవకాశం వుంది. ఇక no more pilot scheme అందుచేత దీనిని రద్దుచేయటం ఒక్కటే మార్గం అని మనవిచేస్తున్నాను. ఇది పాలసీ సిద్ధాంతమని కాంగ్రెసు వారు అంటున్నారు. అయితే దేశం మొత్తంమీద ఈ చట్టం ఎన్ని ప్రాంతాలలో వున్నదని అడుగుతున్నాను Area మొత్తంగాచూస్తే 8, 52, 896 చ. మైళ్ళ విస్తీర్ణములో వుంది. అంటే మొత్తం area లో 27.8 % జనాభాబట్టి 12 కోట్ల మందికి సంబంధించివుంది ఇదే వారి పాలసీ అయితే మొత్తం అన్ని ప్రాంతాలకు ఎందుకు వర్తింపచేయలేదని అడుగుతున్నాను. నేడు High command లో వున్నవారిలో ఎక్కువమందికి చెందిన U. P. లో 52 జిల్లాలువుంటే 11 జిల్లాలలోనే దీనిని ప్రవేశపెట్టారు. 19.75 % ఏరియాలోనే ప్రవేశపెట్టారు. ముందు వారి U P. లో సంపూర్ణంగా అమలు జరిపి పిదప అందరికీచెబితే బాగుంటుంది. ఏదో ప్రిస్టేజ్‌కోసం ప్రభుత్వం ప్రజలను ఇబ్బందిపెట్టటం మంచిదికాదని కాంగ్రెస్ ప్రభుత్వానికి, కాంగ్రెస్ సంస్థకు తెలియజేస్తున్నాను.

ఇక తాటిబెల్లంనుండి పంచదార తయారు చేస్తామని చెబుతున్నారు. ఖాది బోర్డువారు ప్రభుత్వం యిచ్చిన డబ్బును తాత్కాలికంగా ఉపయోగించుకోవటం తప్పితే అది నిజమైన భుక్తిమార్గంకాదు. It is a temporary measure అని మనవిచేస్తున్నాను. ప్యారీ కంపెనివారు దానిలో పంచదారచేసి వదలిపెట్టారు. తాటిబెల్లంలో 76 % తీపివుంటే చెఱకు బెల్లములో 98.7 % వుంటుంది. అందుచేత దానినుండి వచ్చేదిగుబడి ఎక్కువగా వుంటుంది. బెల్లంనుండి పంచదార తయారు చేసినపిదప వచ్చే మాలుక్యూల్స్‌నుండి స్పిరిట్, ఆల్కహాల్ మొనలైనవి తయారు చేయవచ్చును. ఇదివరకు పశ్చిమగోదావరి జిల్లాలో ప్యారీ కంపెనివున్నప్పుడు ఇంచుమించు 80 వేల పుట్లు తయారు చేసేవారు. ఇప్పుడు 8 వేలపుట్లు తయారు చేస్తే కొనేదాతలేడు చేసిన బెల్లం అమ్ముడుకాకుండావుంటే పొలైటీలు చేసేది ఏమిటి? బెల్లాన్ని మనం తయారుచేసి మన జాతీయవంపథను ఉపయోగించుకోవాలంటే ఆంధ్రలో ఒక ఫ్యాక్టరీపెట్టి బెల్లంనుండి పంచదార తయారు

చేయాలి. దానినుండి వచ్చిన మాలుక్యూల్స్‌లో స్పిరిట్, ఆల్కహాల్ తయారు చేయాలి. అలాచేసే సాహసం ప్రభుత్వానికి లేకపోతే ప్రైవేటు పెట్టుబడిదారులకు ఇచ్చినా ఎవరికీ అభ్యంతరంలేదు

ఇక చివరివిషయం—విదేశాలనుండి వచ్చే సారా మన దేశంలో పెరిగి పోతున్నదని గమనించాలి హైదరాబాదులో ఎప్పుడో పాతకాలంలో ఎంత విదేశీసారా అమ్ముడుపోయేదో ఇప్పుడు అంతకన్న ఎక్కువ అమ్ముడుపోతోంది. ఆడవాళ్ళు, పిల్లలు సారాను తిసుకు వెడుతున్నారు. గతంలో సైకిల్ ట్యూబ్స్‌లో వెడుతూండేది. ఇప్పుడు వాన్స్‌లో, చిన్న కార్లలో వ్యాపారం జరుగుతున్నది. హైదరాబాదునుండి చిన్న కార్లలో మా ప్రాంతాలకు వెళ్లే విదేశీసారాయి ఎంతో లెక్కవేస్తే అప్పుడు ఈ ప్రొహిబిషన్‌వల్ల లాభం, ఎంత చక్కగా అమలు అవుతున్నదీ అర్థమవుతుంది. అందువల్ల ప్రొహిబిషన్ వల్లమన దేశంలోని సారాను అరికట్టలేక పోవుటయేగాక విదేశీ సారాయినికూడ దిగుమతి చేయించి మన జాతీయ సంపదను దుర్వినియోగం చేస్తున్నారు కనుక అసలు ప్రొహిబిషన్ రద్దు చేస్తే మంచిదని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

*ప్రొహిబిషన్, ఎక్సైజు మంత్రి (శ్రీ ఎం. ఆర్ అప్పారావు) – అధ్యక్షా, ఈ డిమాండు ప్రవేశపెట్టిన తరువాత, నిన్న ఉదయము ఈవేళ కుడా discussion జరిగింది చాలామంది మిత్రులు మాట్లాడారు. నేను చెప్పవలసినటువంటి విషయా లన్నికూడాఈ అచ్చువేసిన పుస్తకములో చాలావరకు చెప్పి ఉన్నాను. చాలామంది ఆవిషయాలనుగురించే మాట్లాడినారు అందుచేత ఎక్కువగా చెప్పవలసిన అవసరం లేదు. 2,4విషయాలు మాత్రం ఎక్కువగా చెప్పినటువంటివి ఉన్నాయి. చాలా మంది Congress Members మాత్రమే కాకుండా Opposition sidesనుండి మాట్లా డినవారుకూడా ముఖ్యంగా prohibition మంచిదని ఆదర్శమయినదని నైతికంగా ఆర్థికంగా సాంఘికంగా లాభముకలుగ జేసేదేనని చెబుతున్నారు. అయితే practical గా ఇది ఆచరణ యోగ్యముకాదు కాబట్టి దానిని తోసివేయవలసిందని చెబుతున్నారు. మొత్తానికి అందరూ కూడా ఇది మంచిదని చెప్పినందుకు చాలా సంతోషము. ప్రపంచములో ఇతర చోట్లకు మనకు ఈ విషయములో భేదమున్నదని తెలుస్తున్నది. ఇతరదేశాలలో మద్యపానము అనేది social custom గా relegious custom గా తీసుకొంటున్నారు. కాని మన దేశంలో త్రేతాయుగ పూర్వం నుంచి ఉన్నప్పటికికూడా, అది దొంగతనంలాగే ఒక దురభ్యాసం మాదిరి ఒక తప్పుపని మాదిరి పరిగణింప బడుతున్నది. దురభ్యాసాలలో ఇది కూడా ఒకటిగా మనం అనుకొంటున్నాము. ఆందుచేత అమేరికాలో ఇది fail అయింది గనుక ఇక్కడా కూడా fail అవుతుందని చెప్పడానికి వీలు లేదని చెప్పడానికి కారణం కూడా ఇదే, మహాత్మగాంధిగారు కూడా చెప్పింది ఇదే. ఇతర దేశాలలో prohibition fail అయితే వారికి మనకు చాలా తేడా ఉన్నది. ఎక్కడైన జయప్రదం అయితే మనదేశంలోనే కావాలి. మనమే మార్గదర్శకంగా దానిని చూపించవలెనని అన్నారు. ఇతర విషయాలలో కూడా మన దేశము చాలా మార్గదర్శకంగా అయినదని చెప్పడానికి సందేహంలేదు. మనం

రాజకీయంగా చూచుకొన్నట్లయితే, సత్యము అహింస సిద్ధాంతాలపైన స్వరాజ్యం సంపాదించు కొన్నాము అటువంటిది ప్రపంచములో ఎక్కడా కూడా జరగలేదు అనిమనకు తెలుసు రక్తపాతము లేకుండా స్వరాజ్యము వచ్చింది. గత చరిత్రలో ఎప్పుడు కూడా అటువంటిది జరగలేదు నైతికంగా మహాత్మగాంధి గారు చూపించిన మార్గములో మనము స్వరాజ్యము తెచ్చు కొన్నాము. అట్లాగే మద్యాపానమును నిషేధించడానికి కూడా పూనుకొన్నాము ప్రపంచములో అన్ని మతాలు సూచిస్తునటువంటి ఉత్తమమైన ఆచరాన్ని ప్రవేశ పెట్టాలంటే ఇది తేలిక అయింది కాదని అందరికి తెలుసును మనకు స్వరాజ్యం వచ్చినప్పటినుంచే కాకుండా, అంతకు ముందు 1937 నుంచి కూడా మద్రాసులో ఉన్నప్పుడు మొట్ట మొదటదీనిని అమలు చేయడానికి ప్రయత్నం చేశాము అప్పుడు అది కొంతకాలము జయప్రదం అయిందని అందరు కూడా చెబుతున్నారు. దాట్లా గారు కూడా చెప్పినారు. విశ్వనాథం గారు కూడా మొదట అది జయప్రదం అయింది తరువాత అనేక కారణాలవల్ల అది జయప్రదం కాలేదు కాబట్టి మాఉద్దేశాన్ని మార్చు కొన్నాము అని చెప్పారు. అయితే ఇది పూర్తిగా జయప్రదము అయిందని నేను చెప్పను. కాని ఇది పూర్తిగా తీసివేయండి, దీనివల్ల ఎటువంటి లాభము లేదు, ఇది తీసివేస్తే తప్ప వేరే మార్గము లేదు అని అప్పుడే చెప్పవలసిన అవసరం రాలేదని నాయొక్క ప్రభుత్వము యొక్క All India కాంగ్రెసు యొక్క అభిప్రాయముగా ఉన్నవని మనవి చేస్తున్నాను. మిత్రులు అనేకమంది చెప్పినట్లుగా కొన్ని మానవ దురభ్యాసాలు ఉంటాయి, జూదము, దొంగతనము ఇటువంటివి మద్యపానము కూడా అటువంటి ఒక దురభ్యాసమే ఇప్పుడు జూదము చేస్తే శిక్ష చేస్తున్నాము, దొంగతనము చేస్తే శిక్ష విధిస్తున్నాము. ఉదాహరణకు దొంగతనము చూడండి. పూర్వము ఎప్పటి నుంచో కూడా పోలీసు స్టేషన్లు ఉన్నాయి అయినప్పటికీ దొంగతనాలు జరుగుతునే ఉన్నాయి, murders కూడా జరుగుతూనే ఉన్నాయి కాబట్టి policestations తీసివేయాలని అనుకొంటున్నాను అని ఒక మిత్రుడు చెప్పారు. కాబట్టి అటువంటి ముఖ్యమైన ప్రాథమిక విషయాలలో మనము తొందరపడి తీసివేయడం అనేది కాకుండ, దీనిని ఎట్లా అమలుచేయాలి అని ఆలోచించి దానిని అమలు చేయడానికి ప్రయత్నించాలి ధర్మ భిక్షంగారు మాట్లాడుతూ, ఇది చాలా మంచిదేగాని దీనివల్ల ఆంధ్ర ప్రాంతములో 35 కోట్లు నష్టం వస్తున్నది, తెలంగాణాలో కూడ పెట్టినట్లయితే మొత్తము 45 కోట్లు నష్టం వస్తుంది కాబట్టి దీనిని తీసివేయాలని చేప్పారు. propoganda ద్వారా మద్యపానాన్ని తొలగించే విషయంలో అన్ని పార్టీలవారు, కమ్యూనిస్టు సభ్యులు సహకరిస్తాను ని చెప్పారు. కాని, ఇప్పుడు ఈ Prohibition ను తీసివేసే పరిస్థితి వచ్చిందనేది మాత్రం నేను ఒప్పుకొనడం లేదు. దీనిని ఏవిధంగానైనా, ఇంకా ఎక్కువగా ప్రయత్నంచేసి జయప్రదం చేయవలసిందేనని చెబుతున్నాను. తరువాత ధర్మభిక్షంగారు ex-tappers co-operative societies కు ఎక్కువగా ఇవ్వాలని చెప్పినారు, ఈ ఆలోచన జరుగుతున్నది. ప్రభుత్వము యొక్క policy కూడా అదే. అయిదు వేలలో, దాదాపు ఒక వెయ్యింటిని సొసైటీలకు ఇప్పుడు పర్మాటు చేసినాము.

ఇవి చిన్న చిన్న సొసైటీలు, ఇంకా పెద్ద పెద్ద సొసైటీల విషయంలో కూడా ఆలోచించి, ఏమి చేయాలో enquire చేయించి ఆ తరువాత దాన్ని గురించి నిర్ధారణమైన policy గవర్నమెంటు ఆలోచించవలసిన అవసరం ఉన్నదని ఆలోచిస్తుంది ఇంకా అనేకమంది మిత్రులు co-operative societies గురించి చెబుతున్నారు. అది కూడ ఆలోచన చేయబడుతుందని చెబుతున్నాను తరువాత arrears విషయంలో, ఈ arrears చాలా ఉన్నయని ధర్మబిక్షంగారు అన్నారు చాలామంది మిత్రులు కూడా అదే చెప్పారు. ఈ arrears Police Action దగ్గర నుంచి కూడా వస్తున్నాయి. Police Action లో చాలామంది నష్టపడ్డారు రెండు మూడు నెలలకు పైగానే దుకాణాలు ఓపి జరగకుండా కారణంచేత గవర్నమెంటు పూర్వము పది సంవత్సరముల క్రిందట నుంచి విచారించి నష్టం వచ్చినచోట 65 percent తగ్గించామని అన్నారు. అయినప్పటికి మళ్ళీ ఈ సొసైటీలను గురించి ఆలోచించి ఇప్పుడు పది తగ్గించవలసింది లేదని ఉద్దేశంతోనే ఇప్పుడు ఉన్నంతవరకు వెంటనే వసూలు చేయవలెనని అందుకు special staff వేసినారు బీదవాళ్ల విషయంలో కొంత తగ్గించవలసిన అవసరం ఉన్నదని చెప్పారు ఆ విషయంలో గవర్నమెంటు తీసుకొన్నటువంటి చర్యలు గురించి పుస్తకములోని ఉపన్యాసములో చెప్పిందే మళ్ళీ ఒకసారి గౌరవ సభ్యులకు చదివి వినిపిస్తాను.

"రాజకీయ పరిణామాలు, అల్లర్లు ప్రతికూల ఆర్థిక పరిస్థితులు మొదలైన అనేక కారణాలవల్ల ఆబ్కారీ బకాయిలు పెరిగిపోతుంది. తెలంగాణా ప్రాంతములో బకాయిలు పెరిగిపోవటం, 1947-48 (1357 ఫసలీ) నుంచి ప్రారంభమయింది. 1957-58 (1367 ఫసలీ) అంతానికి మిగిలిపోయిన బకాయిల మొత్తం రూ. 3,66,90,000 లు. యీ బకాయిలను రాబట్టుకోడానికి డిప్యూటీ తహసీల్దారు మొదలైన వారితో ప్రత్యేక సిబ్బందిని నియమించటం అవసరమని ప్రభుత్వం భావించింది బకాయిల చెల్లింపును ముఖ్యంగా పెద్ద మొత్తాలు బాకీవున్న వారి విషయంలో సులభతరం చేయడంకోసం కాంపౌండింగు రుసుము, అక్రమంగా చెట్లు గీసినందుకు, ఇతర నియమాల నుల్లంఘించినందుకుగాను విధించిన జరిమానాలు మున్నగువాటిక్రింద 1958 అక్టోబరు 15వ తేది నాటికి చెల్లించవలసి ఉన్న ఆబ్కారీ బకాయిలన్నిటిని కొట్టివేయవలెనని ప్రభుత్వం 1958 ఫిబ్రవరిలో ఆదేశించింది, అయితే కంట్రాక్టరు, లైసెన్సు రుసుము, అద్దెలు, చెట్లపన్ను లేదా హక్కుమాలికానా క్రింద చెల్లించవలసిన బకాయిలను చెల్లించని సందర్భాలలో మినహాయింపు యివ్వబడలేదు. అట్టి సందర్భాలలో 1958 అక్టోబరు 15 తేదీనాటికి పేర్కొడియున్న బకాయిలన్నిటిని ఐదు సంవత్సరవాయిదాలతో చెల్లించవచ్చని, అయితే, కోరినప్పుడు కొత్త సెక్యూరిటీ ఇవ్వవలసి ఉంటుందని ప్రభుత్వము ఉత్తరువు నిచ్చింది. పై మినహాయింపుల దృష్ట్యా మిగిలిపోయిన బకాయిలన్నిటిని మళ్ళీ లెక్కకట్టవలసిందని తెలంగాణాలోని జిల్లా కలెక్టర్లకు ఆదేశించడం జరిగింది.

ఆ తరువాత అనేక విజ్ఞప్తులు వచ్చినందువల్ల 1959 అక్టోబరు 1వ తేదీ నాటికి జరిమానాలతో సహా 5,000 రూపాయలకు తక్కువ బాకీ ఉన్నవారికి 1960 జులైలో మరొక అవకాశం ఇవ్వబడింది. బకాయిలు మూడు సమాన వార్షిక వాయిదాలలో చెల్లించడానికి ప్రభుత్వం అనుమతించింది. మొదటి వాయిదాను 1960 నవంబరు 30వ తేదీన, మూడవ వాయిదాను 1962 నవంబరు 30వ తేదీన చెల్లించవలసి ఉంటుంది. మొదటి రెండు వాయిదాలను సకాలంలో చెల్లించినట్లయితే, ఆఖరి వాయిదాను 1962 నవంబరు 30వ తేదీన లేక అంతకు ముందు వసూలు చేసేటప్పుడు మొత్తం జరిమానాను రద్దుచేసి, వాయిదా పైకంలోనుంచి ఆ మొత్తాన్ని తగ్గించాలనికూడా నిశ్చయించబడింది. ఈ సదుపాయం వర్తించగల బకాయిదార్లలో అనేకమంది దీన్ని వినియోగించుకోనందువల్ల మొదటి వాయిదా చెల్లింపులేదని ప్రభుత్వం 1961 ఫిబ్రవరి మాసాంతందాకా పొడిగించింది. ఈ బకాయిలను వసూలు చేయడం కోసం 1962 సెప్టెంబరు వరకు తొమ్మిది జిల్లాలలోను ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది.

ఈ మాదిరిగా చాలాసార్లు బకాయిలుగల వారందరికికూడా చెల్లించడానికి అనేక సావకాశాలు ఇచ్చి చివరకు ఇప్పుడు గట్టిగా వసూలు చేయడానికి ఏర్పాటు జరుగుతున్నది ఇన్ని సంవత్సరాలయినందువలన తప్పకుండా అవి వసూలు చేయడం జరగుతుంది తరువాత నరసప్పగారు మాట్లాడుతూ, మద్యపానంవల్ల నూటికి 70 మందిగా ఉన్న బీదవారు వారి ఆదాయాన్ని అంతా దానికి ఖర్చుపెట్టి తినడానికి తిండిలేక చాలా బాధపడుతున్నారు. హరిజనులు, tribal people దీనివల్ల ఇంకా ఎక్కువగా నష్టపడుతున్నారు, ఈ prohibition జయప్రదం చేసినట్లయితే, గవర్నమెంటు ప్రత్యేకంగా ఈ tribal welfareకు, social welfareకు డబ్బు ఇవ్వ నక్కరలేదు, వారు సంపాదించుకొన్న డబ్బుతోనే వారు కల్లు త్రాగకుండా ఉన్నట్లయితే, ఆడబ్బుతోనే వారు ఎక్కువగా లాభము పొందుతారని వారు చెప్పారు విశ్వనాధంగారు "Remedy is worse than the disease" అనేది quote చేశారు. ఈ prohibition అనే remedy, drinking కంటే worse అన్నారు. Prime Minister గారు చెప్పింది ఏదో quote చేస్తూ వారు ఏదో ఒప్పుకొన్నట్లు చెప్పారని అన్నారు. ఢిల్లీలో పెట్టలేదు. కాబట్టి ఢిల్లీలో మాదిరె మనము ఆచరించాలి, ఢిల్లీలో 1, 2 రోజులే prohibition ఉన్నది...

(శ్రీ తెన్నేటి విశ్వనాధం:—ఢిల్లీలో పెట్టలేదనిచెప్పలేదు. ఢిల్లీలో ఉన్నది ఇక్కడ పెట్టమని అన్నాను.

(శ్రీ ఎం. ఆర్. అప్పారావు:—ఢిల్లీలో మోప్తరుగా 1, 2 రోజులు పెడితే బాగుంటుందని అన్నారు, అయితే ఢిల్లీకంటె ముందే అప్పుడు మద్రాసులో విశ్వనాధంగారే ప్రవేశ పెట్టారు. అది అప్పటినుంచి ఆచరణలో ఉన్నది. అందుచేత, విశ్వనాధంగారు, దానిని పెట్టినవారు ఇంకా మారలేదు కదా.

(శ్రీ తెన్నేటి విశ్వనాధం — Difficulty ఉంటే, vary the procedure, అని Prime Minister గారు చెప్పారు. అందుచేత మనము ఢిల్లీ procedure ఆచరిస్తామని చెప్పాము.

శ్రీ ఎం ఆర్ . అప్పారావు:—దీనిని ఇప్పుడు మార్చే ఉద్దేశం లేదు. అయితే వారు ఇంకొకటికూడా చెప్పారు. Prosecutions విషయంలో, real offenders ను కాకుండా చాలా బీదవాళ్లను, కూలివాళ్లను చేస్తున్నారు అని. మరి ఎక్కువగా పిరే దొరుకుతుంటారు ఎందుకంటే, దొంగతనం చేసేది ఎవరైనా ఆకన్నంలో దూరినవారే పట్టుకొంటారు కాని వెనుక background ఎవరు ఉన్నారు. అనేది courtలో prove కావలసియుంటుంది. అయినా అదికూడా మనముenquiry చేయవలసియున్నది ఆ విషయంలో వారు చెప్పినదానితో నేను ఏకీభవిస్తున్నాను. అయితే ఈ విషయంలో real offenders తప్పుకొంటున్న మాట నిజమే. దానిని ఏమాదిరిగా చేయాలో ఆలోచించి Law కూడ amend చేయాలనుకొంటున్నాము. విశ్వనాథంగారిలాంటివారు సలహా యిస్తే ఏమాదిరిగా ఆచరణలో పెట్టాలనేది తప్ప, real offenders ను పట్టుకోవాలనేదానితో ఏకీభవిస్తున్నాను పైలట్ స్కీము అనేది విశ్వనాథంగారు suggest చేశారు. "Association" అని వ్రాశారు—అది చాలదు—పూర్తిగా వారికే ఇవ్వాలని విశ్వనాథంగారు చెప్పారు. ఇంకా ఆ వివరాలు చూడలేదు. ప్రత్యేకంగా సలహాలు ఉంటే పంపాలని కోరుతున్నాను. అది జయప్రదం అవుతుంది నమ్మకం లేనివారిని చేయమంటే మనస్ఫూర్తిగా చేయటానికి అవకాశం వుండదు. సర్వోదయ వర్కర్సుకుగాని, ఎవరైనా ప్రొహిబిషన్ యందు నమ్మకం వున్నవారికి అప్పజెప్పితే జయప్రదం అవుతుంది బ్రిటిష్ పరిపాలనలో కాంగ్రెసు స్వరాజ్య పోరాటంలో కల్లు సారా దుకాణాలు పికెట్ చేయుటవలన జయప్రదం అయినది పైలట్ స్కీమ్ మంచిదని చీఫ్ మినిస్టరుగారు కూడ అన్నారు. అది జయప్రదమైతే ఒక మార్గం కనబడుతుంది, అంతటా ప్రవేశపెట్టటానికి వర్కర్సు దొరుకుతారో లేదో తెలియదు కాబట్టి ముందు ఒకటి రెండు బ్లాక్సులో ప్రవేశపెట్టాలని జయప్రదం చేయాలని అనుకొంటున్నాము విశ్వనాథంగారుగాని, ఇతర మిత్రులుగాని పథకాన్ని పంపితే చూసి finalise చేస్తాము. జయప్రదం చేయటానికి సహాయం చేస్తామని మెంబర్సు చెప్పారు తప్పక అందరూ సహాయం చేయాలని కోరుతున్నాను. నీరా సంఘాలలో నీరా వ్రాగుటలేదని, కల్లుగా తయారవుతోందని నీరా సంఘాలు జయప్రదం చేయటానికి వాటితో Sugar centrifugals పెట్టి షుగర్ తయారుచేయాలని విశ్వనాథంగారు చెప్పారు అందుకుగాను ఒక్కొక్క నీరా సొసైటీకి 1 వెయ్యి చెట్లు ఉండేట్లు ఇచ్చి కొన్ని ఏరియాస్‌లో ప్రయత్నం చేయాలని చెప్పారు. నూజివీడులో, రేపల్లెలో నీరానుంచి షుగర్ తయారు చేసే plants పెట్టాలనుకొంటున్నాము. రేపల్లెలో Sugar plant వచ్చింది. స్థలం acquire చేశారు అక్కడ 250 మందికి పని దొరుకుతుందని అనుకొంటున్నాను. అక్కడ తయారయ్యే షుగర్‌కు చెరుకుతో తయారయ్యే షుగర్‌కు ఎక్కువ తేడా కనపడదు. ఇంకా improve చేయటానికి వెంకటయ్యగారి స్కీము ఉన్నది. వారి సలహా తీసుకోవాలని అనుకొంటున్నాము. వారు improve చేసిన ప్రకారం నీరానుంచి తయారుచేసే చక్కెరకు Sugar factory లో తయారయ్యే చక్కెరకు తేడా తెలియదు. Khadi and Village Industries Board క్రింద

1 ton Sugar factories లో తయారయ్యేదానికంటె ఇది ఇంకా బాగుంటుంది అన్నారు. చక్కెరకొరకు చెరుకు పండించుటకంటె, తాటిచెట్లను ఉపయోగించటానికి, తద్వారా tappers కు ఉపాధి కల్పించటానికి స్కీముకొరకు ప్రయత్నం చేస్తున్నాము.

ఒక గౌరవ సభ్యుడు —బై ప్రొడక్ట్సు తయారు చేయటానికి ప్లాను ఉన్నదా?

శ్రీ యమ్. ఆర్. అప్పారావు —అది ఇంకా ఏమీ లేదు. వివరాలు ఇప్పుడు చెప్పలేను బై ప్రొడక్ట్సు తయారుచేయవచ్చునని అనుకొంటాను. వెంకటయ్యగారి స్కీము వున్నది వారిని అడుగుదామనుకొంటున్నాను. మెంబర్సు కూడ సలహాలు యిస్తే తీసుకొనుటకు సిద్ధముగా వున్నాను

రామారావుగారు మాట్లాడుతూ తెలంగాణాలో ప్రొహిబిషన్ పెట్టితే 8 కోట్లు నష్టమవుతుంది కాబట్టి పెట్టకూడదనే వాదన సరైనది కాదని, "Rob Peter to pay Paul" అన్నట్లు బీదవారినుంచి డబ్బు తీసుకొని డబ్బు ఉన్న కంట్రాక్టర్సుకు యివ్వటం జరుగుతోందని అన్నారు 30 కోట్లు ఖర్చుపెట్టితేగాని గవర్నమెంటుకు 8 కోట్లు రావటంలేదు ఈ 30 కోట్లు బీదవారినుంచి వసూలు చేసి వారు సంపాదించే రోజు కూలీ 1-8-0 లో ఇంటివద్ద పిల్లలకు తిండికేమి లేకుండాచేసి 1-4-0 కల్లుకు ఖర్చుపెడుతున్నారు కాబట్టి ప్రభుత్వానికి 8 కోట్లు ఆదాయం రావటానికి ప్రజలకు 30 కోట్లు నష్టం వస్తోందని, వారి ఆరోగ్య, ఆర్థిక, సైతికాభివృద్ధి ఆలోచించాలి కాబట్టి ప్రొహిబిషన్ జయప్రదం చేయటానికి ప్రయత్నించాలని, ఆదాయం వస్తోందనేది చూడకూడదని చెప్పారు.

సుబ్బారావుగారు మాట్లాడుతూ రామమూర్తి కమిటీ చేసిన రికమెండేషను ప్రకారం ప్రొహిబిషన్ జయప్రదం కాదుగాబట్టి తీసివేయాలని, tappers లోని నిరుద్యోగం ఎక్కువగా వున్నదని, గవర్నమెంటు solve చేయలేదని solve చేయడానికి కోఆపరేటివ్ సొసైటీస్ ద్వారా, నీరాద్వారా ఉపాధి కల్పించాలని చెప్పారు. ఇదివరకే చెప్పాను. నీరా కోఆపరేటివ్ సొసైటీస్ పెట్టినది కూడ అందుకే Tappers నిరుద్యోగం పరిష్కారం చేయుటకే పెట్టాము. పూర్తిగా solve అయినదని చెప్పను ఇప్పుడు 78 మందిని employ చేశాము ఇంకా చాలమంది ఉన్నారు అన్నారు దానికి pilot scheme, sugar plant, ఇంకా తాటి ఇతరపరిశ్రమలు—ఇటువంటివి ఉన్నాయి. ఈ స్కీముద్వారా ex-tappers ను rehabilitate చేయటానికి ఇంకా ఇతర మార్గాలుంటే చూడటానికి ప్రయత్నం జరుగుతోంది.

కరప్షన్ ఎక్కువగా ఉన్నదని చెప్పారు. అరికట్టటానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి వచ్చిన complaint విచారించి, కొన్నికొన్ని విషయాలలో పెద్ద పెద్ద ఆఫీసర్సుమీద కూడ X'Branch, Anti-Corruption Branch విచారించి చర్యతీసుకొనుట జరుగుతోంది. Corrupt Officials ను శిక్షించటానికి ప్రభుత్వం action తీసుకొంటోంది

Illicit distillation ఉన్నదన్నారు ఆంధ్రప్రాంతంలో ప్రొహిబిషన్ తీసివేస్తే దొంగసారా తయారుచేయటం పోతుందన్నారు. కాని ప్రొహిబిషన్ లేని హైదరాబాదులో ధూళిపేట మొదలైనచోట్ల దొంగసారా కాచటం ఉన్నట్లు కనబడుతోంది ఇప్పుడున్న punishment రు. 50, 100, జరిమానా చాలదు. కొన్ని వేలరూపాయలు సంపాదిస్తున్నారు, deterrent punishment మహారాష్ట్ర, మైసూరు చట్టాలలో ఉన్నట్లు ఉండాలి, ఇప్పుడున్న మనచట్టం అమెండ్ చేయాలని అంటున్నారు భయంకరమైన punishment ఉండాలి, దొంగసారా కాచే వారికి శిక్షవిధించేమాదిరిగా చట్టం అమెండ్ చేయాలన్నారు. అది ఆలోచనలో ఉన్నది.

బి. రాములుగారు మాట్లాడుతూ గవర్నమెంటు బకాయిలు పెనాల్టీస్ తీసేసి వసూలు చేయాలని చెప్పారు. ఇదివరకు చెప్పాను. 7, 8 సంవత్సరాల నుంచి ఎన్నివాయిదాలు యిచ్చినా చెల్లించలేదు. ఇంకా మైము యివ్వటానికి సావకాశం లేదు. ఇప్పటికే 10 సంవత్సరాలైనది.

శ్రీ యస్ ఆర్. దాట్ల — 20 వేలకు మించిన arrears ఉన్నవారి లిస్టు ప్రకటించటానికి వీలున్నదా?

శ్రీ యమ్ ఆర్. అప్పారావు —ఇప్పుడులేదు. తరువాత ప్రశ్న వేస్తే చూసి పంపిస్తాను.

శ్రీ డి. సూర్యనారాయణరాజు —ఇరవై వేలుదాటి ఎరియర్స్ ఉన్నవారి శ్ , ప్రకటిస్తారా?

శ్రీ ఎం. ఆర్. అప్పారావు —ఆ లిస్టు ఉన్నదికాని ప్రస్తుతం నాదగ్గర లేదు. గౌరవసభ్యులు తర్వాత వేరే ప్రశ్న వేస్తే తెప్పించి ఇవ్వగలను "300 సొసైటీలు ఇచ్చారు; అనిచాలవు, ఇంకా ఎక్కువ ఇవ్వాలి" అన్నారు. ఈ సంవత్సరం 300 సొసైటీలు ఇచ్చాము. వీటిలో ఉన్న డిఫెక్ట్స్ఏమిటో స్టడీచేసి, వాటిని సరిదిద్దటానికి ఒక ఆఫీసర్‌నో, ఒక కమిటీనో వేసే విషయం ఆలోచిస్తాము. ఆక్షన్‌లో పెద్దపెద్ద సొసైటీలు వచ్చినవిగాని, చిన్న సొసైటీలు రాలేదని అంటున్నారు. ఈ విషయం పరిశీలిస్తేగాని తెలియదు. 6¼ పర్సెంట్ చాలా ఎక్కువంటున్నారు. కోఆపరేటివ్ సొసైటీలకు ఇచ్చినందువల్ల గవర్నమెంట్‌కు డబ్బు నష్టం రాకుండా ఉండేటట్లు మనం చూడవలసిఉంది. కో-ఆపరేటివ్ సొసైటీలకుకూడ పెచ్చు నష్టం లేకుండా చేయాలి. అందుచేత 6¼ పర్సెంట్ తగ్గించటం సాధ్యం కాదు. 6¼ పర్సెంట్ ఎక్కువ కాదు ఇప్పుడున్న పరిస్థితులుబట్టి 6¼ పర్సెంట్ కో-ఆపరేటివ్ సొసైటీలు ఇవ్వటానికి ఏమీ ఇబ్బంది ఉండదు. ఇబ్బంది లేకుండా మనం చేయవచ్చును. అయినప్పటికీ పరిశీలిస్తాము. కాని పరిశీలించేంతవరకు వేయకుండా ఉండటానికి అవకాశం లేదు రెన్యూవల్ మైమ్ 20వ తారీఖువరకు ఇచ్చాము రెన్యూవల్ మైమ్ ఆగస్టువరకు చేయమన్నారు. ఇదివరకే పాతసొసైటీలకు ఆ మైమ్ ఇచ్చిఉన్నాము. కొత్త సొసైటీలకు మైమ్ కావాలంటే ఆలోచించవచ్చును.

(శ్రీ) డి. సూర్యనారాయణ రాజు —ఇదివరకే నిర్మించబడిన 1012 సొసైటీలకు మాత్రం సైమ్ ఇవ్వండి.

(శ్రీ) ఎం. ఆర్. అప్పారావు —నేను ఇదివరకు ఉన్నటువంటి సొసైటీలను గురించే చెబుతున్నాను. ఇప్పుడు కొత్తగా సొసైటీలు ఫారమ్ చేసేది లేదు. వాళ్లు ఇచ్చిన సైమ్ సరిపోయిందనే అంటున్నారు సైమ్ చాలనందువల్ల బాధపడినవారుగాని, నష్టపడినవారుగాని ఎవరూ కనపడటంలేదు. 24 వ తారీఖున ఆక్షన్ మొదలుపెడతాము. గెజిట్ పబ్లికేషన్స్ అన్నీ అయినవి. ఇప్పుడు అవన్నీ మార్చాలంటే కష్టము. కాబట్టి కొత్త సొసైటీల విషయం ఆలోచిస్తాము పట్టాదారులు యీ సొసైటీలకు చెట్లు ఇవ్వటంలేదని, కొన్ని చెట్లు నరికివేస్తున్నారని, కాబట్టి వారికి ఇష్టము ఉన్నా లేకపోయినా వారినుండి చెట్లు తీసుకొనే ఏర్పాట్లు చేయాలని రాములుగారు చెప్పారు. అట్లా తీసుకోవటానికి లీగల్‌గా సావకాశం ఉండదనుకొంటున్నాను. రైతుల స్వంతచెట్లను మనం బలవంతంగా ఇప్పించటానికి సావకాశం ఉండదు. అయితే ఒకటి చేస్తున్నాము. వేలానికిముందే ఏ పట్టాదారు ఎన్ని చెట్లు ఇస్తారని అడిగి, ఆ చెట్లు తీసుకొని సొసైటీలకు ఇస్తున్నాను. కొంతమంది పట్టాదారులు అప్పుడు ఇవ్వకుండా తర్వాత ఇస్తామని అన్నప్పటికీ, ఆ చెట్లు తర్వాత తీసుకోకుండా చేస్తున్నాము. ఇదివరకు అట్లా ఇస్తున్నారు. పట్టాదారులు మొదట చెట్లు ఇవ్వకుండా పోవటం, తర్వాత ఇంకా ఎక్కువ డబ్బు తీసుకొని ఇవ్వటం జరుగుతున్నది. ఆవిధమైన కంప్లయింట్స్ వచ్చినందువల్ల—సంవత్సరం మొదట ఇచ్చిన చెట్లు తప్ప మధ్యలో ఐదారు వేలలు పోయిన తర్వాత పట్టాదారులు చెట్లు ఇస్తామంటే తీసుకోకుండా ఉండే ఏర్పాటు చేశాము. దానివల్ల పట్టాదారులు యీ చెట్లు యివ్వకుండాపోవటం అన్నది అరికట్టబడుతుందని అనుకొంటున్నాము. దామోదర రెడ్డిగారు ఇలిసిట్ డిస్టిలేషన్ తగ్గించటానికి ఎక్కువ కృషిచేయాలని, ధూల్‌పేట మొదలైన చోట్ల స్పెషల్ పోలీసునుపెట్టి దొంగసారాబట్టీలను అరికట్టాలని అన్నారు. ధూల్‌పేట మొదలైన స్థలములలో దొంగసారాబట్టీలను అరికట్టటానికి స్పెషల్ పోలీసులను పెట్టే ఏర్పాటు చేస్తున్నాము. ధూల్‌పేటలో స్పెషల్ పోలీసులను పెట్టటంకూడ జరిగింది. అక్కడ కొంతవరకు దొంగసారాబట్టీలను అరికట్టే కార్యక్రమం కొంతవరకు జయప్రదం అయింది. అయితే ఆ బట్టీలు ధూల్‌పేటనుండి ఇంకో చోటికి మార్చారని రిపోర్టులు వస్తున్నవి. ఇలిసిట్ డిస్టిలేషన్ జరుగుతున్నచోట్ల స్పెషల్ స్టాఫ్‌ను పెట్టాలని ఆలోచిస్తున్నాము. కొందరు గౌరవసభ్యులు ప్రొహిబిషన్ విజయవంతం చేసే అధికారం గ్రామ పంచాయితీలకు ఇవ్వాలని చెప్పగా, మరికొందరు గ్రామపంచాయితీలకు ఇచ్చినందువల్ల ప్రయోజనంలేదని అన్నారు. ఆ విషయంలోకూడ ఏమిచేయాలనేది ప్రభుత్వఆలోచనలో ఉంది. కల్లులోకూడ ఏమోమందులు కలిపి అమ్ముతున్నారని అది విషపూరితమై చాలామంది చనిపోతున్నారని చెప్పారు. ఆవిధంగా ఎక్కడ జరుగుతున్నదో విచారించి, అటువంటి పద్ధతులు జరగకుండా చూడటానికి చర్యలు తీసుకొంటాము. ప్రొహిబిషన్ సిద్ధాంతరీత్యా చూస్తేమాత్రం మంచిదేనని అన్నప్ప

గారు అన్నారు కాని ఆచరణలో ఆది సరిగా అమలుజరగటంలేదని, అదువల్ల ప్రొహిబిషన్ రద్దు చేయాలని చెప్పారు గాంధీగారు బ్రతికి ఉన్నట్లయితే ప్రొహిబిషన్ తీసివేయమని అనేవారేనని లచ్చన్నగారు అన్నారు గాంధీగారి వారసులు అయిన వినోబాభావేగారు ప్రొహిబిషన్ తీసివేయమని అనటంలేదు ప్రొహిబిషన్ కట్టుదిట్టంగా అమలుజరిపే విషయంలో మేము వారిసలహాలుకూడ తీసుకొంటున్నాము. కేపర్స్ ఎవరూకూడ ఎప్పుడూకూడ తమకు చెట్లుఎక్కి గీసేపనియే ఉండాలని అనటంలేదని, వారుకూడ విద్యనేర్చుకొని, వైజ్ఞానికంగా, సాంఘికంగా, ఆర్థికంగా అభివృద్ధిఅయ్యేందుకు తగు వసతులు కల్పించబడాలని, వారికికూడ కొంత భూమి ఇస్తే దున్నుకొని పంటలు పండించుకొని జీవిస్తామని, వారు కోరుతున్నారని లచ్చన్నగారు అంటున్నారు థర్డ్ ఫారమ్ చదువుకొన్నవాడు-ఆరు రూపాయల బహుమతి ఇస్తామన్నా-చెట్టు ఎక్కడు; అందువల్ల కేపర్స్‌ను అభివృద్ధిచేయాలి ఎప్పుడూ గీతపనే తమ వృత్తిగా ఉండాలని వారు కోరటంలేదు—అని వారు అన్నారు. వారు చెప్పినదాంతో నేను ఏకీభవిస్తున్నాను. కేపర్స్ ఆర్థికంగా, సాంఘికంగా, వైజ్ఞానికంగా (విద్య నేర్చుకొని) అభివృద్ధిపొందటానికి ఏ స్కీమ్ను అమలు జరపాలో శ్రీ లచ్చన్నగారు తెలియజేస్తే, ప్రభుత్వానికి ఉన్నటువంటి అర్థిక స్థోమతబట్టి, ఆ స్కీమ్ను తప్పకుండా అమలుజరిపి కేపర్స్ అభివృద్ధికి తోడ్పడుతుందని మనవిచేస్తున్నాను "ప్రజలకు ఎక్కువ నష్టము గలుగుతున్నది యీ కల్లువల్లకాదు, దొంగసారావల్లనే పెచ్చునష్టము కలుగుతున్నది, దొంగసారా కాచేవారిలో గౌడులు ఎవరూలేరు. ఎవరుపడితేవారు దొంగసారా కాస్తున్నారు ఈ దొంగసారా కాయటం అరికట్టబడితే ప్రొహిబిషన్ జయప్రదం అవుతుంది" అని కొందరు గౌరవసభ్యులు చెబుతున్నారు. తెలంగాణాలో కేపర్స్ కో-ఆపరేటివ్ సొసైటీలకు డిస్ట్రిబ్యూషన్ సరిగా చేయలేదని అంటున్నారు; రాజకీయకారణాలతో గవర్నమెంట్ ఏదో చేస్తోంది అన్నారు గవర్నమెంట్‌తో సంబంధంలేకుండా, పూర్తిగా కమీషనర్, సెక్రటరీస్ యే కొన్ని ప్రిన్సిపుల్స్ పెట్టుకొని డిస్ట్రిబ్యూట్ చేశారు వారు ఏ ఏ ప్రిన్సిపుల్స్ పెట్టుకొని చేశారన్నది తర్వాత గౌరవసభ్యులు ప్రశ్నవేస్తే చెబుతాను. మిత్రులు రాంగోపాలరెడ్డిగారు ప్రొహిబిషన్ రద్దుచేయటానికి వీలులేదని చెబుతూ, తెలంగాణాలో ఇప్పుడు ప్రొహిబిషన్ పెట్టవలసిన అవసరంలేదని, తెలంగాణాలో ప్రొహిబిషన్ ప్రొపగాండా ద్వారా, వాలంటరీ అసోసియేషన్స్‌ద్వారా, సర్వోదయ సంస్థలద్వారా అమలు జరపాలని సలహా ఇచ్చారు. ఆ సలహాను పూర్తిగా అంగీకరించి ఆ మాదిరిగా చేయటానికి నేను సంసిద్ధంగా ఉన్నాను. కరప్షన్ ఎక్కువగా ఉన్నదని, ట్రీటాక్స్ సరిగా ఇవ్వటంలేదని, మినిస్టర్ గారు స్వయంగా అక్కడ టూర్ చేసి ఆ కేపర్స్, కష్టాలు తెలుసుకోవాలని అన్నారు. నేను వెళ్లినచోట్ల కేపర్స్‌ను కలుసుకొని వారి ఇబ్బందులు తెలుసుకొని తీర్చటానికి ప్రయత్నిస్తున్నాను ఈ ట్రీటాక్స్ ఎగవేయటానికి వీల్లేకుండా ఉండే ఏర్పాటుచేస్తాము. వెంకయ్యగారు మాట్లాడుతూ ప్రొహిబిషన్ ఉద్దేశం మంచిదేగాని, ఆచరణలో అది ఫెయిల్ అయిందని పేదవారినే పనిష్ చేస్తున్నారు కాని, డబ్బుగలవాళ్లని పెద్దవాళ్లని పనిష్ చేయటంలేదన్నారు. ఇందులో పేదవారని, డబ్బుగలవారని ఏమీలేదు,

దొంగసారా కాచేవారిని ఎక్కువగా శిక్షిస్తే, దొంగసారా త్రాగేవారు ఉండరు. కాబట్టి ఇప్పుడున్న చట్టమును సవరించి అయినా, దొంగసారా కాచేవారిని ఎక్కువగా శిక్షించే దానికి ఆలోచిస్తున్నాము ఇందులో బీదవాడని, భాగ్య వంతుడని లేకుండా, తప్పుచేసినవారినందరినీ శిక్షించటం జరుగుతున్నది లా వ్యతిరేకించిన అందరినీ పనిష్‌చేయటం జరుగుతున్నది

Prohibiton జయప్రదం చేయడానికి అందులో నమ్మకం ఉన్న వారికి అప్పజెప్పాలని, pilot scheme మంచిదని చెప్పారు. National movement లో పాల్గొన్న లేక సర్వోదయ మొదలైనవారుగాని, దీనిమీద నమ్మకంఉన్న వారు interest తీసుకొని జయప్రదం చేయడం మంచిదని వారు కూడ సలహా యిచ్చారు నీరా సొసైటీలలో ఒక tappers నే allow చేయాలని, tappers కాని వారిని allow చేయకూడదని అన్నారు. చాలమటుకు tappers కోరకే నీరా సొసైటీస్ పెట్టింది. tappers కానివారు ఒకరిద్దరు, presidents గా వస్తున్నారేమో అలా రాకుండా చేయడానికి సావకాశం ఉండదను కుంటాను. నీరా సొసైటీస్ గురించి జనరల్‌గా ఆలోచించినప్పుడు అది కూడ ఆలోచిస్తాము గోపిడి గంగారెడ్డిగారు prohibition తప్పకుండా ఉండితీరాలని అంటున్నారు. ఇది tappers కు empolyment. ఒక్కొక్క tapper వల్ల 20,30 బీద కుటుంబాలకు నష్టం వస్తుంది. ఒక గీత పనివారి కుటుంబం కోసం 20, 30 కుటుంబాల వాళ్ళకు నష్టం పెట్టకూడదు కాబట్టి tappers దృష్ట్యాకాకుండా ప్రజల దృష్ట్యా కూడ చూడాలి 8 కోట్లు నష్టం వస్తుందని కాకుండా దీనివల్ల వచ్చే రోగులు, కోర్టు కేసులు, మొదలైనవన్నీ చూసేటట్లయితే మనకు, ఈ 8 కోట్లే కాదు, యింకా కొన్ని కోట్లు నష్టం వస్తుంది. నైతికంగా గాని, ఆర్థికంగా గాని అనేక నష్టాలువస్తున్నాయి కాబట్టి 8 కోట్లు అనే ఈ నష్టమే దృష్టిలో పెట్టుకోకూడదు. ప్రజలు 30, 40 కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నారు. అందులో గవర్నమెంటుకు వచ్చేది 8 కోట్ల రూపాయలే. Contractors మొదలైన వారికి పోయేది యింకా ఉన్నది మందులకు, కేసులకు పోయేదివున్నది. ఇదంతా చూస్తే అపారమైన నష్టం వస్తుంది కాబట్టి Prohibition వెంటనే అమలు చేయాలని చెప్పారు. చెట్లుకూడ చచ్చిపోతున్నాయి. సరిగా గీయడం లేదని చెప్పారు. అది కూడ ఆలోచించి చెట్లు చచ్చిపోకుండా ఏ మాదిరిగా చేయాలో ఆ మాదిరిగా చేయడానికి ఏర్పాటు చేస్తాము మల్లు ముఖ్యా రెడ్డిగారు Prohibition జయప్రదం కాలేదు. తీసివేయవలసింది యిది Law lessness ను immorality ని increaseచేస్తుందని చెప్పినారు. దీనివల్ల officials మొదలు benefit పొందుతున్నారని, ఒక్కొక్క S. I. 1,000 రూపాయలు తీసుకుంటున్నారని చెప్పారు. ఇది వారు తెలియజేసినట్లయితే వెంటనే action తీసుకోడానికి ప్రయత్నం చేస్తాము. Prohibition law కూడ amend చేయడానికి చూస్తున్నాము. Law amend చేసినప్పుడు Prohibition జయప్రదంగా అమలు జరగడానికి వీలు ఉంటుందని ఆలోచిస్తున్నాము. మా ర్య వా రా య ణ గారు కూడ Prohibitionpolicy మంచిదే అయినప్పటికి fail అయింది; prestige కోసం చూడకూడదు అని చెప్పారు. prestige కోసం చూడడం

లేదు. ప్రజల బాగుకోసం చేస్తున్నాము. తెలంగాణా ప్రజలకు 30 కోట్లు ఖర్చుపెట్టే శక్తి ఉన్నదా ? అంటే—కొంచెం పొచ్చు తగ్గుగా వారు సంపాదించేది అంతా దీనిమీద ఖర్చు పెడుతున్నారు. ఇది prestige question కాదు. ప్రజలకు benefit కోసం ఆలోచిస్తున్నాము Illicit arrack మంచిది కాదు. అది చాల ప్రమాదమైనది. Toddy వల్ల ఏమి ప్రమాదంలేదు 3%, 4% ఆల్కహాల్ ఉన్నది. Toddy ని allow చేస్తే నష్టం వస్తుందని ఏమిటి అని అంటున్నారు. బీదవాళ్ళు ఎక్కువగా త్రాగేది toddy యే. ఈ Toddy వల్లనే ఎక్కువ నష్టపడుతున్నారు అని ఉద్దేశ్యం. దీనిని పూర్తిగా జయప్రదం చేయడానికి ప్రయత్నం చేయాలి కనుక ఒక్క Toddy ని allow చేయడానికి సావకాశం కన బడడంలేదు జె వి. నరసింగరావుగారు prohibition మంచిది అది fail అయిందని చెప్పడానికి వీలులేదు. fail అయినప్పటికీ జయప్రదం అయ్యేటట్లు చూడాలి గాని అదితీసివేయడానికి వీలులేదని చెప్పారు నీరా సొసైటీలలో చెడ్డ పెద్ద సొసైటీలు ఉన్నాయి. ఆ సొసైటీస్‌ను చిన్న సొసైటీస్‌గా group societies గా మార్చి Tappers కు యివ్వాలని చెప్పారు ఇదివరకు వారు నాతో ఈ విషయం discuss చేసి ఉన్నారు. అది ఆలోచనలో ఉన్నది. చాల నష్టం వస్తుందని అనుకుంటున్నాము. డబ్బు విషయమే చూడ కూడదు. Tappers విషయం కూడ చూడాలని చెప్పారు. అది కూడ ఆలోచిస్తాము. దాట్లగారు చెప్పిన విషయాలకు యిందాకనే సమాధానం చెప్పి ఉన్నాను. 5,046 సొసైటీలలో 1000 సొసైటీలకు యిచ్చారు. తక్కిన వాటికి కూడ యివ్వమన్నారు. అది నేను యిదివరకు చెప్పి ఉన్నాను Enquiry చేయించి ఏ మాదిరిగా యివ్వాలో ఏమి చేయాలో ఆలోచిస్తున్నాము, రు. 6–4–0 too-much గా ఉన్నదని అన్నారు Too much కాదని అనుకొనే గవర్నమెంట్ వేశారు. Too-much అవునో కాదో Enquiry చేస్తేగాని పూర్తిగా తెలియదు కాని అంతవరకు ఉండమంటే యిప్పుడు ఉండడానికి సావకాశం కనబడడంలేదు

(శ్రీ ఎస్. ఆర్ దాట్ల —Enquiry చేసిన తర్వాత న్యాయం కాదనితోచే తగ్గించడానికి వారికి అభ్యంతరము లేకపోతే మీకేమి అభ్యంతరములేదు

(శ్రీ ఎమ్. ఆర్ అప్పారావు.—Arrears వారు చెప్పినట్లుగా strict గా వసూలు చేయాల్సిందనే గవర్నమెంటు ఉద్దేశం కూడ. వసూలు చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. Land revenue బాగా వసూలు అయింది. అట్లాగే యిదికూడ వసూలు అవడానికి చూస్తున్నాము. ఇది తీసి వేయమని, వసూలు చేయకుండా ఆపమని చాలమంది M. L As వచ్చి అడుగుతున్నారు. అది ఆపడానికి వీలులేదు కనుక గవర్నమెంటు వరకురాకుండా, ఎవరైనవచ్చి అడిగితే ఆపడానికి సాధ్యంకాదు అని చెప్పమని మిత్రులందరిని కోరుతున్నాను ఇదివరకు 20 మంది త్రాగితే యిప్పుడు 600 మంది త్రాగుతున్నారు. ఇదివరకు 8 సేర్లు అమ్మే చోట యిప్పుడు 180 సేర్లు అమ్ముతున్నారని దాట్లగారు కొన్ని Statistics యిచ్చారు. అవన్నీ enquiry చేసినప్పుడు తెలుస్తుంది ఈ statistics ను కూడ చూసి ఏ మాదిరిగా చేయాలో ఆలోచిస్తాము. Honest officers అందరిని transfer

చేస్తున్నారు. Dishonest people ను వేస్తున్నారని చెప్పారు. ఎవరైన dishonest గా ఉన్నట్లు నాదృష్టికి తీసుకవచ్చినట్లయితే ఆ dishonest officer ను transfer చేయకమేకాకుండా అతనిపైన immediate action తీసుకోవడానికి ప్రయత్నం చేస్తాము general గా Government policy honest officer ను encourage చేయాలని, dishonest officer ను punish చేయాలని. ఎక్కడైనా అటువంటి cases ఉన్నట్లయితే dishonest officer ను encourage చేసినట్లుగాని, honest officer ను usual course లో తప్ప special గా transfer చేసినట్లు ఉంటే—నాదృష్టికి తెస్తే తప్పకుండా విచారించి న్యాయం జరిపేటందుకు ప్రయత్నం చేస్తాము. Pilot scheme మంచిదే కాని జయప్రదం కాదని దాట్లగారు అన్నారు.

శ్రీ తెన్నేటి విశ్వనాధం—ఉద్యోగస్తుడు dishonest గా ఉన్నట్లయితే amended criminal Poceure Code క్రింద prosecute అవుతాడు. అందుచేత చెప్పడం చాలాకష్టం. ఆసెక్షన్ మార్పించినట్లయితే ఏ officer లంచాలు తీసుకుంటున్నారో ప్రజలు చెబుతారు. చెప్పినటువంటి వాళ్ళమీద చాల కేసులు pending గా ఉన్నాయి.

శ్రీ ఎస్. ఆర్ దాట్ల—నేను pilot scheme మంచిది కాదనిచెప్పలేదు. అది ఆచరణలో ఇప్పుడు ఉన్న పరిస్థితిలో objective conditions దానికి అనుకూలంగాలేవు అందుచేత time పాడవుతుందని చెప్పాను.

శ్రీ ఎం. ఆర్. అప్పారావు—అదేచెప్పారు. విశ్వనాధంగారుపదో చెప్పారు. లంచం యిచ్చి, తరువాత తీసుకున్నారని వాళ్ళనే పట్టిస్తే ఎలా? న్యాయంగా ఉంటుందా? ఇవ్వడముద్వారా encourage చేయకూడదు. తీసుకోవడము encourage చేయకూడదు,

శ్రీ తెన్నేటి విశ్వనాధం—కొన్నాళ్ళక్రిందట Criminal Procedure code ను amend చేశారు గవర్నమెంటు ఉద్యోగస్థులు లంచం పుచ్చుకొన్నారు అనేటట్లయితే అదే ఒక offence.

శ్రీ ఎమ్. ఆర్. అప్పారావు—Law నాకంటె విశ్వనాధంగారికి బాగా తెలుసు ఆ సంగతి వారే ఆలోచించవలసి ఉంటుంది. దాట్లగారు 27.8 percentage of land area, 36 percentage of the population మాత్రమే prohibitionలో ఉన్నది అన్నారు. అంటే ఎక్కువ భూభాగంలోకాని, ఎక్కువ population లో గాని prohibit on లేదు. అది నిజమే అయివుండవచ్చు. PThird lan లో All India Prohibition Committee కి దేశం అంతా మద్యపాన నిషేధ పథకాన్ని ప్రవేశ పెట్టాలనే ఉద్దేశ్యం ఉన్నది. అది ఏమి అవుతుందో U. P. లో కొద్దిగా prohibition ఉన్నది. ఢిల్లీలో లేదని అన్నారు ఏమైనప్పటికి మనం మార్గదర్శకంగా ఉండాలి కాబట్టి అది చేస్తున్నాము. 1931-32లో సామర్లకోట factory లో, నేను చూసి నప్పుడు కాటిబెల్లంలోనుంచి పంచదార చేస్తూవుండేవారు కాలకాగుండేది. ఇప్పుడు ఆ మాదరిగా చేయవీవరంలేదు. వెంకటయ్యగారితో మాట్లాడితే

"అది cost ఎక్కువగా అవుతుంది Sugar cane లో నుంచి చేసిన sugar తో అది compete చేయలేదు. అట్లాచేయడం అనవసరం Sugar cane factory లో వేసినప్పుడు అందులో juice వస్తుందిగదా. ఆ juice బదులు నీరాను తయారు చేసి నీరానుంచి చక్కెర చేయవచ్చు నీరాను ఒకచోట collect చేసి, ఆనీరానంతను factory లో వేస్తే, పంచదార రసంకంటె నీరాలో ఎక్కువ percentage of Sugar ఉన్నదని చెప్పినట్లు నాకు definite గా గుర్తు ఉన్నది

(శ్రీ) ఎస్. ఆర్. దాట్ల—తీపిపాళ్ళ తేడావల్ల bye-product ఏదో ఒక రూపంలో ఉపయోగించుకోక పోయినట్లయితే మనం Success కాలేము ఉపయోగించుకుంటే మామూలు పంచదారకన్న ఎక్కువలాభం సంపాదించగలమనేదే నాpoint

(శ్రీ) యం ఆర్. అప్పారావు—అవును. దీనితో నేను ఏకీభవిస్తాను. 50 వేల పుట్లవరకు వుత్పత్తి చేసేవారు, యిప్పుడు తగ్గిపోయింది. అది నిజమే ఎందుకంటే-బెల్లానికికూడా మార్కెట్ లేదు దక్షిణ దేశంలో ఎవరో ఒకరు, యిద్దరుతప్ప తాటిబెల్లాన్ని కొనేవారు లేరు.

(శ్రీ) యస్. ఆర్. దాట్ల—అదికూడా దూడలకు కొంటున్నారు.

(శ్రీ) యం ఆర్ అప్పారావు—అవును, నేను చాలా విషయాలు చెప్పాను. మిత్రులంతా యీచర్చలో పాల్గొన్నారు Prohibition అవసరమని, మంచిదనికూడా చెప్పారు. దానిని ఎలా ఆచరణలో పెట్టాలి, అనే విషయంలో తప్ప పాలసీకి సంబంధించి ఎవరికీ భేదాభిప్రాయంలేదు. ఇందులో నమ్మకమున్న ఆఫీసర్సును నియమించమన్నారు నాన్-అఫిషియల్‌గా స్టేట్ అడ్వయిజరీ కమిటీ నొకదానిని కొత్త పంథాలలో ఏర్పాటు చేశాము ఈ డిమాండును ఆమోదించవలసిందిగా సభవారిని కోరుతున్నాను.

(శ్రీ) యం సుబ్బారెడ్డి—మంత్రిగారు ఒక విషయానికి జవాబు చెప్పాలి రాష్ట్రంలో ఒక వైపున ఏమిచేసినప్పటికి నేరం కావడంలేదు, ఆ సరిహద్దుదాటి వెడితే అదే పెద్ద నేరంగా పరిగణింపబడుతున్నది. దీనినిగూర్చి మంత్రిగారేమి చెబుతారు?

(శ్రీ) యం ఆర్. అప్పారావు—జహుశా దీనిని తెలంగాణా ప్రాంతంలో కూడా దీనిని అమలు చేయమని వారి అభిప్రాయమనుకుంటాను. దీనినిగురించి కూడా ఆలోచన జరుగుతున్నదని మనవిజేస్తున్నాను.

DEMAND No. II - EXCISE DEPARTMENT

Rs. 1,07,09,000

Mr. Deputy Speaker —The question is:

To reduce the allotment of Rs. 1,07,09,000 for Excise Department by Re. 1

To disapprove the present policy of Excise and Prohibition.

The cut motion was negatived.

Mr. Deputy Speaker.—The question is:

To reduce the allotment of Rs 1,07,09,000 for Excise Department by Re. 1

To disapprove of the Government Policy.

The cut motion was negatived.

Mr. Deputy Speaker —The question is:

To reduce the allotment of Rs. 1,07,09,000 for Excise Department by Re. 1

To censure the Government's Prohibition Policy.

The cut motion was negatived

Mr. Deputy Speaker:—The question is:

To reduce the allotment of Rs 1,07,09,000 for Excise Department by Rs. 100

1. ఆంధ్రప్రాంతంలో మద్యనిషేధం ఆచరణలో విఫలతకెంచెనప్పటికి చివరికి నష్టదాయకంగా పరిణమించినప్పటికి మద్యనిషేధ చట్టాన్ని ఎత్తివేయక పోవటంగురించి చర్చించుటకుగాను.

2. తెలంగాణా ప్రాంతంలో మద్యనిషేధచట్టం విస్తరింపజేసి, లక్షలాది గీత కార్మికుల నిరుద్యోగుల చేయటమేగాకుండా ప్రజలపై అధిక పన్నుల భారం మోప ప్రయత్నిస్తున్న ప్రభుత్వ విధానాన్ని చర్చించుటకుగాను.

The cut motion was negatived.

Mr. Deputy Speaker—The question is:

To reduce the allotment of Rs. 1,07,09,000 for Excise Department by Rs.

1. ఆంధ్రప్రాంతంలో కావాలన్నచోట నీరా సహకార సంఘాలు నెలకొల్పక పోవటం గురించి చర్చించుటకుగాను.

2. తెలంగాణా ప్రాంతంలో గీత పారిశ్రామిక సహకార సంఘాలు గ్రామ గ్రామాన నెలకొల్పుటకు ఏర్పాట్లు చేయని ప్రభుత్వ విధానాన్ని చర్చించుటకుగాను.

The cut motion was negatived.

Mr. Deputy Speaker —The question is:

To reduce the allotment of Rs. 1,07,09,000 for Excise Department by Rs. 100

1. ఆంధ్రప్రాంతంలో నీరా సహకార సొసైటీలు, తెలంగాణా ప్రాంతంలో గీత పారిశ్రామిక సహకార సంఘాలుగా గ్రామ గ్రామాన నెలకొల్పుటలో జాప్యం చేస్తున్నందుకు చర్చించుటకుగాను.

2. తెలంగాణా ప్రాంతంలోవున్న పెద్ద గ్రూపులనుండి గ్రామాల విడదీసి గ్రామస్థాయిలో గీత పారిశ్రామిక సహకార సంఘాలు పెట్టుటకు సిద్ధపడని ప్రభుత్వ విధానాన్ని చర్చించుటకుగాను.

The cut motion was negatived.

Mr Deputy Speaker:—The question is:

To reduce the allotment of Rs 1,07,09,000 for Excise Department by Rs.

1. తెలంగాణా ప్రాంతంలో ఎక్సైజు ఎరియర్స్ పేర బీద గీత కార్మిక కుటుంబాల ఆస్తుల వేలం వేస్తూవున్న ప్రభుత్వ విధానమును చర్చించుటకుగాను.

2. తెలంగాణా ప్రాంతంలో సహకార గీత పారిశ్రామిక సంఘాల నెలకొల్పుటలో చూపుతువున్న జాప్యం గురించి చర్చించుటకుగాను.

3. గీత పారిశ్రామిక సహకార సంఘాల నిర్మాణం ఇష్టంలేని భూస్వాములు చెట్ల రిజర్వేషను అధికారాన్ని దుర్వినియోగపరుస్తున్నప్పటికి రిజర్వేషను హక్కును రద్దుపరచకపోవటం గురించి చర్చించుటకుగాను.

The cut motion was negatived.

Mr. Deputy Speaker.—The question is·

To reduce the allotment of Rs. 1,07.09,000 for Excise Department by Rs. 100

ఎ. ఆంధ్రప్రాంతంలో మద్యనిషేధం సంపూర్ణంగా అపజయమొందినప్పటికి నిషేధాన్ని ఎత్తి వేయకపోవటం గురించి చర్చించుటకుగాను.

బి. అపజయమొందిన మద్యనిషేధాన్ని తెలంగాణ ప్రాంతంలో విస్తరింప జేయాలన్న ప్రభుత్వ తప్పుడు ప్రయత్నాన్ని చర్చించుటకుగాను

సి. మద్యనిషేధ చట్ట ప్రయోగం ద్వారా 15 కోట్ల రూపాయల ఆదాయాన్ని ఆంధ్రప్రాంతంలో కోల్పోయి అదనపు పన్నుల వేయ ప్రయత్నిస్తున్న ప్రభుత్వ విధానమును చర్చించుటకుగాను.

The cut motion was negatived.

Mr. Deputy Speaker —The question is:
To reduce the allotment of Rs 1,07,09,000 for Excise Department by Rs. 100

1. తెలంగాణాలో మద్యపానం అబ్కారి—మంత్రాజు పద్ధతి రద్దు గావించి గీత కార్మికులకు సహకార సంఘాలకు అన్ని గ్రామాదులు యిచ్చే యేర్పాట్లు గావించనందులకు చర్చించుటకుగాను.

2. ఆంధ్రప్రాంతములో నిషేధం రద్దుగావించి గీత కార్మికులకు పని కల్పించనందులకు చర్చించుటకుగాను.

The cut motion was negatived.

Mr. Deputy Speaker —The question is:

"That the Government be granted a sum not exceeding Rs. 1,07,09,000 under Demand No II-*Excise Department*"

The motion was adopted and the Grant made.

DEMAND No. XXVI-LABOUR & EMPLOYMENT Rs. 35,80,800

The Minister for Labour & Transport (Sri B. V Gurumurthy):- Sri, I beg to move.

"That the Government be granted a sum not exceeding Rs. 35,80,000, under Demand No. XXVI-*Labour & Employment*"

Mr. Deputy Speaker —Motion moved.

శ్రీ బి. వి. గురుమూర్తి:-అధ్యక్షా, కార్మిక శాఖకు సంబంధించిన పద్దును శాసన సభకు సమర్పించే సందర్భంలో ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక విధానాలను, సాధించిన పనులను, భవిష్యత్ కార్య క్రమాలను గురించి మనవి జేస్తాను. ప్రభుత్వం యొక్క విధానంలోని ప్రధానమైన రెండు లక్ష్యాలను గూర్చి మొదట మనవి జేస్తాను

ఒకటి-పారిశ్రామిక రంగంలో శాంతి, సామరస్యం నెలకొల్పడం;

రెండు-కార్మిక న్యాయం చేకూర్చడం. ఇందుకు కార్మికులు ట్రేడ్ యూనియన్లలో, యితర కార్మిక సంఘాలలో సభ్యులుగా చేరాలి. ట్రేడ్ యూనియన్స్ చాలా కట్టుదిట్టంగా, పటిష్టంగా పనిచేయాలి, ట్రేడ్ యూనియన్ ఉద్యమం అభివృద్ధి చెందాలి. అందుకుగాను అన్ని విధాలైన ప్రోత్సాహం, సహాయం యివ్వాలనే వుద్దేశం ప్రభుత్వానికి వుంది. అయితే సామాన్యంగా ట్రేడ్ యూనియన్స్ అంత బలీయంగా వుండక పోవడంచేత, ఆర్థిక స్థోమత బాగుగా కలిగిన యజమానులు అప్పు డప్పుడు అవార్డులను, లేక తీర్పులను, ఒప్పందాలను మన్నించకుండా అనవసరంగా వ్యవహార కాండను పెంచడానికి ప్రయత్నిస్తారు. ఇటువంటి పరిస్థితులలో కార్మిక రంగంలో ఒక విధమైన అశాంతి ప్రబలుతుంది. ఒక చోట గనుక అశాంతి ప్రబలిందంటే అది దానికే పరిమితం కాదు. మొత్తం పారిశ్రామిక రంగమంతటా వ్యాపిస్తుంది. ఇటువంటి పరిస్థితులును ప్రభుత్వం ఎప్పుడూ సహించదు. ఏవిధంగా నయినా సరే వుత్పత్తి మాత్రం దెబ్బతినకుండా వుండాలి. ఎంత తగాదాలు వచ్చినప్పటికి వాటిని పరస్పర సద్భావాల సంప్రదింపులతో పరిష్కరించుకోవాలి. ఏ చిన్న కారణంతోనో ప్రతిసారి లిటిగేషన్‌కు దారితీస్తే, బలహీనమైన వారికి ఏవిధంగా సహాయపడాలనే విషయం ప్రభుత్వం ఆలోచిస్తున్నది. పారిశ్రామిక రంగంలో పారిశ్రామికులేమి, కార్మికులేమి పరస్పర సంప్రదింపులతో దైవందినంవచ్చే యిబ్బందులను, వేదీలను, అప్పటి కప్పుడు పరిష్కరించుకోవడం మంచిదని ప్రభుత్వం భావిస్తున్నది. ఎప్పుడయితే ఆవిధంగా అవి పరిష్కారంకావో, అప్పుడు ఇండస్ట్రియల్ డిస్ప్యూట్ యాక్టును అమలరించి ప్రభుత్వం ఏయంత్రాంగాన్ని ఏర్పాటుచేసిందో దానిని వినియోగించడ మవుతుంది. మొట్ట మొదట సంప్రదింపులు ఫలించకపోతే అది

conciliation కు అప్పగించబడుతుంది. అప్పుడు labour officer తన పలుకుబడిని, శక్తినంతా వుపయోగించి సఖ్యతను పెంపొందించడానికి ప్రయత్నిస్తాడు. లేక యిద్దరూకలిసి ఒ రినికోరుకుంటే వారి తీర్పును మన్నించడానికి కూడా అవకాశం వుంది అదికూడా కాకపోతే adjudication కు refer చేయబడుతుంది. దానిని పైర్మఫేసీ కేసుగా ప్రభుత్వం భావిస్తే లేబర్ కోర్టుక, ట్రైబ్యునల్ కు refer చేయడం జరుగుతుంది. వారి తీర్పును ఒప్పుకోవలసి వుంటుంది ఈ సంవత్సరం అటువంటివి ఏడు అవార్డ్సు యివ్వబడ్డాయి. 130 కేసులలో conciliaton పల ప్రదమైనది. 88 కేసులు adjudication కు refer చేయబడినవి. ఆయా తీర్పులను అమలు జరిపేందుకు ఒక 'కోడ్' వుంది. యజమానులు, కార్మికులు పరస్పరం ఎదుటివారియొక్క బాధ్యతలు, హక్కులుగుర్తించాలి. సంప్రదింపులయిన తరువాత ఒప్పుకున్న విషయాలను మనస్ఫూర్తిగా అమలు జరపడానికి ప్రయత్నించాలి. All India labour conference లో యీcode of discipline ఒప్పుకోబడింది. ఇది అందరు ఒప్పుకున్నటువంటిది I.N T C. హిందూ మజ్దూర్, యితర కాంగ్రెస్ ప్రతినిధులు అందరు కలిసి ఒప్పుకున్న code యిది. యజమానుల కార్మిక సంఘాలు వున్నాయి కలెక్టివ్ బార్గైయినింగ్ తో తమ గ్రీవెన్సెస్‌ను, డిమాండ్లును చెప్పుకోడానికి యంత్రాంగం వున్నది. ఇది సక్రమమైన పద్ధతిలో వుండడానికి, అందరూ కలిసి అవార్డులు ఇంప్లిమెంటు చేయడానికి కోడ్ ఆఫ్ డిసిప్లిన్ ఏర్పడ్డది. అందులో యిమిడివున్న సూత్రాలను వారు అంగీకరించారు కాబట్టి సత్వరంగా ఆ తీర్పులనుకూడ ఒప్పుకొనే నైతిక బాధ్యత కూడ వారికికలదు.

(Mr Speaker in the Chair)

ఆ బాధ్యత నిర్వహించడానికి ఒక చిన్న యంత్రాంగంకూడ వేయబడ్డది. అది స్టేట్ ఇవాల్యుయేషన్ అండ్ ఇంప్లిమెంటేషన్ కమిటి. అటువంటివి రెండు సంఘాలు రాష్ట్రస్థాయిలో పనిచేస్తున్నాయి ఒకటి ప్రైవేటు సెక్టారుకు చెందినది, మరొకటి పబ్లిక్ సెక్టారుకు సంబంధించినది. డిప్యూటీ కమిషనరు హోదాగల ఒక అధికారి ఆ కార్యక్రమాలు నిర్వహిస్తూంటారు. ప్రయివేటు సెక్టారుకు చెందిన కమిటీ యజమానులకు, కార్మికులకూ మధ్య ఒప్పందాలు, ఒడంబడికలు చేసుకోడానికి సలహాలు యిస్తుంటారు ఇతర విషయాలలోకూడ ప్రయివేటు రంగానికి సలహాలు యిస్తుంటారు. ప్రభుత్వ రంగానికి సంబంధించి ప్రభుత్వం తరఫునుంచి వుండే సభ్యులు వుంటారు డెప్యూటీ కమిషనరుగారే సెక్రటరీగా వుండి వ్యవహరిస్తారు. స్థానిక కమిటీలు ఒకటి విశాఖపట్టణంలోను, మరొకటి గుంటూరులోను వేయబడ్డాయి. అవికూడ సక్రమంగా పనిచేస్తున్నాయని మనవి చేస్తున్నాను. స్టేటు ఇవాల్యుయేషన్ అండ్ ఇంప్లిమెంటేషన్ కమిటీకి కొన్ని బాధ్యతలు వున్నాయి. కోడ్ ఆఫ్ డిసిప్లిన్‌లోని సూత్రాలకు, తీర్పులలో నిర్వచింపబడినవాటికి ఫాలో ఆఫ్ యాక్షన్ తీసుకోడానికి కావలసిన ఉత్తరవు లివ్వబడ్డాయి. రిజిస్ట్రేషను విషయంలో ఇవాల్యుయేషన్ ఆఫీసర్ శ్రద్ధ తీసుకొని యూనియనును ఏ పరతులపై రిజిష్టరు చేయాలో అట్లా చేస్తారు ఇంప్లిమెం

సెషన్‌లోకి రానివాటినన్నిటిని తీసుకొని వెంటనే అమలు చేయడానికి ఆ అధికారి ప్రయత్నిస్తుంటాడు. ఈ ఒప్పందాలవల్ల యీ సంవత్సరం చాల సత్ఫలితాలు కలిగాయని మనవిచేస్తున్నాను. వందమందికి ఎక్కువగావున్న కార్మికారాల్లో వర్క్స్ కమిటీ ఏర్పాటుచేయాలనే నిబంధనవున్నది. దీనినిగురించి 1104ఫ్యాక్టరీలలో వర్క్స్ కమిటీలు పనిచేస్తున్నవి అందులో కార్మికులనుంచి యజమానులనుంచి ప్రతినిధులువుండి రోజువారీగా వచ్చే సమస్యలను తీర్చడానికి పూనుకుంటారు. వేతనాలబోర్డు శిఫార్సులు కూడ అమలుచేయడానికి ప్రయత్నాలు జరిగాయి. అనేక పరిశ్రమలకు సంబంధించిన వేజ్‌బోర్డులు చేసిన శిఫార్సులను అమలు చేయడంలో డిపార్టుమెంటువారు విజయవంతమైనారు షుగర్ ఇండస్ట్రీస్‌లో, టెక్స్‌టైల్స్‌లో మొట్టమొదటిసారిగా అమలుజరుపబడ్డాయి. సిమెంటు ఇండస్ట్రీకి కూడ వర్తించబడ్డది ఒకటి రెండు ఫ్యాక్టరీలలో తప్ప మిగతా వారందరూకూడ వేజ్‌బోర్డులు చసిన శిఫార్సులను ఆచరణలో పెడుతున్నారు. ఇది రికమెండెటరీ బాడి కనుక లీగల్ పెలిడిటి లేదు అయినప్పటికీ నైతిక బలంతో కూడుకున్న వేజ్‌బోర్డుల శిఫార్సులను చాలవరకు అమలులోపెట్టడం జరిగిందని మనవిచేస్తున్నాను ప్రయివేటు రంగంలో ఒక యంత్రాంగమును నియమించాలనే ఉద్దేశంతో ఒక పారిశ్రామిక సంబంధాల సంస్థాన్ని వేయడానికి రూల్సు ఫ్రేమ్ చేయబడ్డాయి ఆ కమిటీ నియామకం కూడ జరుగవలసిన సమయంలో కొన్ని యిబ్బందులు రావడంవల్ల యింకా కాలేదు. అది త్వరలో అవుతుందని మనవి చేస్తున్నాను. ఇట్టిది కేరళలో యిదివరకు ఏర్పాటు చేయబడినది. అదే ఇక్కడ కూడ నియామకం చేయబడ్డది. ప్రభుత్వ రంగంలో యజమానులకు కార్మికులకు మధ్య పరస్పర సంబంధాలు సక్రమంగా వుండడానికి గాను ఒక టు టయర్ నెగోషియేటింగ్ కమిటీ ...ఫ్యాక్టరీ లెవెల్‌లోగాదు... యూనిట్ లెవెల్‌లో పనిచేస్తోంది. ఇంకొకటి స్టేట్ లెవెల్‌లో పని చేస్తోంది. యూనిట్ లెవెల్‌లో ఫ్యాక్టరీ మేనేజరు, కార్మిక ప్రతినిధి, లేబర్ ఆఫీసరు, సైకిపార్టైయిట్ కమిటీ వుండి పరిష్కారాలు చేయడానికి ప్రయత్నం చేస్తుంది. అంతకుమించిన సమస్యలు స్టేట్ లెవెల్‌కు వస్తాయి డిపార్ట్‌మెంటల్ సెక్రటరీ, హెడ్ ఆఫ్ ది డిపార్టుమెంటు, లేబర్ కమిషనర్ వీరు కూర్చుని ప్రయివేటు రంగంలోవలె పబ్లిక్‌రంగంలో కూడ దానికి సంబంధించిన సమస్యలను పరిష్కారం చేయడానికి యీ కమిటీని నియామకం చేయాలనే ఉద్దేశం వున్నది. ఇది డిఫెన్సులో, రైల్వేస్‌లో సక్రమంగా పనిచేస్తోంది. నేను యీ మధ్యన ప్రొడక్టివిటీ కాన్ఫరెన్సును ప్రారంభించిన సందర్భంలో చూచాను. అక్కడ టు టయర్ నెగోషియేటింగ్ కమిటీ సక్రమంగా పని చేస్తోందని చెప్పారు. వేరే డిపార్టుమెంటులలో కూడ యిది మేనిపట్లయితే సవ్యంగా నడుస్తుందనే నమ్మకం డిపార్టుమెంటువారికి కలదు. ఇంగ్లండులో నిట్లి కౌన్సిల్స్ వున్నాయి. జాయింట్ కౌన్సిల్స్ అనేవి హైదరాబాదు, గుంటూరు, విజయవాడ, విశాఖపట్నంవంటి పెద్దపెద్ద మునిసిపాలిటీలలో ప్రవేశపెట్టాలని వున్నది. వాటిలో వచ్చే తగాదాలను పరిష్కరించడానికి ఆలోచన వున్నది.

దీనిని గురించి తొందరలో చర్యలు తీసుకుంటానుని మనవి చేస్తున్నాను. మార్కెట్ పరియాలలో పనిచేసే హామాలీలకు సంబంధించి ఏ చట్టమూలేదు. వారి స్థితిగతులను, కష్టసుఖాలను పరిశీలించి కష్టాలను నివారించడానికి వీలు గలుగజేయాలనే ఉద్దేశంతో ఒక కమిటీ నియమించడం జరిగింది. ఆ కమిటీ తమ శిఫార్సులను ప్రభుత్వానికి యింకా పంపలేదు. అదే విధంగా కాంట్రాక్టు లేబరుకు సంబంధించి ఒక కమిటీని నియమించాలని ప్రభుత్వం అనుకుంటోంది. ఇది ఒక్క ఆంధ్రప్రదేశ్‌గాక దేశం అంతటికీ సంబంధించిన సమస్య. దీనిని పరిష్కరించడం అంత సులభమైన పనికాదు. అయినా వారి కష్టాలు ఏమిటి, ఏవిధంగా ఎక్స్‌ప్లాయిట్ చేయబడుతున్నారు, నివారించడానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకోవాలి అనేవి పరిశీలించి శిఫార్సులు యిస్తే ప్రభుత్వం ప్రయత్నం చేయడం జరుగుతుంది.

కేస్ స్టడీస్ ఇన్ లేబర్-మేనేజిమెంట్ రిలేషన్స్ వున్నది సాధారణంగా యజమానులకు కార్మికులకు మధ్య సామరస్యం వుండడం తక్కువ అయినప్పటికీ పరిశ్రమలలో, పారిశ్రామిక కేంద్రాలలో సవ్యంగా జరుగుతున్నట్లు ప్రభుత్వానికి తెలిసి, ఏయే కారణాలవల్ల వీరిద్దరి మధ్య మంచి సంబంధాలు కుదిరాయనేది తెల్సుకోడానికి ఒక కమిటీని వేసింది. ఐ. ఎల్. టి. డి. చీరాలలో వున్నది. వజీర్ సుల్తాన్ టుబాకో కంపెనీ వున్నది వీటిలో సవ్యంగా జరుగుతున్నది. వీటిలో యజమానులకు కార్మికులకు మధ్య దీర్ఘకాల ఒప్పందాలవల్ల సక్రమంగా జరుగుతున్నదా లేక కోడ్ ఆఫ్ డిసిప్లిన్ ఇద్దరూ అవలంబించడం చేత జరుగుతున్నదా అనేది తెల్సుకోడానికి కేస్ స్టడీ పూర్తిచేసి మిగతా పరిశ్రమలలో బ్రెండు ఏ విధంగా వున్నదో తెల్సుకోడానికి కేస్ స్టడీ కండక్ట్ చేయబడ్డది. ఫ్యాక్టరీలలో పనిచేసేవారికి tramways లోను రోడ్లపైన అనేక ప్రమాదకరమైన పరిశ్రమలలో పనిచేసే కార్మికులకు అప్పుడప్పుడు ప్రాణనష్టమైనా శారీరిక నష్టమైనా కలుగు తూంటుంది ప్రాణనష్టం కలిగినపుడు ఏ విధమైన సహాయం చేయాలి, ఏ విధంగా compensation ఇవ్వాలనేది ఇందులో ఉన్నది. దాని ఫలితంగా వందలాది కార్మికులు ఎవరైతే పనిచేస్తూండగా దెబ్బలు తిన్నారో, ప్రాణాలు కోల్పాయారో, వారికి వారి కుటుంబాలకు అనేక విధాలుగా సహాయ పడే చట్టం ఇది యజమానులవద్దకు వెడితే compensation ఇవ్వకుండా ఉన్నపుడు కోర్టులలో వ్యాజ్యాలువేసి కొట్లాడడానికి వెయ్యిరూపాయిలు బడ్జెటులో కేటాయించబడింది. రు. 50 లకు మించకుండా బీద పార్టీలకు ఇవ్వడానికి ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సంవత్సరంలో 87 యూనియన్లు రిజిస్టర్ అయినాయి కొన్ని రద్దు అయినాయి, పోగా మిగిలిన బ్రేడ్ యూనియన్ల సంఖ్య 686. ఇవి తమయొక్క లెక్కలు ఇతర విషయాలు ఏవైతే అవసరంగా ఉన్నవో రిజిస్ట్రేషన్ ఉండడానికి ఈ సంవత్సరం ఇచ్చిన యూనియన్ల సంఖ్యను నేను మనవి చేసాను Standing orders అనేవి కేంద్ర శాసనం క్రింద ప్రతి ఫ్యాక్టరీలోను అమలులో ఉన్నాయి Minimum service conditions —సర్వీసుకు సంబంధించిన కనీస మరతులు ఇందులో విశదీకరించబడి ఉంటాయి. ఎన్నిగంటలు పనిచేయడం, ఏవేతనాలు ఉండడం, అన్నింటికి

యజమానులకు కార్మికులకు ఉండే కనీస మరతులు ఇందులో విశదీకరించబడి ఉంటాయి దానివల్ల కొంత cumbersome process ఉందని మనవిచేస్తున్నాను. ప్రతి ఫ్యాక్టరీవారు తమ standing orders ను certification కొరకు కమిషనర్ వద్దకు పంపవలసి ఉంటుంది కమిషనర్ చిత్తు standing orders అన్నింటిని చూసి certify చేసిన తరువాత అమలు చేయడానికి వీలుంటుంది. దీనివల్ల చాలా ఆలస్యం జరుగుతుంది. చాలా కష్టం సంభవిస్తుంది. Process cumbersome కాబట్టి కేంద్ర శాసనంబదులు ఈ రాష్ట్రం శాసనాన్ని కటిచేసి దానిని automatic గా apply అయే principle వెంబడే వర్తించే విధంగా ప్రభుత్వం ఆలోచిస్తోంది. ప్రణాళిక పథకాలలో సాంఘిక సంక్షేమం గురించి చాలా ప్రాధాన్యం ఇవ్వబడింది సాంఘిక సంక్షేమం, కార్మిక సంక్షేమం గురించి కేంద్రాలుఎక్కడయితే పారిశ్రామికంగా పట్టణాలు వర్ధిల్లినవో అక్కడ నియమించాలని ఆదర్శంగా ఉన్నది. దానికి కావలిసిన డబ్బు కేటాయించబడింది. ఇప్పుడు హైదరాబాదులోను మిగతా పారిశ్రామిక కేంద్రాలలోను ఇవికొన్ని పనిచేస్తున్నాయి రెండవపంచవర్ష ప్రణాళిక పూర్తికాకముందే 10 పారిశ్రామిక కేంద్రాలు పనిచేస్తున్నాయి ఇప్పుడుమూడవ పంచవర్షప్రణాళిక పూర్తిఅయే సరికి ఇంకొక 14 పూర్తిఅయే అవకాశం ఉన్నది. అయితే ఈ కేంద్రాలలో పిల్లలకు కావలసిన ఊయెలలు, స్త్రీలసంక్షేమ విషయాలు ప్రబోధనచేయబడతాయి, ఇంటా బైటా ఆడే (Indoor and outdoor) games, చదువు వచ్చిన వారికై రీడింగ్ రూమ్సు, చదువురానివారికి adult education—వయోజన విద్యాబోధన classes వేయబడినవి. Labour news statistics సంబంధించినంతవరకు ఈ రాష్ట్రంలో ఏ శాసనాలు వర్తింప చేయబడ్డాయి, ఏ తీర్పులు చేయబడ్డాయి. ఈ సంవత్సరం ఏ ఒప్పందాలు చేయబడ్డాయి—వీటిని గురించి సమగ్రమైన సమీక్ష ప్రతివెంలో ఆంధ్రప్రదేశ్ లేబర్ బుల్లిటన్‌లో వివరించబడుతుంది. అది కార్మికులకు, యజమానులకు, ప్రభుత్వానికి అందరికి అందుబాటులో ఉంటుంది. లేబర్ డిపార్టుమెంటులో ప్రభుత్వ కార్యకలాపాలు ఏమి జరుగుతున్నాయో వివరంగా విపులంగా విశదీకరించబడి ఉన్నవి. ఏవిధంగా రాష్ట్ర స్థాయిలో Indian Labour Conference వ్యవహరిస్తుందో అదేవిధంగా రాష్ట్ర స్థాయిలో State Labour Advisory Board అనేది ఒకటి నియమించబడింది. అందులో కార్మిక ప్రతినిధులు యజమానుల ప్రతినిధులు ప్రభుత్వ ప్రతినిధులు అందరు కలిసి ప్రభుత్వం అవలంబించబోవు విధానాలు ఏ సూత్రాలను బట్టి రూపొందించుకోవాలో అందుకు కావలసిన సలహాలు, రికమెండేషన్లు తరుచుగా ఇస్తారు. అవి చాలా comprehensive గా సమగ్రంగా ఉంటవి. Wage Board కు సంబంధించిన విషయాలు చెబుతారు. కార్మిక క్షేత్రానికి సంబంధించి వారు చెప్పే సలహాలన్నీ అందులో తీసుకోబడతవి. ప్రభుత్వం తమ విధానాన్ని సూచించినపుడు కాని మార్చినపుడు కాని క్రొత్తగా కార్యాచరణ చేసినపుడు వారు ఇచ్చిన సలహాలను చాలావరకు పాటించడం, మన్నించడం జరుగుతుంది. పారిశ్రామిక ప్రమాదాలు ఉద్యోగానికి సంబంధించిన ప్రమాదాలు అప్పుడప్పుడు ఫ్యాక్టరీలలో జరుగు

తూంటాయి. వాటిని నివారించుటకుగాను ఫాక్టరీలలో పనిచేసే కార్మికులు మంచి పరిస్థితులలో పరిశుభ్రమైన వాతావరణంలో వని చేస్తూండాలి వారికి కావలసిన సంక్షేమ విషయాలు అందులో సనుకూర్చబడాలని ఉద్దేశం. legislation కు సంబంధించినది పీలై నంతవరకు ఎంత వెలుతురు ఉండాలి, machines ఏవిధంగా instal చేయబడాలి, lay out చక్కగా ఉందా, నీటి వసతులున్నాయా లేదా, hours of work—పనిచేసే గంటలు సక్రమంగా పాటించ బడుతున్నవా లేదా చూచి లోటు పాట్లు వుంటే సరిదిద్దడానికి administer చేసే డిపార్టుమెంటు ఫాక్టరీ డిపార్టుమెంటు అని మనవిచేసుకుంటున్నాను. ఈ డిపార్టు మెంటు safety గురించి అనేక పరిశ్రమలలో పోటీలు జరుపుతున్నారు. వాటివల్ల కార్మికులకు యజమానులకు ప్రమాదం వాటిల్లకుండా competition పెడితే సాధ్యమైనంతవరకు accidents కాకుండా నివారించడానికి పోటీలు ఉద్దేశించ బడ్డవి. కనీస వేతనాలచట్టం ఇక్కడ అమలుపరుచబడ్డది. దానిక్రింద వేసిన wage committees తమతమ సిఫార్సులు చేసారు కనీస వేతనాలకు సంబంధించిన ఈ చట్టం వెనుక నాలుగు ప్రధాన ఉద్దేశాలు కలవు To stop sweating—పీలై నంతవరకు శ్రమను తగ్గించడం, అంటే పనికి తగినంత వేతనం ఉందా, లేదా అనేది ఒకటి. అవసరానికి తగిన వేతనం దొరకుతున్నదా, లేదా అనేది ఒకటి. వారు పరిశుభ్రమైన పరిస్థితులలో పనిచేస్తున్నారా, లేదా అనేది ఒక అంశము వారికి hours of work ఎక్కువ పనిచేస్తే తక్కువ డబ్బు ఇవ్వబడుతోందా అనేది ఒకటి. మానేజిమెంటులో పనిచేసేవారికి ఎంతవరకు trade unions లేవో, చాలా బలహీనంగా ఉన్నారో, వారికి ఒక విధమైన security కల్పించ జేస్తోంది. Industrial relations లో పారిశ్రామిక రంగంలో ఒకవిధమైన శాంతి నెలకొల్ప డానికి వియమించబడింది. ఈ వాలుగు ఉద్దేశాలతోను కూడిన minimum wages Act ఇంతవరకు కొన్ని రంగాలలో పని చేసినది. దానికి సంబంధించి ఎన్నో కార్ఖానాలు, rice mills, పొగాకు పరిశ్రమ, నూనె వగైరాలు అందులో చేర్చ బడ్డాయి. ఇపుడు minimum wages ఆ రంగాలలో వర్తింపు చేయడం జరిగింది. షెడ్యూల్సులో వేను చదివినవి పోగా ఇంకా మూడు సంస్థల తాలూకు ఉద్యోగాలు కూడా చేర్చబడ్డాయి. (1) సినీమాధియోటర్సు (2) ఫర్నీచరు హౌసెస్ (3) హోటల్సు, ఆఖరు రెండు అనగా ఫర్నీచరు హౌసెస్, హోటల్లకు సంబంధించి నంతవరకు కమిటీల నియామకం జరిగింది వారు తమ సిఫార్సులను కూడా జవరలుగా వర్తింపచేయడానికి కావలసిన నోటిఫికేషను జరిగింది. సినీమా వరకు వారు కొన్ని సిఫార్సులను చేసినారు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నవి. అతి త్వరలో అది కూడా ఆచరణలోకి వస్తుందని మనవి చేస్తున్నాను ఇవి పోగా యింకా కొన్ని ఉద్యోగాలను చేర్చడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నది. ఉప్పు గోడౌన్లు, లితో ప్రింటింగు ప్రెస్‌లు, మిగతా ప్రెస్‌లు, మెటల్ ఫౌండరీస్, ఆటోమొబైల్ ఇంజనీరింగు వర్కుషాపు వీటిని యీ కేటిగరీలోకి కలపాలనీ యీ పరిశ్రమల్లో పని చేసేవారికి కనీస వేతనాలు వర్తింప చేయాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నది. షాప్స్ అండ్ ఎష్టాబ్లిష్మెంట్సు రెగ్యులేషను గురించి నేను యిది వరకే ఒకసారి మనవి చేశాము. మళ్లా అదే చెప్పవలసివస్తుంది. ఇంతవరకు

ఆంధ్రప్రాంతంలో ఒక చట్టం ఉంది. తెలంగాణాలో ఒక చట్టం ఉంది. రెండింటినీ సమగ్రంగా పరిశీలన చేసి, సమన్వయ శాసనాన్ని తొందరగా ప్రవేశ పెట్టాలని అనుకుంటున్నాము. ప్రభుత్వంయొక్క జూరిస్డిక్షన్ చిన్న దుకాణాలకు నలుగురు అయిదుగురు పనిచేసే దుకాణాల వరకు వ్యాప్తం అవుతుంది. చాలవరకు unorganized గా ఉన్న దుకాణాలలో పనిచేసే గుమాస్తాలకు కావలసిన సౌకర్యాలు దీనివల్ల లభిస్తున్నాయి Motor Transport Workers Act క్రింద running staff ను కూడా కలుపుకొని మోటారు ఇండస్ట్రీలో పని చేస్తున్నవారికి కావలసిన first aid, leave సౌకర్యాలు యింకా యితర రంగాలలో ఉండే కార్మికులకు ఏ సౌకర్యములు ఉన్నాయో అవన్నీ వీరికి కూడా ఉండేట్లు ఆ ఆక్టులో ఉద్దేశించబడినది ఈ మధ్యనే ఫిబ్రవరి మొదటి తేదీనుంచి అమలు జరుపబడుతున్నది. అదే విధముగా Maternity Benefits Act చేయబడినది. వేరు వేరుగా ఉండే చట్టాలను సమన్వయ పరచి ఒక చట్టం క్రింద వ్యవహరించబడుతోంది. ప్రసూతి శలవు సౌకర్యం పూర్వం ఏడు వారాలనుంచి యిప్పుడు 11 వారాలు లభిస్తున్నాయి. అదేవిధముగా నగదు యిచ్చే విషయాలలో పిల్లలు 16 వెలల వారయే వరకు వారు నియమించిన గంటలు పైముకంచె అదనంగా పోయి పిల్లలను చూసుకొనడానికి వీర్పాటు ఉన్నాయి. దీనివల్ల చాలా స్త్రీ కార్మికులకు లాభం కలిగిందని మనవిచేస్తున్నాను అయితే కొంత నష్టం కూడా కలిగిందమకుంటాను ఇదివరకు సులభంగా స్త్రీ కార్మికులను తమతమ ఇండస్ట్రీలలో పెట్టుకునేవారు యీ సౌకర్యం యిచ్చే భయం వెట్టినందువల్ల ఆపివేశారు. దీనివల్ల కొంత న్యాయం చేకూరినా ఉద్యోగరీత్యా స్త్రీ కార్మికులకు కొంత నష్టం కూడా కలిగిందని మనవిచేస్తున్నాను. నేషనల్ ఎంప్లాయిమెంటు సర్వీసుకి సంబంధించి నంతవరకు కేంద్ర ప్రభుత్వంయొక్క సహకారంవల్లనే నిర్వహింపబడుతోంది. దానికి సంబంధించిన పాలసీ, కార్యక్రమాలు, సర్వీసెస్ కోఆర్డినేటు చేసి సమన్వయ పరచే పనులు, యివన్నీ కేంద్రప్రభుత్వమే చేస్తోంది. వారు రాష్ట్ర ప్రభుత్వానికి సూచించగా వాటిని అమలు పరచడమే యీ రాష్ట్రంయొక్క కర్తవ్యముగా ఉంటుంది అయితే 60% కేంద్రప్రభుత్వం భరిస్తుంది రాష్ట్ర ప్రభుత్వము మాత్రం 40% భరిస్తుంది. దీనిగురించి Employment Exchanges పనిచేస్తున్నాయి. ఉద్యోగం కోరినవారి పేర్లను రిజిస్టరు చేయడం, placements ఎక్కడైనా ఉంటే సీనియారిటీనిబట్టి పరిశీలన చేయడం జరుగుతున్నది. అంతేకాదు. Compulsory notification of vacancies కి ఒక చట్టం ఉంది. దానిని అనుసరించి తప్పనిసరిగా vacancies ని మాత్రం తెలియపరచేటందుకు వారిపైన ఒత్తిడి తీసుకొనిరావడానికి వీలుంది. అవన్నీ వచ్చినతరువాత మాచించడం మాత్రం జరుగుతుంది. యూనివర్సిటీకిగాని పబ్లిక్ సర్వీసు కమీషనుకుగాని వర్తించదు. దాని క్రిందనే vocational guidance కొరకు చిన్న చిన్న యూనిట్లు పని చేస్తూంటాయి. శారీరకంగా మానసికంగా ఏ ఉద్యోగం ఎవరికి అనుకూలమో ఒత్తిచెట్టి సలహాయివ్వడానికి ఉపయోగపడుతుంది. అదే విధముగా విశ్వవిద్యాలయాలలో ఎంప్లాయిమెంటు బ్యూరోలను ఏర్పాటు చేయడం జరిగింది. వాల్తేరులో ఉంది. ఉస్మానియా యూనివర్సిటీలోకూడా ఒకటి ఉండవచ్చు ఏర్పాటు

చేయాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నది ఎంప్లాయిమెంటు మార్కెట్టు సమాచారం, ఎంప్లాయిమెంటు మార్కెట్టుకి సంబంధించినంతవరకు ప్రభుత్వరంగంలో ప్రయివేటు రంగంలో ఇన్ఫర్మేషను తీసుకునిరావడం ఏ ఉద్యోగాల్లో ఖాళీ ఉన్నాయో, ఎక్కువ ఒత్తిడి చేనిపైన ఉన్నదో ఆ సమాచారాన్ని అందుబాటులోఉంచి ప్రైనింగుయిస్తే ఎందులో shortage ఉందో దానిని భర్తీ చేయడానికి వీలుండేటట్లు ఈ సమాచారం సేకరణ చేయబడుతోంది. మూడు నెలలకొకసారి తిరిగి సమాచారం తీసుకుని వస్తుంది ఎక్కడైతే వీలుందో అక్కడ పైలట్ స్కీములు వేయబడ్డాయి. అతి తొందరలోనే వాటి ఫలితాలుకూడా ప్రభుత్వం తెలుసుకొనడానికి వీలుంటుందని మనవిచేస్తున్నాను. సలహాకమిటీలుఉండే రాష్ట్ర స్థాయిలో యజమానులు, కార్మికుల ప్రతినిధులు, ప్రభుత్వ ప్రతినిధులుకలిసి ఏ ఉద్యోగాలలో ఖాళీలుంటవి. ఏ విధానాలు అవలంబిస్తే ఎక్కువ ఉద్యోగాలు యివ్వడానికి వీలుంటుంది అని ఆలోచించవచ్చు Employment Exchanges సమర్థవంతంగా నడవడానికి ఏ చర్యలు తీసుకోవాలనే సలహాలను యీ సంఘములు యివ్వడం జరుగుతుంది. అదికూడా సక్రమంగా పనిచేస్తుందని మనవిచేస్తున్నాను. దాని తరువాత ఉద్యోగుల ప్రభుత్వ భీమాపథకం గురించి నేను కొద్దిగా మనవి చేయాలనుకుంటున్నాను. Employees State Insurance Scheme, Workers Education Scheme, Productivity Centre, ఈ మూడు విషయాలగురించి ఆఖరులో ప్రస్తావించబడినది. ఈ మూడును యీ డిమాండుకు సంబంధించినవికావు. ఈ డిమాండులో వాటి ఖర్చులు కలియనివిషయాలని మనవిచేస్తున్నాను. అయితే దీనివల్ల కార్మికులకు చాల సహాయపడుతున్నది. వారికి వైద్యసౌకర్యం కలుగుతోంది, వారి కుటుంబాలకు ఎంతో మేలు కలుగుతోంది, 20 లక్షల ఆసుపత్రికి సనత్‌నగర్‌లో ముఖ్యమంత్రిగారు పునాది రాయి వేసినారు, ఆపని పూర్తిఅయినది ఎన్నోవిధాలుగా యీ స్కీము ఉపకరిస్తున్నది. 46 కేంద్రాలు ప్రారంభించబడ్డాయి. భారత ప్రభుత్వం రూపొందించిన యీ పథకాలద్వారా పనివారలకు విద్య గరుపబడుతోంది. పనివారలలో విజ్ఞానాన్ని, ఆత్మవిశ్వాసాన్ని, కర్తవ్యపరాయణత్వాన్ని, sense of responsibility, యివన్నీ వచ్చేటట్లుగా చేయడానికి కార్మికులు నేర్చుకునే విద్యను ఇతర కార్మికులకు చేర్చించేటట్లు విద్యాబోధన జరుగుచున్నది కార్మికులకు వారి ప్రతినిధులువచ్చి విద్యాబోధన గరుపుకొంటున్నారు. ప్రస్తుత ప్రాథమిక కేంద్రాలలో 1116 శిక్షకు హాజరవుతున్నారు. ఉత్పత్తిశక్తి (productivity) గురించి మిత్రులందరికీ తెలిసినదే. Productivity అనే theory యీ మధ్యనే మనదేశంలో వచ్చింది. అయితే productivity అంటే ఏమిటని తెలుసుకోవడానికి వాకు కుతూహలం కలిగి తెలుసుకోవడం జరిగింది. మనకు క్రొత్తయంత్రాలు instal చేయబడలేదు. Rationalization without tears అనే slogan బొంబాయిలో, అహమ్మదాబాదుతో కనబడుతుందిగాని మనకు వర్తించదు. మనకు క్రొత్తపరిశ్రమలు రావడంలేదు. మొదటి పంచవర్ష ప్రణాళికలో, రెండవ పంచవర్ష ప్రణాళికలో కేంద్ర ప్రభుత్వంనుంచి ఎక్కువగా ఇండస్ట్రీలు రాలేదు. ఇప్పుడు అవి వస్తున్నాయి. Heavy Electrical plant, Synthetic

Drugs factory యీ ప్రాంతంలో యిప్పుడే వస్తున్నాయి ఇంతకుపూర్వం మాత్రం లేవు Era of Industrialisation, era of prosperity ఇప్పుడు మన ప్రాంతములో వస్తోంది. అవన్నీ సక్రమముగా పనిచేస్తే వేలాది ప్రజలకు ఉద్యోగాలు దొరుకుతాయి. దానిని అనుసరించి ancill ary industries వృద్ధి చెందుతాయి. దానివల్ల కూడ నిరుద్యోగసమస్య తీరుతుంది అనే ఆశవుంది. అన్ని machines working order లో వుండి, పనివారు అందరు వుంటే capital అంతావుంటే production పెరుగుతుందని ఒక theory వుంది తరువాత measurement study వుంది. నిపుణులు చెప్పిన దానిప్రకారము 40% output పెరిగింది. అది ఎంతవరకు నిజమో చెప్పలేను. మన రాష్ట్రములో industrial safety and Productvity Centre ను స్థాపించడము జరగబోతున్నది. దానికి Labour Department తరపునుంచి ఒక లక్ష రూపాయలు ఇవ్వబడినది. దానికి independent గా Organisation Council అని, Productvity Council అని వున్నవి. అవి పని చేస్తున్నవి. Labour Department ఆధ్వర్యాన నిర్వహించబడాలా లేక వారికి ఇవ్వాలా అని ఆలోచనలో వుంది. Labour Department తరపునుంచి లక్ష రూపాయలు ప్రభుత్వము ఇచ్చినది 60 వేల రూపాయలు యంత్రాలకు సంబంధించి industrialists ఇచ్చారు 40 వేల రూపాయల విలువగల machinery ఇవ్వడానికికూడ వారు ప్రయత్నము చేస్తున్నారు. ఉత్పన్నము అయ్యేశక్తి బాగు అయితే మన ప్రాంతంలో వున్న industries లోనే 40% కాకపోయినా 15% అయినా పెరుగుతుంది అట్లా పెరిగితే దేశానికి సేవ చేసినట్లు చెప్పుకోక తప్పదు. ఇక్కడ Training Centres కూడ వుంటాయి. Machines ఏ విధముగా చేస్తే భద్రత వుంటుందోకూడ demonstrate చేస్తూవుంటారు. చిన్న మొత్తముతో కూడిన ఈ డిమాండు రాష్ట్రములో పనిచేయు కార్మికులకు సంబంధించినది. ఈ శాఖలో కమీషనరునుంచి క్రింద ఉద్యోగస్థులవరకు అందరు చిత్తశుద్ధితో, కార్యపరాయణతతో తమ కార్యాలను నిర్వర్తించుకొంటున్నారు. అందుచేత ఈ డిమాండును మనస్ఫూర్తిగా support చేసి ఆమోదించవలసినదిగా కోరుతూ విరమిస్తున్నాను.

* శ్రీ కె నాగయ్య—అధ్యక్షా, Labour and Employment No. 26 మీద చర్చ ప్రారంభిస్తున్నాను. ఇది చిన్న పద్దు అయినప్పటికి ఆమోదించలేక పోయినందుకు చాల విచారముగా వుంది. ఆంధ్ర ప్రదేశ్ మొత్తముమీద Labour Department ఎంత బాగా, సక్రమముగా పని చేస్తున్నదీ మంత్రిగారు చెప్పారు. దానిలో సత్యము లేదని చెప్పను. కొంతమాత్రం సత్యం వుంది. కొంత సత్యం కాదు. మన రాష్ట్రాన్ని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే పారిశ్రామికముగా చాల వెనుకపడి వుంది. దానినిబట్టి నిరుద్యోగము ఎక్కువగా వున్నట్లు తెలుస్తుంది. మన రాష్ట్రములో కొంతమంది పూర్తి కాలము పనిచేసేవారున్నారు.

12 మాసాలు పూర్తిగా పనిలేక కొన్ని సీజన్లలో మాత్రము పనిచేసే వారున్నారు. వీరంతా నిరుద్యోగముతో బాధపడుతున్నారు. పొగాకు పరిశ్రమలో లక్షల కొలది కార్మికులు పనిచేస్తున్నారు ఒక మాసము పని ఉంటే 3 మాసాలు పని ఉండదు. తక్కిన కాలముఅంతా labour market చాల చవకగా వుంటుంది. Seasonal employment లో వున్నవారు కూడ చాల తక్కువ సంఖ్యలో వున్నారు. అందువల్ల ఇటు ప్రభుత్వము, అటు ప్రైవేటు పరిశ్రమల యజమానులు తక్కువ వేతనాలు ఇస్తున్నారు. వేతనాలు నిర్ణయములో సరియైన విధానము లేకపోవడము గమనించవలసివుంది డిల్లీలో జరిగిన Indian Labour Conference లో కొన్ని నిర్ణయాలు చేశారు మానవుడు బ్రతకాలంటే ఇన్ని వందల కాలరీల వేడి కావాలని నిర్ణయించారు. కుటుంబానికి 3 యూనిట్లు అని లెక్క వేశారు. ఇంటి అద్దె, వెలుతురు, గుడ్డలు లెక్క వెసి కనీసం 3000 కాలరీలు వేడి అవసరమని నిర్ణయము చేశారు. కొంతమంది 2600 కాలరీల కావాలని చెప్పారు. ఇంత అయినా లేకపోతే పనిచేసే పరిస్థితి వుండదని నిర్ణయము చేశారు. అవన్నీ మన రాష్ట్రములో అమలులో పెట్టవలసిన అవసరము వుంది. నెలకు రు. 125 లు వుంటేనేగాని మానవునికి జరిగే పరిస్థితి లేదని A. I. T. U. C. వారు 1930 లో చెప్పారు. I. L T. D వారు నెలకు 2600 కాలరీల వేడి రావడానికి రు. 93 లు వుండాలని అన్నారు. అటువంటి పరిస్థితిలో మన రాష్ట్రములోని కార్మికులకు కనీసము రు. 99 లు అయినా ముట్టే టట్లు చేస్తున్నదా అంటే చేయలేదు, అంతేకాదు, మంత్రిగారు మినిమమ్ వేజెస్ కమిటికి సంబధించి ఒక ప్రతిపాదన తీసుకువచ్చారు కష్టపడి పని చేసే మానవుడు జీవించాలంటే అతనికి కనీసం వేతనం వుండాలని దృష్టిలో పెట్టుకోవాలి. కాని పరిశ్రమలకు పేయింగ్ కెపాసిటి లేదని, జీతాలు ఇచ్చే తాహతు లేదనే నెపంతో మినిమమ్ వేజెస్‌ను చాలా తక్కువ లెవెల్‌లో ఏర్పాటు చేయటం జరిగింది. కరువుభత్యం వుండదు. కరువు భత్యం బేసిక్ వేజ్ కలిపి మొతం అంతా ఇదేనని చెప్పి తక్కువ మొత్తాన్ని చూపటం జరుగుతోంది. ప్రభుత్వమే తక్కువవేతనాలను ఇస్తున్నప్పుడు ఇక ప్రైవేటు యజమానుల సంగతి వేరుగా చెప్పనక్కరలేదు. ఉదాహరణకు చెప్పాలంటే హైవేస్‌లో నెలకు 99రూపాయలు ప్రభుత్వం ఇస్తున్నది. 99 రూపాయలతో బ్రతకటం ఎంత కష్టమో అందరకూ తెలుసు, అందువల్ల సరిపడ వేతనాలు ఫిక్స్ చేయాలి. రోజు రోజుకు మన దేశంలో వస్తువుల ధరలు పెరిగిపోతున్నాయి దానికి అనుగుణ్యంగా వచ్చే రాబడి పెరగటంలేదు. మినిమమ్ వేజెస్ కమిటి చేసిన రికమెండేషన్స్‌ను అమలు పెట్టినట్లు లేదు. గుంటూరులో పొగాకు పరిశ్రమకు సంబధించిన కార్మికులకు మినిమమ్ వేజెస్ నిర్ణయించాలని చాలా కాలం నుండి ఆందోళన చేస్తే చివరకు ఒక ప్రైవేటుకమిటిని వేశారు. వారు కొన్ని నిర్ణయాలు చేయటం జరిగింది. వారు చేసిన రికమండేషన్స్‌ను స్టేట్ ఎడ్వైజరి బోర్డు ఆమోదించింది, ప్రభుత్వం దగ్గరకు వెళ్లింది. కాని అక్కడ వారి సిఫార్సులను ఆమోదించటానికి, అమలు పర్చటానికి ఎలాంటి ప్రయత్నము లేదు. ఆరికమెండేషన్స్‌ను అమలు పరచవలసిందని


The Government of India have enacted the Maternity Benefit Act, 1961, and prior to this Act, the State Government were having two separate Acts—Madras Maternity Benefit Act applicable to Andhra region of Andhra Pradesh and another Hyderabad Maternity Benefit Act which was in force in Telengana area The State Government have brought the Maternity Benefit Act 1961 into force in the whole State of Andhra Pradesh from 1st May 1962 The Act now in force is more comprehensive and confers more liberal benefits on the women workers in factories. The important benefits that are newly introduced in the Act are as follows —

The women workers are now entitled to longer periods of maternity benefit than under the previous Act, namely 11 weeks in place of 7 weeks. In addition to the maternity benefit there is also provision for payment of the same benefit in case of miscarriage The rate of benefit per day in the previous Act was only annas eight Under the present Act it is the average daily rate of earnings of the woman worker or Re. one whichever is higher. In case of illness arising out of pregnancy, delivery or miscarriage, the women workers are also entitled to extra leave upto a period of one month in addition to the ordinary maternity benefit The workers are also entitled to medical bonus of Rs 25 if pre-natal and post-natal care is given by the employer free of charge In addition to the normal rest intervals, women workers are also entitled to nursing breaks during the working hours for nursing the child until the child attains the age of 15 months. The other important provision in the Act is giving powers to the Inspectors to order payment of maternity benefit withheld by the managements and in case of non-payment it can be recovered as arrears of land revenue.

National Employment Service.

The National Employment Service is run by the State Government in collaboration with the Central Government. The Government of India is responsible for formulation of national policies and procedures and co-ordination of the employment service in the country. The state Government is responsible for the execution of policies and programmes, for exercising administrative, financial and functional control of Employment Exchanges in the State. The Government of India bears 60 per cent of the cost and the State Government 40 per cent.

The chief object of the service is to register the employment seekers; to secure from the employers information about the number and types of vacancies; to secure suitable placements for the registrant; to provide suitable candidates for the employers; to collect information about the shortages of skilled personnel in various categories and to arrange for training of persons in the short skills; and to help the youth in proper selection of vocations and career. The department enforces the Compulsory Notification of Vacancies Act, which requires all private managements employing 25 and more and all Government Departments to notify vacancies to the Employment Exchanges. Vacancies to be filled by recruitment through independent organisations like the Public Service Commission, Universities, etc. are not covered by this Act.

EMPLOYMENT EXCHANGES.

At the beginning of the Second Five-Year Plan only 11 districts had Employment Exchanges, and Exchanges were opened in the remaining 9 districts in the Second Plan period.

There has been a steady increase in the number of registrations and placements. The number of registrations rose from 1,74,011 in 1960 to 1,94,837 in 1961 and the placements from 19,332 to 30,35,352.

VOCATIONAL GUIDANCE.

Vocational Guidance Service was introduced in the Second Plan period to assist the employment seekers in the choice of a right career relative to their aptitudes, physical and mental capacities and educational qualification, and also to promote the most effective use of man-power resources and training facilities available Seven Vocational Guidance Units were opened in the Second Plan period and 5 more have been started in the first year of the Third Plan. Units were established at Hyderabad, Visakhapatnam, Vijayawada, Guntur, Warangal, Kurnool and Kakinada in the Second Plan and at Nizamabad, Anantapur, Chittoor, Eluru and Nellore in the first year of the Third Plan

UNIVERSITY EMPLOYMENT BUREAUX

To guide and assist the University students in choosing their future profession, there is a scheme of having University Employment Bureaux One has been started at Waltair in the first year of the Third Five-Year Plan. It is proposed to have another Bureau at Hyderabad attached to the Osmania University during the year 1962-63

EMPLOYMENT MARKET INFORMATION

There is also a scheme of collecting Employment Market Information designed to collect information for employment in the public and private sectors on regular quarterly basis, to study the employment situation based on these reports, and to ascertain the type of personnel in short supply in order that necessary vocational training could be sponsored to meet the shortages, to provide information so collected to school leavers and employment seekers; and to assess the changes in the level of employment and to analyse the reason for the changes. The Employment Market Information Units have been set up in all the districts except Mahbubnagar, Karimnagar Adilabad, and Medak. The above four districts will be covered in 1962-63.

To check the influx of rural people into urban areas and to generate more employment in the rural areas, Government are implementing various schemes with large employment potential on pilot basis in select Blocks. This department has opened National Employment Assistance and Information Bureaux in 9 such pilot project areas. Another 4 are proposed to be set up in 1962-63.

EMPLOYMENT ADVISORY COMMITTEES.

To secure full co-operation from the employers and workers, Employment Advisory Committes have been set up at the State and District level, The District Level Committee has the Collector as the

Chairman and the Employment Officer as Secretary The State Level Committee has the Minister for Labour as Chairman and the Deputy Director as the Secretary The purpose of the State Level Committee is to offer suggestions for improvement of the working of Employment Exchange Organistions as such and to advise the Government on employment policy.

Employees'State Insurance Scheme.

The Employees' State Insurance Scheme is a social measure designed and to secure and maintain the health of the industrial worker.

The main benefits provided under the Act are: (*i*) sickness benefit, (*ii*) maternity benefit, (*iii*) disablement benefit, (*iv*) dependents benefit, and (*v*) medical benefit. The Scheme provides for protection of workers in two ways provision of cash benefits and medical care.

The Scheme was introduced in 1955 in Andhra and Telengana regions covering a population of 36,000. Since then there has been gradual expansion of the Scheme. As against 9 full time dispensaries in 1955, there are now 32 dispensaries working at different places in the State Since 1959 the benefits of the Scheme are extended to the families of insured workers also. At present the Scheme is in force in the following centres.—

Hyderabad, Secunderabad, Warangal, Sirpur-Kagaznagar, Adoni, Renigunta, Guntur, Peda Kakani, Mangalagiri, Vijayawada, Eluru, Kakinada, Visakhapatnam, Chittivalasa, Vizianagaram,, Rajahmundry, Kurnool and Dowlaiswaram.

Thus the Employee's State Insurance Scheme is in operation at 16 centres covering a working class population of 64,500.

Workers' Education Scheme.

The Workers' Education Scheme formulated by Government of India was introduced in Hyderabad in April, 1959. The main object of the Scheme is to promote knowledge, self-reliance and an awareness of the responsibilities among the workers. Under the Scheme there is one main centre at Hyderabad and 65 primary centres in the districts. The Hyderabad Centre has so far trained 196 worker-teachers while the primary centres have trained 3,394 candidates. The period of training at these centres is 3 months and instruction is given in the State regional languages, *viz.*, Telugu and Urdu. The workers who are given training are drawn from factories and commercial establishments. The number of worker trainees attending the classes at primary centres at present is 1,016.

Productivity.

The need for stimulating productivity consciousness in the country and to provide services for maximising the utilisation of available resources of men, machine, material and power; to wage war against waste and to help secure for the people of the country a better and higher standard of living has been felt for a long time. To meet this

need, National Productivity Council, an autonomous organisation with representatives of employers workers, Government and various other interests, has been established This Council collects and disseminates information about techniques and methods of productivity. There is a State Council also. The programme of the Productivity Council covers training of personnel in various techniques of industrial management, industrial engineering, and industrial relations, dissemination of useful information on productivity, research into programmes of productivity, arragnement for inter-factory visits, etc The State Council has constituted two industry-wise committees, one for Sugar and another for Cement, and has conducted productivity technical training course and is contemplating to extend its activities to various other industries

అనుబంధం

కార్మిక, ఫ్యాక్టరీల, జాతీయ ఉద్యోగ సౌకర్యముల శాఖలకు సంబంధించిన డిమాండుపై కార్మిక, రహణా శాఖల మంత్రి (శ్రీ బి. వి. గురుమూర్తి గారి వివరణ.

(శ్రీ బి. వి. గురుమూర్తి — కార్మిక, ఫ్యాక్టరీల, జాతీయ ఉద్యోగ సౌకర్యాల శాఖలకు సంబంధించిన 26వ నెంబరు డిమాండును సభవారి ఆమోదం నిమిత్తం ప్రతిపాదిస్తున్నాను.

1962-63 బడ్జెటు అంచనాలలో ఏర్పాటుచేసిన డిమాండు మొత్తం రు. 85,80,800 లు, కాగా 1961-62 సవరించిన అంచనాలలో ఈ డిమాండు మొత్తం రు. 27 04 లక్షలు. 1962-63 సంవత్సరంలో అమలుపరచవలసిన ప్రణాళికా పథకాలకుగాను రు. 7.09 లక్షల కేటాయింపుకూడ ఈ డిమాండులో చేరివున్నది.

కార్మిక ప్రజల శ్రేయస్సుకోసం ఈ శాఖలు బహుముఖంగా కృషిచేస్తున్నవి కార్మికుని రక్షణకు, అతనిపని పరిస్థితులను అభివృద్ధి పరిచేటందుకు, ఉద్యోగావకాశాలను విస్తృతం చేసేటందుకు, కార్మికులకు కొన్ని సౌకర్యాలను కలిగించేటందుకుగాను రూపొందించిన ప్రమాణాలను, నిబంధనలను అమలుపరచడం ఈ శాఖల బాధ్యత. ఏ ఆర్థిక వ్యవస్థలోగాని, ప్రత్యేకించి ప్రణాళికాబద్ధమైన ఆర్థిక వ్యవస్థలో, సమర్థమైన సంతృప్తి, కార్మికశక్తియొక్క ప్రాముఖ్యంగురించి ఎక్కువగా చెప్పనవసరంలేదు. ఆర్థిక అభ్యున్నతి, వ్యక్తిరక్షణ అన్న జంట లక్ష్యాలు ఒకదానికొకటి, వీలైనంత అనుగుణ్యంగా ఉండేటట్లు చూడాలి. క్రేడుయూనియను కార్యకలాపాలను, సమిష్టి సంప్రదింపులను అభివృద్ధిపరచడం; కార్మికుల యజమానుల మధ్య తగాదాల్లో రాజీ కుదుర్చటానికి, రాజీకుదురని సందర్భాలలో వాటిని పరిష్కరించటానికి యంత్రాంగాన్ని ఏర్పరచడం; జాతీయ స్థాయిలో యజమానులు, కార్మికులు ఇరువురు సమ్మతించిన క్రమశిక్షణ నియమాలను పాటింపచేసి సమ్మెలు, లాక్ ఔట్‌లు సంభవించకుండా చేయడం, కనీస వేతనాలు, వనివేళలు మొదలగునవి నిర్ణయించడంద్వారా కాయకష్టంతో కూడుకొని ఉన్న పరిశ్రమల్లో పనిచేస్తూ పరిష్కృమైన వ్యవస్థలేని కార్మికులకు రక్షణ కలిగించడం; కార్మికులకు పారిశ్రామిక ప్రమాదాలు వాటిల్లకుండా చేయడం— ఇవి యీ ధ్యేయసాధనకు అనుసరించవలసిన మార్గాలు.

ఈ మార్గాలను అవలంబించేటందుకుగాను అవసరమైన మేరకు సిబ్బందిని పటిష్టం చేయటానికి, కార్మికుల విద్యా సంక్షేమాలకు ప్రణాళికా పథకాలు ఉద్దేశించబడినవి.

కార్మిక, ఫ్యాక్టరీలు, జాతీయ ఉద్యోగ సౌకర్యాల శాఖలయొక్క ముఖ్య కార్యకలాపాలను గురించి క్రింది పేరాలలో వివరిస్తాను.

పారిశ్రామిక సంబంధాలు.—వీలైనంతవరకు యజమానులు, కార్మికుల మధ్య వచ్చే పారిశ్రామిక తగాదాలను పరస్పర సంప్రదింపుల ద్వారాను, లేబరు ఆఫీసర్ల పలుకుబడితో ఉండే రాజీ ప్రయత్నాలద్వారాను పరిష్కరించడమన్నదే ప్రభుత్వ విధానం. రాజీ విఫలమైన సందర్భాలలో స్వచ్ఛంద మధ్యవర్తుల పరిష్కారం ప్రోత్సహించ బడుతోంది. అంతిమ ప్రయత్నంగా మాత్రమే తీర్పుకు పెట్టడం జరుగుతుంది. రాజీ ప్రయత్నాల స్థాయిని పెంపుజేసే ఉద్దేశంతో 1961-62 లో మూడు ప్రాంతీయ అసిస్టెంటు కమీషనరు పదవులు మంజూరు చేయబడినవి. 1961 లో ఏడు తగాదాల విషయంలో మధ్యవర్తుల తీర్పుకు స్వచ్ఛందంగా అంగీకరించడం జరిగింది. 291 తగాదాల విషయంలో రాజీ కుదుర్చుటకు ప్రయత్నం జరిగింది. ఈ రాజీ కేసులలో 130 కేసుల విషయంలో పరిష్కారం కుదిరింది పరిష్కారం జరగని 88 తగాదాలను తీర్పుకు పెట్టడం జరిగింది. సమ్మెలు, నష్టమైన పనిరోజులు తగ్గాయి 1960 లో 61 సమ్మెలు జరిగినవి. 1,98,290 పనిరోజులు నష్టమైనవి. కాగా 1961 లో జరిగిన సమ్మెల సంఖ్య 49. నష్టమైన పనిరోజుల సంఖ్య 1,53,922½.

పారిశ్రామిక తగాదాల చట్టపు నిబంధనలను అతిక్రమించిన యజమానుల విషయంలో చివరి చర్యగా మాత్రం ప్రాసిక్యూషను చేయడం జరిగినది. 1961 సంవత్సరంలో ప్రభుత్వం ఏడు సందర్భాలలో ప్రాసిక్యూషనుకు అనుమతించ వలసి వచ్చినది.

పారిశ్రామిక తగాదాల చట్టపు 9 వ విభాగం క్రింద వందలేక అంతకెక్కువ మంది కార్మికులను నియమించిన అన్ని పారిశ్రామిక సంస్థలు కూడ వర్క్సు కమిటీలను ఏర్పాటు చేయవలసిందిగా కోరుతూ 1961 అక్టోబరులో ఒక సాధారణ ప్రకటనను ప్రభుత్వం జారీ చేసింది. 1960 ఆఖరుకు 102 వర్క్సు కమిటీలు మాత్రం పని చేస్తుండగా 1961 సంవత్సరం అంతమయ్యే నాటికి అట్టి కమిటీలు 104 సంస్థలలో పనిచేస్తున్నవి.

రాష్ట్ర కార్యనిర్వాహక యంత్రాంగం.—కార్మికులు, యజమానులు క్రమశిక్షణ నియమాలను పాటించేటట్లుగా చూడటానికి, అవార్డులను, ఒప్పందాలను అమలు పరిచేటందుకుగాను ఈ యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఒక స్పెషల్ ఆఫీసరు ఆధ్వర్యం క్రింద ఇది పని చేస్తున్నది. రాష్ట్ర స్థాయిలో రెండు ప్రగతి నిర్ణాయక, నిర్వహణ కమిటీలు, ఒకటి ప్రభుత్వ రంగంలోను, మరొకటి ప్రైవేటు రంగంలోను పని చేస్తున్నవి. రెండు స్థానిక కమిటీలు—ఒకటి గుంటూరులోను మరొకటి విశాఖపట్టణంలోను పని చేస్తున్నవి. ప్రభుత్వ రంగానికి సంబంధించిన రాష్ట్ర స్థాయి కమిటీ మూడు సార్లు, ప్రైవేటు

రంగానికి సంబంధించిన కమిటీ నాలుగు సార్లు 1961-62 లో సమావేశమయినవి. గుంటూరులోని కమిటీ నాలుగు సార్లు, విశాఖ పట్టణంలోని కమిటి ఒకసారి సమావేశమయినవి.

క్రమశిక్షణ నియమాల క్రింద అవార్డులు, ఒప్పందాలు అమలు పరచడం జరగనట్టి 42 కేసులు, యూనియనుల గుర్తింపుకు సంబంధించిన 18 కేసులు 1961-62 లో విచారణకు వచ్చినవి రాష్ట్ర ప్రగతి నిర్ణాయిక, నిర్వహణ యంత్రాంగం యొక్క ప్రయత్నాల వల్ల 88 కేసుల విషయంలో అవార్డులను, ఒప్పందాలను అమలు పరచడం, 12 కేసులలో యూనియన్లను గుర్తించడం జరిగినది.

ఈ యంత్రాంగాన్ని మరింత పటిష్ఠం చేసే నిమిత్తం స్పెషల్ ఆఫీసరు హోదాను కార్మికశాఖ డిప్యూటీ కమీషనరు హోదాకు 1961-62 లో పెంచడం జరిగింది. అయిదుగురు ఇనస్పెక్టర్లతో గూడిన సిబ్బంది ఆయన క్రింద నియమించబడినది. ఈ చర్యవల్ల ఏదేని సంస్థలలోనైనా ఒకటికంటె ఎక్కువ యూనియనులు ఉన్న సందర్భంలో, యూనియనుల సభ్యత్వపు తనిఖీని త్వరితంగా పూర్తి చేసేటందుకు, క్రమశిక్షణ నియమాలను ఉల్లంఘించడం జరిగిందని చేసిన ఫిర్యాదులను శీఘ్రంగా విచారించేటందుకు, అవార్డులను, ఒప్పందాలను ఉత్తమంగా అమలు పరిచేటందుకు వీలుచేకూరింది.

వేతనాల సంఘంవారి సిఫార్సులు—ఈ శాఖ ప్రయత్నాల ఫలితంగా వివిధ వేతన సంఘాల సిఫార్సులను ఆత్యధికంగా అమలు పరచడం జరిగింది. ఒకటి మినహా అన్ని బట్టలమిల్లులు, ఐదు సిమెంటు ఫ్యాక్టరీలు, పదకొండు పంచదార ఫ్యాక్టరీలలో పది ఫ్యాక్టరీలు ఈ సిఫార్సులను దాదాపు కార్మికులు సంతృప్తి పడే విధంగా అమలు పరచాయి—మిగిలిన ఒక పంచదార ఫ్యాక్టరీకూడ దశల వారీగా ఈ సిఫార్సులను అమలు పరిచేటట్లుగా కార్మికులతో ఒప్పందం కుదుర్చుకొన్నదని తెలియ వచ్చింది. సహకార పంచదార ఫ్యాక్టరీల విషయంలో మాత్రం కార్మికుల ఆమోదంతో ఈ సిఫార్సుల అమలును కొద్దిగా విలంబం చేయడం జరిగింది జనపనార మిల్లులన్నీ, జనపనార వేతనాల సంఘంవారు చేసిన తాత్కాలిక సిఫార్సులను అమలు పరచాయి

ప్రభుత్వ రంగంలో పారిశ్రామిక సంబంధాల కమిటీలు ద్విదళ సంప్రదింపుల యంత్రాంగం—ప్రయివేటు రంగానికి సంబంధించిన రాష్ట్ర ప్రగతి నిర్ణాయక, నిర్వహణ కమిటీ వారి సిఫారసు ననుసరించి తొలిచర్యగా ప్రభుత్వంవారు పంచదార బట్టల పరిశ్రమలలో త్రైపాక్షిక పారిశ్రామిక సంబంధాల కమిటీలను ఏర్పాటు చేయుటకు నిబంధనలను రూపొందించారు కమిటీల ఏర్పాటు జరుగుతున్నది. కేరళలో కొంత కాలంనుండి పనిచేస్తున్న కమిటీల పద్ధతిలో ఈ కమిటీల ఏర్పాటు జరుగుతున్నది. యజమానుల నుంచి, యూనియన్ల నుంచి, ముఖ్యంగా యజమానుల నుంచి తగినంత సహకారంలేని కారణంగా ఈ కమిటీలను ఏర్పాటు చేయడంలో కొంత జాప్యం జరిగినది. కొన్ని అభ్యంతరాల దృష్ట్యా నిబంధనలను సవరించవలసి రావడం కూడ ఇందుకు ఒక కారణం.

ప్రభుత్వ రంగంలో కార్మిక సమస్యలను కట్టు దిట్టంగా పరిష్కరించే నిమిత్తం సందర్భాన్ని బట్టి జిల్లా, లేదా వర్కుషాపు లేదా యూనిట్టు స్థాయిలోను రాష్ట్రస్థాయిలోను, రైల్వే, రక్షణ వ్యవస్థలలో ఇప్పుడు పనిచేస్తున్న యంత్రాంగం పద్ధతిపై ద్విదళ సంప్రదింపుల కమిటీలను ఏర్పాటు చేయటానికి ఉద్దేశింపబడింది. స్థానిక స్థాయిలో స్థానిక సమస్యలను పరిష్కరించాల్సి ఉంటుంది ఇందుకు సంబంధించిన కమిటీలో ఈ శాఖ స్థానిక అధికారి, యూనియను ప్రతినిధి, ఒకరు, లేబరు ఆఫీసరు సభ్యులుగా ఉంటారు రాష్ట్రస్థాయిలో సాధారణ సమస్యలు, స్థానిక స్థాయిలో పరిష్కృతం కాని సమస్యలు పరిష్కరించవలసి ఉంటుంది ఈ కమిటీలో సంబంధించిన ప్రభుత్వ కార్యదర్శి, సంబంధించిన శాఖాధిపతి, లేబరు కమీషనరు లేక ఆయన ప్రతినిధి, కార్మికుల ప్రతినిధి సభ్యులుగా ఉంటారు. ఈ కమిటిలు నిర్ణీతకాల వ్యవధుల్లో సమావేశమయి ప్రభుత్వరంగంలోని అన్ని సమస్యలను పరిష్కారం చేయ ప్రయత్నిస్తాయి.

ప్రయివేటు రంగంలో పారిశ్రామిక సంబంధాల కమిటిలు, ప్రభుత్వ రంగంలో సంప్రదింపుల కమీటిలు యజమానులు కార్మికుల మధ్య సంఘర్షణలను తొలగించే విషయంలోను, తగాదాలను శాంతియుతంగా పరిష్కరించే విషయం లోను, ఇబ్బందుల నివారణ విషయంలోను ఎంతో తోడ్పడగలవని ఆశించబడు తున్నది.

హైదరాబాదు మునిసిపలు కార్పొరేషన్‌లోను, విజయవాడ, గుంటూరు, విశాఖపట్టణం వంటి ఇతర పెద్ద మునిసిపాలిటీలలోను జాయింటుస్టాఫ్ కౌన్సిలు పథకాన్ని ప్రవేశపెట్టుటకు ఉద్దేశించ బడింది ఇంగ్లాండు దేశంలో పనిచేస్తున్న విట్లికౌన్సిళ్ల పద్ధతులపై ఇటువంటి స్టాఫ్ కౌన్సిళ్లను సచివాలయంలో ఏర్పాటు చేయడం జరిగింది. సిబ్బందికి సంబంధించిన అన్ని ఉద్యోగ, సంక్షేమ విషయాలపై కార్మికుల, యజమానులు పరస్పరం తరచుగా సంప్రదింపులు జరిపేటందుకు వేదికగా ఉండి కార్మికులు, యజమానుల మధ్య సత్సంబంధాలను నెలకొల్పుటకు ఈ కౌన్సిళ్లు రూపొందించ బడినవి

ముఠా మరియు కంట్రాక్టు కార్మికుల పని పరిస్థితులు — మార్కెటు ప్రాంతాలలో పనిచేస్తున్న హమాలీల ఉద్యోగ పరిస్థితులు అసంతృప్తి కరంగా ఉన్నవి వీటిని విచారించి నివారణ చర్యలను సిఫారసుచేసే నిమిత్తం ప్రభుత్వం ఒక కమిటిని నియమించింది.

కంట్రాక్టర్లను నియోగించడంద్వారా కార్మికులకు అన్యాయం చేయడం కూడ ప్రబలంగా ఉన్నది ఈ అన్యాయాన్ని అరికట్టే నిమిత్తం వివిధ పరిశ్రమల్లో ఉన్న కంట్రాక్టు కార్మికుల పని పరిస్థితులను పరిశీలించి, యుక్తమైన నివారణ చర్యలను సూచించేటందుకు పై విధంగా ఒక కమిటిని నియమించడానికి కూడ చర్యలు తీసికోబడుతున్నవి.

కార్మిక, యజమాన సంబంధాల విషయంలో కేసుల పరిశీలన :— పారిశ్రామిక సత్సంబంధాలు నెలకొల్పటానికి తోడ్పడే అంశాలను కనుగొనే ఉద్దేశంతో, సమిష్టి సంప్రదింపుల ద్వారా కుదుర్చుకొన్న దీర్ఘ కాలిక ఒప్పందాల

మూలంగా పారిశ్రామిక సామరస్యం నెలకొని ఉన్నదనే ప్రఖ్యాతి పొందిన చీరాలలోని ఐ. ఎల్ టి. డి కంపెని వారి పారిశ్రామిక యూనిట్టులలోను, హైదరాబాదులోని వజీర్ సుల్తాను పొగాకు కంపెనివారి పారిశ్రామిక యూనిట్టులలోను కార్మిక, యజమానుల సంబంధాలకు సంబంధించిన కేసు పరిశీలనలు జరుప బడినవి.

కార్మికులకు నష్టపరిహారం: ఉద్యోగ నిర్వహణ సందర్భంలోను, ఇతరత్రాను సంభవించే ప్రమాదాలనుండి కార్మికులకు. వారి కుటుంబాలకు రక్షణ కల్పించడం కోసం ఒకవిధమైన సాంఘిక భీమాను ఏర్పాటు చేసే ఏకైక లక్ష్యంతో చేసిన సాంఘిక భద్రతా శాసనమే కార్మిక నష్ట పరిహార చట్టం. రైల్వేలు, ట్రాంవేలు, ఫ్యాక్టరీలు, గనులు, నావికులు, నౌకాకేంద్రాలు, భవనాల నిర్మాణం, పడగొట్టుట, మరమ్మతులు, రోడ్లు, వంతెనలు, పొరంగాలనిర్మాణం, సముద్ర సంబంధమైన పనులు లెలిగ్రాఫులు, లెలిఫోనుల నిర్వహణకు సంబంధించిన పనులు, ప్రేలుడు పనులు, ప్రత్యక్షం పనులు, పడవ సర్వీసులు లైట్ హౌసులు, టీ, కాఫీ, రబ్బరు, సింకోనా తోటలు, విద్యుచ్ఛక్తి లేక గ్యాస్ ఉత్పాదన, డ్రైవర్లు మొదలైన పరిశ్రమలలో పనిచేస్తున్న వారందరికి ఈ చట్టం వర్తిస్తుంది

1961 సంవత్సరంలో 1112 ప్రమాదాలు జరిగినవి. ఇందులో 314 ప్రమాదాలు మరణ కారకాలయినవి. మిగతా 798 ప్రమాదాలలో మరణం సంభవించలేదు. మరణం సంభవించిన 86 ప్రమాదాల విషయంలోను, మరణం సంభవించని 54 ప్రమాదాల విషయంలోను యజమానులు పరిహారం చెల్లించే విషయమై అభ్యంతరం తెలిపారు 1960 వ సంవత్సరం ఆఖరుకు మరణం సంభవించిన 62 కేసులు, మరణం సంభవించని 111 కేసులు పరిష్కారం కాకుండా మిగిలిఉన్నవి ఆ విధంగా, మరణంసంభవించిన మొత్తం 98 కేసులలో 87 కేసులు, మరణం సంభవించని 165 కేసులలో 87 కేసులు పరిష్కరించిబడినవి 1960 వ సంవత్సరంలో మరణం సంభవించిన 154 కేసులు, మరణం సంభవించని 62 కేసులు పరిష్కరించడం జరిగింది 1960 లో, మరణం సంభవించిన కేసులకు రు 4.09,403.81న, పై.లుమరణం సంభవించని కేసులకు రు 6,606.71 న పైలు చెల్లించబడగా 1961 వ సంవత్సరంలో మరణం సంభవించిన కేసులకు రు. 3,94,006.45 నయా పైసలు, మరణంసంభవించని కేసులకు రు. 49,745 48 వ. పై. లు చెల్లించడం జరిగింది.

ధనం పరిమితంగా మన్న కార్మికులు, కార్మికుల నష్ట పరిహారచట్టం క్రింద పెట్టిన కేసులను నిర్వహించుకొవే నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం "న్యాయ సంబంధ సహాయం" అన్న పద్దుక్రింద రు. 1,000 లను మంజూరు చేసింది అర్హులైన దరఖాస్తుదారుల తరపున ప్రతి కేసు విషయంలోను రు 50 లకు మించకుండా ప్రభుత్వ ఖర్చులతో వ్యాయవాదులను నియమించుటకుగాను కార్మికులకు పరిహారం సమకూర్చే కమీషనరుకు అధికారమివ్వబడింది 1961 వ సంవత్సరంలో 13 కేసుల విషయంలో చనిపోయిన కార్మికులపై ఆధారపడినవారు లేక గాయపడిన కార్మికులు తమ కేసులను నిర్వహించుకొవేటందుకు వీలుగా న్యాయ పం

సంబంధ సహాయం మంజూరు చేయబడింది. 1960 లో ఒకే కేసు విషయంలో మాత్రమే ఈ విధమైన సహాయం చేయబడింది.

ట్రేడు యూనియలు —భారత ట్రేడుయూనియనుల చట్టం క్రింద ప్రస్తుతం యీ రాష్ట్రంలో రిజిస్టరయిన 586 ట్రేడుయూనియనులు పని చేస్తున్నవి. 1961 వ సంవత్సరంలో 87 యూనియనులు రిజిస్టరయినవి. 67 యూనియనుల రిజిస్ట్రేషను రద్దు చేయబడింది. వార్షిక రిటర్నులు సమర్పించక పోవడమే ఈ రద్దుకు ముఖ్యకారణం. 1960-61 ఆర్థిక సంవత్సరానికి 170 యూనియనులు సమర్పించిన సరియైన వార్షిక రిటర్నుల ప్రకారం ఈ యూనియనుల మొత్తం సభ్యత్వం 80,938 ఇందులో 24,093 మంది పురుషులు, 6,845 మంది స్త్రీలు ఉన్నారు, ఈ యూనియనుల మొత్తం ఆదాయం రు 1,10,990 54 నయా పై. లు మొత్తం ఖర్చు రు 1,00,678 26 నయా పై. లు.

పారిశ్రామిక ఉద్యోగస్థాయి ఉత్తరువులు — 1946 సంవత్సరపు పారిశ్రామిక ఉద్యోగ (స్థాయి ఉత్తరువులు) చట్టం క్రింద 1961 సంవత్సరంలో 31 సంస్థలు ధ్రువీకరణ నిమిత్తం స్థాయీ ఉత్తరువులు ముసాయిదాను సమర్పించినవి 1-1-1961 తేదీనాటికి ధ్రువీకరణ జరకవలసి ఉన్న 12 స్థాయీ ఉత్తరువుల ముసాయిదాలను లెక్కలోకి తీసుకొని ఆ సంవత్సరంలో 16 స్థాయీ ఉత్తరువులను ధ్రువీకరించడం జరిగింది మిగిలిన 27 ముసాయిదాలను సంవత్సరాంతంలో ధ్రువీకరించుటకు వదలిపెట్టడమయింది.

ప్రస్తుత కేంద్ర చట్టమునకు బదులు స్థాయీ ఉత్తరువులకు సంబంధించిన ఒక క్రొత్త శాసనాన్ని చేసే విషయం ప్రభుత్వం ఆలోచనలో ఉన్నది. ఈ క్రొత్త శాసనంలో నిర్ణయించే ప్రమాణీకృత సర్వీసు షరతులు నూరుశాతం లేక అంతకు తక్కువ మంది కార్మికులను నియమించే ఫ్యాక్టరీల కన్నిటికి వర్తించేట్లు నిబంధన చేయబడుతుంది. ప్రస్తుత శాసనము ననుసరించి ప్రతి సందర్భంలోను స్థాయీ ఉత్తరువుల ధృవీకరణ జరగవలసి ఉన్నది. అంతేకాక వందకు, ఎక్కువ మంది కార్మికులున్న ఫ్యాక్టరీలకు అది వర్తిస్తుంది. క్రొత్త శాసనం చేయడం జరిగితే కార్మికుల కందరికీ కనిష్ట ఉద్యోగ పరిస్థితులు తప్పక ఏర్పడతాయి. వాటికి మించి ఏదైనా జరగవలసి ఉంటే దానిని సంప్రదింపుల ద్వారాగాని, సమిష్టి సంప్రదింపులద్వారాగాని లేక తీర్పుకు పెట్టడం ద్వారాగాని పరిష్కరించుకొన వచ్చును.

కార్మిక సంక్షేమం — ప్రణాళికా పథకాలలో కార్మిక సంక్షేమానికి కార్మికుల విద్యకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వబడింది. రాష్ట్రంలోని వివిధ పారిశ్రామిక పట్టణాలలో సంక్షేమ కేంద్రాలను నెలకొల్పటం, పారిశ్రామిక సంస్థలలో వయోజన విద్యా తరగతులను నడపటం ఈ పథకాలలో చేరివున్నాయి.

కార్మిక సంక్షేమ కేంద్రాలు — రెండవ పంచవర్ష ప్రణాళికలో 10 కార్మిక సంక్షేమ కేంద్రాలు నెలకొల్పబడ్డాయి. పిల్లలకు పోషణ పరిచర్యలు, స్త్రీలకు సాంఘిక సేవా విభాగం, చదువురాని కార్మికులకు వయోజన విద్యా

బోధన తరగతులు, విద్యావంతులైన కార్మికులకు పరనాలయాలు, గ్రంథాలయాలు, సాంస్కృతిక కార్యకలాపాలు, సినిమా ప్రదర్శనలు, ఇంటా బయటా ఆడే ఆటలు మొదలైనవాటికి ఈ కేంద్రాలలో ఏర్పాట్లు ఉంటాయి మూడవ పంచవర్ష ప్రణాళికా కాలంలో మరో 12 కార్మిక సంక్షేమ కేంద్రాలను ఏర్పాటు చేయటానికి ఉద్దేశించబడింది 1962-63 ఆర్థిక సంవత్సర కాలంలో మూడు కేంద్రాలు నెలకొల్పటానికి ఉద్దేశించబడింది.

వయోజన విద్యా బోధన తరగతులు — రెండవ ప్రణాళికలో చదువురాని కార్మికుల కోసం ఫ్యాక్టరీల ఆవరణలలో 14 కేంద్రాలలో వయోజన విద్యా బోధన తరగతులు ఏర్పాటు చేయబడ్డాయి ఆంధ్ర ప్రాంతంలో మూడవ పంచవర్ష ప్రణాళికలో మరో 12 కేంద్రాలలో విద్యా బోధన తరగతులను ఏర్పాటు చేయటానికి ఉద్దేశించబడింది. ఆంధ్ర ప్రాంతంలో 1961-62 లో, ఎంపికైన నాలుగు ఫ్యాక్టరీలలో తరగతులు ఏర్పాటు చేయబడ్డాయి.

కార్మిక వార్తలు, గణాంక వివరాలు — 'ఆంధ్ర ప్రదేశ్ లేబర్ బులిటెన్' అనే పేరుతో కార్మిక శాఖ వారు ఒక మాస పత్రికను నడుపుతున్నారు అందులో రాష్ట్రంలోని పారిశ్రామిక సంబంధాల మీద ఒక సంక్షిప్త సమీక్ష, రాష్ట్రంలోని కార్మిక శాసనాలు, పారిశ్రామిక ట్రిబ్యునలు, లేబరు కోర్టువారి ముఖ్యమైన తీర్పులు, ఉద్యోగాల పరిస్థితి, కార్మికుల వివరాలు మొదలైన వాటికి సంబంధించిన తాజా సమాచార మంతా వుంటుంది.

రాష్ట్ర కార్మిక సలహాసంఘం —1958 లో రాష్ట్ర కార్మిక సలహాసంఘం ఏర్పాటు చేయబడింది, మళ్ళీ 1960 లో దాన్ని పునర్నిర్మించటం జరిగింది ఈ సంఘంలో ప్రభుత్వానికి, పారిశ్రామికులకు కార్మికులకు సంబంధించిన ప్రతినిధులు ఉంటారు ఈ సంఘం కార్మిక వ్యవహారాలు, పారిశ్రామిక సంబంధాలు, కార్మిక శాసనాలకు సంబంధించిన విధానం గురించి స్థూల సూత్రాల విషయంలో ప్రభుత్వానికి సలహా యిస్తుంది.

ప్రస్తుతమున్న ఆంధ్ర ప్రదేశ్ కార్మిక సలహా సంఘంలో 24 మంది అధికార అనధికార సభ్యులు, ఇద్దరు ప్రత్యేక ఆహ్వానితులు ఉన్నారు ఈ సంఘానికి లేబరు కమీషనరు కార్యదర్శిగానూ, కార్మిక మంత్రి అధికారరీత్యా చైర్మనుగానూ వున్నారు. సంఘం ఇప్పుడే ఏర్పడింది, కాబట్టి మళ్ళీ దాన్ని ఏర్పాటు చేసేవరకు 30-6-1963 తేది దాకా అంటే మూడు సంవత్సరాల పాటు పనిచేస్తూ వుంటుంది. కనీసం ప్రతి నాలుగు మాసాల కొకసారి ఈ సంఘం సమావేశమవుతుంది

పారిశ్రామిక కార్మికులుగా వర్గీకరింపబడని ఇతర తరగతుల కార్మికులకు: సబ్సిడీతో నిర్మించే పారిశ్రామిక గృహ నిర్మాణ పథకాన్ని విస్తరింపచేయటం, కార్మికులకు నిర్బంధమైన గ్రాట్యుయిటీని చెల్లించటం; దుకాణాలకు వ్యాపార సంస్థలకు కనీస వేతనాల చట్టాన్ని విస్తరింపచేయటం, జాతీయ, పండుగ సెలవులకు సంబంధించిన శాసనాలు, రైసు మిల్లులు, మార్కెట్లు మొదలైన వాటిలో పనిచేసే ముఠా, జట్టు, చిల్లర కాంట్రాక్టు కార్మికుల పరిస్థితిని గురించి రెగ్యులేషను చేయటం; పారిశ్రామిక సంబంధాల సంఘాలను ఏర్పాటు చేయటం, బట్టల,

సిమెంటు, జనపనార కార్మికులకు సంబంధించిన వేతనాల సంఘం సిపార్సులను అమలుపరచటం, పుగాకు పరిశ్రమకు ప్రావిడెంటు ఫండు చట్టాన్ని విస్తరింప చేయటం, ప్రభుత్వ రంగానికి సంబంధించిన సంస్థలలో ఉభయులూ సమిష్టిగా సంప్రదించుకొనే విధానాన్ని ప్రవేశపెట్టటం; రాష్ట్రంలో మోటారు రవాణా కార్మికుల చట్టాన్ని అమలుపరచటం, జీవన వ్యయంతో కరువు భత్యాన్ని కలిపివేయటం, చిన్నతరహా ఇంజనీరింగు పరిశ్రమకు కనీస వేతనాల సంఘాన్ని ఏర్పాటు చేయటం, సిబ్బంది నిర్వహణ సలహా సంఘాన్ని ఏర్పాటు చేయటం; సహకార సంఘాలలోని ఉద్యోగాలకు కనీస వేతనాల సంఘాన్ని ఏర్పాటు చేయటం, స్టోన్ క్వారీ కార్మికుల సంక్షేమం, పురపాలక సంఘాలలోని కార్మికులకు జాయింటు స్టాఫ్ కౌన్సిళ్లు మున్నగు వివిధ ముఖ్య విషయాలను సంఘ సమావేశంలో చర్చించటం, పరిశీలించటం జరిగింది. నిర్ణయాలు తీసుకోబడిన వాటి విషయంలో తగిన చర్య తీసుకోబడింది లేదా తీసుకొనబడుతున్నది

ఫ్యాక్టరీల శాసనం —పారిశ్రామిక ప్రమాదాలు, వృత్తిరీత్యా ఆపదలు జరగకుండా చేయటం, సక్రమంగా పనిచేయటానికి అవసరమైన గాలి, పరిశుభ్రత మున్నగువవి వుండేటట్లు చూడటం, పనిగంటలు, విరామము సెలవులు క్రమంగా వుండేటట్లు చూడటం, చక్కటి వసతులు వుండేటట్లు చూడటం—వీటన్నిటికి గాను ఏర్పడిన ఫ్యాక్టరీల చట్టాన్ని నిర్వహించటమునే ఫ్యాక్టరీల డిపార్టుమెంటు వారి ప్రధాన కర్తవ్యం ఫ్యాక్టరీల మొత్తం సంఖ్య 1-4-61 తేదీనాటికి 5,977 కాగా 1-4-1962 కు వాటి సంఖ్య 6,008 జాతీయ స్థాయిలో నిర్ణయించబడిన పద్ధతి ప్రకారం ఫ్యాక్టరీల ఇన్ స్పెక్టరు ఒక్కొక్కరికి తన నిత్యపర్యవేక్షణ క్రింది 150 కి మించి ఫ్యాక్టరీలు వుండరాదు. ప్రస్తుతం ప్రతి ఇన్ స్పెక్టరు క్రింద 250 ఫ్యాక్టరీలు ఉన్నాయి రెండవ ప్రణాళికా కాలంలో ఫ్యాక్టరీల రీజినల్ ఇన్ స్పెక్టరు ఉద్యోగాలు రెంటిని, ఫ్యాక్టరీల ఇన్ స్పెక్టరు ఉద్యోగం ఒకదాన్ని. మూడవ ప్రణాళిక మొదటి సంవత్సరంలో ఫ్యాక్టరీల ఇన్ స్పెక్టరు ఉద్యోగాలు మూటిని సృష్టించటంద్వారా సిబ్బందిని ఎక్కువ చేసిన తర్వాతనే యిది సాధ్యమైంది. ఈ శాఖను ఇంకా అభివృద్ధి చేయవలసిన అవసరం వుంది.

కొత్త ఫ్యాక్టరీలకు సంబంధించినంతవరకు సంక్షేమ, భద్రతా సౌకర్యాలు తృప్తికరంగానే వున్నాయి. పాత ఫ్యాక్టరీల విషయంలో యంత్ర నిర్మాణంలో తగిన మార్పులు చేయటంద్వారా పని పరిస్థితులను మెరుగుపరచడంలోను సరియైన వెలుతురు, గాలి ఏర్పాట్లు చేయటంలోను ఇన్ స్పెక్టరేటు వారు సర్వదా గట్టి ప్రయత్నాలు చేస్తూనే వున్నారు. రైసు మిల్లులకు సంబంధించి వివిధ జిల్లాల భద్రత పోటీలు జరపబడ్డాయి. ఇంతవరకు 900 రైలు మిల్లులకుగాను 400 రైస్ మిల్లులలో—పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, గుంటూరు, నిజామాబాదు, కృష్ణా జిల్లాలలో-ఈ పోటీలు నిర్వహించబడ్డాయి. ఈ సంవత్సరం యీ పోటీలను నెల్లూరులో పూర్తిచేయటానికి, వరంగల్లు జిల్లాలో ప్రారంభించటానికి యితర జిల్లాలకు విస్తరింపజేయటానికి ఉద్దేశించబడింది. ఈ భద్రత పోటీలు యజమానుల్లోను కార్మికులలోను కూడ భద్రతా మనస్తత్వాన్ని సృష్టించాయి.

పారిశ్రామికంగా భద్రతను, ఆరోగ్యాన్ని, ఉత్పత్తిని, అభివృద్ధిచేసే నిమిత్తం, పారిశ్రామిక భద్రత, ఉత్పాదిక సంస్థ ఒకటి హైదరాబాదులో నెలకొల్పబడుతున్నది. దీనికిగాను 1961-62 లో ఒకలక్ష వ్యయంతో భవనం పూర్తిచేయబడింది. ఈ కేంద్రానికి అవసరమైన సరంజామా ఏర్పాట్లు పని త్వరలోనే చేపట్టబడుతుంది. పారిశ్రామికులు రు. 40,000 విలువచేసే యంత్రాలను ఉచితంగా యివ్వటమే కాకుండా, సరంజామా కొనుగోలు కోసం సుమారు రు 60,000 విరాళం యిచ్చారు. యంత్రాలను కాపాడటంలో ఆధునిక మెళకువలకు భద్రతా పద్ధతులు, పరిశ్రమలకు అవసరమైన వెలుతురు, గాలి, పనిలో సంభవించే ప్రమాదాలవల్ల కలిగే నష్టాలు - ఇవన్నీ ఈ కేంద్రంలో ప్రదర్శింప బడతాయి పారిశ్రామిక భద్రత గురించి, పనిలో సంభవించే ప్రమాదాల గురించి శిక్షణ కూడా ఇవ్వబడుతుంది.

కనీస వేతనాల చట్టం — కనీస వేతనాలను నిర్ణయించటంలో నాలుగు ముఖ్యోద్దేశాలు ఉన్నాయి. అవేవంటే—

(1) శ్రమ అధికంగా లేకుండా చూడటం అంటే (ఎ) అవసరాలకు సరిపోని వేతనాలు లేదా పనికి తగినట్టుగాలేని వేతనాలు (బి) పని గంటలు ఎక్కువ కావటం (సి) పనిచేసే స్థలం పరిశుభ్రంగా లేకపోవటం,

(2) ఆర్గనైజేషనులేని లేదా సరిగాలేని కార్మికులకు రక్షణ కల్పించటం,

(3) పారిశ్రామిక శాంతిని నెలకొల్పటం,

(4) అనుచితమైన పోటీనుంచి నిజాయితీగల యజమానులకు రక్షణ కల్పించటం.

ఆహార ధరలు, ఇతర వస్తుసామగ్రి ధరలు పెరిగినకారణంగా, కార్మికుల కనీస అవసరాలను దృష్టిలో వుంచుకొని ప్రభుత్వం ఈ క్రింది ఉద్యోగాల విషయంలో కనీస వేతనాలను సవరించింది.—

(1) ఉన్ని జంఖానాలు తయారుచేయటం లేదా శాలువలను నేయటం
(2) రైసుమిల్లు, పప్పుమిల్లు
(3) పొగాకు పరిశ్రమ (బీడీలు చుట్టటంతో సహా)
(4) నూనెమిల్లు
(5) స్థానిక సంస్థలలోని ఉద్యోగాలు
(6) రోడ్లు లేదా భవనాల నిర్మాణం లేదా నిర్వహణ
(7) రాళ్లు కొట్టడం లేదా రాళ్లు కంకర కొట్టడం
(8) మైకా పనులు
(9) పల్లకు మోటారు రవాణా
(10) చర్మాల, తోళ్ల తయారీ
(11) వ్యవసాయ కార్యకలాపాల

కనీస వేతనాల చట్టం క్రింది షెడ్యూలులో ప్రభుత్వం ఈ క్రింది మూడు తరగతులకు చెందిన ఉద్యోగాలను కూడా చేర్చింది అవి ఏవంటే, (1) సినిమా థియేటర్లు, (2) కొయ్య సామగ్రి తయ్యారి సంస్థలు, (3) హోటళ్లు, రెస్టారెంట్లు, భోజన శాలలు, ఆఖరు రెండింటికి సంబంధించిన ఉద్యోగాల విషయంలో కనీస వేతన సంఘాలను ఏర్పాటు చేయటం, కనీస వేతనాలను నిర్ణయించటం కూడా జరిగింది. సినిమాలకు సంబంధించిన కనీస వేతనాల సంఘం వారి నివేదిక ప్రభుత్వ పరిశీలనలో వున్నది. ఈ చట్టంవల్ల కలిగే సౌకర్యాలను దిగువ పరిశ్రమలకు కూడా విస్తరింపచేసే వుద్దేశంతో షెడ్యూలుకి ఈ క్రింది ఉద్యోగాలను చేర్చటానికిగాను ప్రభుత్వం ముందుగా ఒక నోటిఫికేషను జారీచేసింది—

(1) ఉప్పు కోర్చార్లు
(2) లితో, ఆఫ్ సెట్ ప్రింటింగుతోసహా ప్రింటింగు ప్రెస్సులు
(3) మెటలు ఫౌండ్రీలు.
(4) ఆటోమొబైలు ఇంజనీరింగు వర్క్‌షాపులు

దుకాణాల, వ్యాపార సంస్థల శాసనం —ఆర్గనైజేషను సక్రమంగా లేని, దుకాణాల, వ్యాపార సంస్థలలోని ఉద్యోగులకు సహాయపడటానికిగాను ఈ శాసనం రూపొందింపబడింది ఈ శాసనం క్రిందికి వచ్చే దుకాణాల, వ్యాపార సంస్థల సంఖ్య 1-4-1961 తేదినాటికి 2,447 కాగా 1-4-1962 తేదినాటికి ఆ సంఖ్య 4,594. ఆంధ్ర ప్రాంతంలోని మునిసిపాలిటీలు, మేజరు పంచాయితీలు అన్నీ ఈ శాసనం క్రిందికి వచ్చాయి. తెలంగాణాలోని మరో 20 ప్రాంతాలలో ఈ శాసనాన్ని విస్తరింప చేయటానికి ఉద్దేశింపబడింది.

ప్రస్తుతం తెలంగాణాకు ఒకటి, ఆంధ్రకు మరొకటి - రెండు రకాలైన శాసనాలున్నాయి రాష్ట్రం మొత్తానికి ఏకీకృత శాసనాన్ని ఒకటి తీసుకరావటానికి ఉద్దేశించబడింది.

మోటారు రవాణా కార్మికుల చట్టం.—రన్నింగు సిబ్బందితో సహా మోటారు రవాణా కార్మికుల శ్రేయస్సును కాపాడటానికి గాను భారత ప్రభుత్వం ఒక శాసనాన్ని తీసికొచ్చింది. రన్నింగు సిబ్బంది, వర్క్‌షాపులోని ఆఫీసులలోని కార్మికులకు - ఉభయుల పని గంటలను క్రమపరచటం, ప్రథమ చికిత్స విశ్రాంతి శాలలు, కాంటిను వసతులు, మామూలు పనిగంటలకు మించి పనిచేసినందుకుగాను ఓవర్ టైము వేతనాలు మున్నగు సౌకర్యాలు ఈ చట్టంలో కల్పించబడ్డాయి. ఈ చట్టం రాష్ట్రంలో 1962 ఫిబ్రవరి 1 నుంచి అమలు పరచబడింది. ప్రభుత్వం వారు ఫ్యాక్టరీల ఇన్‌స్పెక్టర్లను, అసిస్టెంటు లేబరు ఇన్‌స్పెక్టర్లను, ఈ చట్టంక్రింద ఇన్‌స్పెక్టర్లగా ప్రకటించారు ఈ చట్టం క్రింద అవసరమైన నియమాలు రూపొందింప బడుతున్నాయి

ప్రసూతి సౌకర్యాల చట్టం.—భారత ప్రభుత్వంవారు 1961, ప్రసూతి సౌకర్యాల చట్టాన్ని చేశారు. ఈ చట్టానికి పూర్వం రాష్ట్ర ప్రభుత్వానికి రెండు వేరు వేరు చట్టాలు ఉన్నాయి. ఆంధ్ర ప్రదేశ్‌లోని ఆంధ్ర ప్రాంతానికి వర్తించే మద్రాసు ప్రసూతి సౌకర్యాల చట్టం ఒకటి, తెలంగాణా ప్రాంతంలో అమలులో

వున్న హైదరాబాదు ప్రసూతి సౌకర్యాల చట్టం మరొకటి రాష్ట్ర ప్రభుత్వం వారు 1961, ప్రసూతి సౌకర్యాల చట్టాన్ని, 1-5-1962 తేదినుంచి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రమంతటా అమలులోకి తెచ్చారు ప్రస్తుతం అమలులో వున్న ఈ చట్టం మరింత సమగ్రంగా వుంది దీని మూలంగా ఫ్యాక్టరీలలోని కార్మిక స్త్రీలకు మరికొన్ని సౌకర్యాలు కలుగుతాయి ఈ చట్టంలో కొత్తగా చేర్చ బడిన ముఖ్యమైన సౌకర్యాలు ఈ క్రింద ఇవ్వబడ్డాయి—

కార్మిక స్త్రీలు ప్రసూతి సౌకర్యాన్ని పూర్వపు చట్టంక్రింద 7 వారాల పాటు మాత్రమే పొందుతుండగా, ప్రస్తుతం ఎక్కువ కాలం అంటే 11 వారాల పాటు పొందుతున్నారు ప్రసూతి సౌకర్యానికి అదనంగా గర్భ స్రావం జరిగిన సందర్భాలలో అదేమాదిరి ద్రవ్య సహాయం పొందటానికికూడా ఏర్పాటు వుంది. పూర్వపు చట్టంలో రోజుకు 8 అణాల సహాయం మాత్రమే వుంది. ప్రస్తుత చట్టం క్రింద కార్మిక స్త్రీ ఒకరోజు సరాసరి సంపాదన లేదా ఒక రూపాయి ఏది ఎక్కువైతే అది పొందటానికి వీలున్నది గర్భధారణ, ప్రసవం, గర్భ స్రావం మూలంగా అనారోగ్యం కలిగిన సందర్భంలో కార్మిక స్త్రీలు మామూలు ప్రసూతి సౌకర్యానికి అదనంగా ఒక మాసంపాటు సెలవు పొంద టానికికూడా అర్హులై వుంటారు కాన్పుకు పూర్వమూ, తర్వాతనూ యజమాని కార్మిక స్త్రీలకు ఉచితంగా సహాయం చేసే ఏర్పాటు ఉన్న పక్షంలో వారు 25 రూపాయల మెడికల్ బోనసును పొందటానికికూడ అర్హులై వుంటారు. కార్మిక స్త్రీలు తమ పిల్లలకు 15 మాసాల వయస్సు వచ్చేవరకూ, పని గంటలలో తమ పిల్లలను చూసుకోగలందులకు, మామూలు విశ్రాంతి సమయాలకు అదనంగా అప్పుడప్పుడూ కొంత కాలాన్ని వినియోగించుకోటానికి అర్హులై వుంటారు యజమానులు నిలిపివేసిన ప్రసూతి సహాయం కార్మిక స్త్రీలకు చెల్లించేటట్లు ఉత్తర్వు చేయటానికిగాను ఇన్స్పెక్టర్లకు అధికారం కల్పించట మనేది ఈ చట్టంలోని మరొక ప్రధానాంశం చెల్లింపులు జరగని సందర్భాలలో మాత్రం వాటిని భూమిశిస్తు బకాయిల మోస్తరుగానే రాబట్టవచ్చును.

నేషనల్ ఎంప్లాయిమెంటు సర్వీసు—రాష్ట్ర ప్రభుత్వంవారు, కేంద్ర ప్రభుత్వంవారి తోడ్పాటుతో ఈ నేషనల్ ఎంప్లాయిమెంటు సర్వీసును నడుపు తున్నారు జాతీయ విధానాలను, పద్ధతులను రూపొందించటం, దేశంలోని ఎంప్లాయిమెంటు సర్వీసును సమన్వయ పరచటం, భారత ప్రభుత్వంవారి బాధ్యత విధానాలను, కార్యక్రమాలను అమలు పరచటంలోను, రాష్ట్రంలోని ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజీలమీద పరిపాలక, ఆర్థిక, వ్యవహార నియంత్రణ వహించటం రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత. ఈ వ్యయంలో 60 శాతాన్ని భారత ప్రభుత్వం భరించగా 40 శాతాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుంది. ఉద్యోగాలు కోరేవారిని రిజిష్టరు చేయటం, ఖాళీలు ఎన్ని వున్నదీ, ఏ ఏ రకాలకు చెందినదీ మొదలైన సమాచారాన్ని యజమానులనుంచి పొందటం; రిజిష్టరు చేయించుకొన్న వారికి తగిన ఉద్యోగాలు చూచిపెట్టటం, యజమానులకు కావలసిన అభ్యర్థులను అందచేయటం; వివిధ తరగతులక్రింద విపుణులైనవారి కొరతగురించి సమాచా రాన్ని సేకరించటం; కొద్దికాలంలో నిపుణతఅబ్బే శిక్షణకు వ్యక్తులను ఏర్పాటు

చేయటం, యువకులు సరిగా తమ వృత్తులను ఎన్నుకోవటంలో తోడ్పడటం, ఇవన్ని ఈ సర్వీసుయొక్క ముఖ్య ఆశయాలు

ఉద్యోగాల ఖాళీల నిర్భంద ప్రకటన చట్టంక్రింద 25 లేక అంతకంటె ఎక్కువమందిని నియమించిన ప్రయివేటు సంస్థలు, అన్ని ప్రభుత్వశాఖలు ఉద్యోగ సాధిత కేంద్రాలకు ఉద్యోగాలలో వచ్చే ఖాళీలను తప్పక తెలియచేయాలి. ఈ చట్టాన్ని ఈ శాఖ అమలుపరుస్తున్నది పబ్లిక్ సర్వీసు కమీషను, విశ్వవిద్యాలయాలు మొదలయిన స్వతంత్ర వ్యవస్థలద్వారా భర్తీచేయబడే ఖాళీలు ఈ చట్టం క్రిందకురావు.

ఉద్యోగ సాధక కేంద్రాలు —రెండవ పంచవర్ష ప్రణాళిక ప్రారంభంలో 11 జిల్లాలలో మాత్రమే ఉద్యోగ సాధక కేంద్రాలు ఉన్నవి మిగత 9 జిల్లాలలో ఉద్యోగ సాధక కేంద్రాలను రెండవ పంచవర్ష ప్రణాళికా కాలంలో ఏర్పాటుచేయడం జరిగింది.

రిజిష్టరు అయినవారి సంఖ్య, ఉద్యోగం పొందినవారి సంఖ్య క్రమాభివృద్ధి చెందుతున్నాయి 1960 లో 1,74,011 అభ్యర్థులు రిజిస్టరుకాగా 1961 లో ఈ సంఖ్య 1,9,487 కు పెరిగింది 1960 లో 19,332 మంది ఉద్యోగాలు పొందగా 196 లో 80,352 మంది ఉద్యోగాలు పొందారు

వృత్తి విషయక సలహాలు (ఒకేషనల్ గైడెన్సు).—ఉద్యోగాన్వేషులు తమ అభిరుచికి, దేహదారుఢ్యతకు, మానసిక శక్తికి విద్యార్హతలకు తగిన సరియైన వృత్తిని ఎన్నుకోవడంలో తోడ్పడడానికి, అందుబాటులో ఉన్న అంగ బలాన్ని శిక్షణ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవటంలో దోహదకారి కావటానికి రెండవ ప్రణాళికా కాలంలో వృత్తివిషయ సలహాసౌకర్యం ప్రవేశ పెట్టబడింది రెండవ పంచవర్ష ప్రణాళికా కాలంలో 7 వృత్తి విషయకసలహా యూనిట్లు ప్రారంభించడం జరిగింది. మూడవ ప్రణాళికా మొదటి సంవత్సరంలో మరో 6 యూనిట్లు ప్రారంభించడమైనది. రెండవ ప్రణాళికా కాలంలో ఈయూనిట్లు హైదరాబాదు, విశాఖపట్టణం, విజయవాడ, గుంటూరు. వరంగల్లు, కర్నూలు, కాకినాడ పట్టణాలలోను, మూడవ ప్రణాళిక యొక్క మొదటి సంవత్సరంలో నిజామాబాదు, అనంతపురం, చిత్తూరు, ఏలూరు, నెల్లూరు పట్టణాలలోను ప్రారంభించబడినవి.

విశ్వవిద్యాలయ ఉద్యోగ సంస్థ.—విశ్వవిద్యాలయ విద్యార్థులు తమ భావివృత్తిని ఎంచుకోవడంలో సూచనలు ఇచ్చి సహాయపడే నిమిత్తం విశ్వ విద్యాలయ ఉద్యోగసంస్థను స్థాపించడానికి సంబంధించిన పథకం ఒకటి ఉన్నది. మూడవ పంచవర్ష ప్రణాళిక మొదటిసంవత్సరంలో ఈ సంస్థ ఒకటి వాల్తేరులో ప్రారంభించబడింది. 1962-63 లో హైదరాబాదులో ఉస్మానియా విశ్వవిద్యాలయానికి అనుబంధంగా మరొక సంస్థను స్థాపించుటకు ఉద్దేశించడమైనది.

ఎంప్లాయిమెంటు మార్కెటు సమాచారం.—మూడు మాసములకొకసారి పల్లికు, ప్రయివేటు రంగాలలో ఉద్యోగ సమాచార సేకరణ నిమిత్తం ఉద్యోగ సమాచార సేకరణ పథకం ఒకటి రూపొందించబడింది. ఈ సమాచార

ఆధారంగా ఉద్యోగ పరిస్థితులను పరిశీలించటం, సిబ్బంది కొరతను తీర్చేనిమిత్తం అవసరమైన వృత్తి శిక్షణను ఏర్పాటు చేయటానికిగాను ఏ విధమైన ఉద్యోగులు కొరతగాఉన్నారో తెలుసుకోవటం, ఆవిధంగా సేకరించిన సమాచారాన్ని పాఠశాల వదలిపెట్టినవారికి, ఉద్యోగాన్వేషులకు అందచేయటం, ఉద్యోగ స్థాయిలో మార్పులను పరిశీలించి ఆ మార్పులకుగల కారణాలను తెలుసుకోవటం ఈ పథకంయొక్క ఉద్దేశాలు మహబూబ్‌నగరు, అదిలాబాదు, కరీంనగరు, మెదకు జిల్లాలు మినహా అన్ని జిల్లాలలోను ఎంప్లాయిమెంటు మార్కెటు సమాచార యూనిట్లు నెలకొల్పబడినవి. ఈ నాలుగు జిల్లాలుకూడ 1962-63 లో ఈ పథకం క్రింద తీసుకురాబడతాయి.

పట్టణ ప్రాంతాలకు గ్రామీణ ప్రజలు వలసపోవడాన్ని నిరోధించేటందుకు, గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువగా ఉద్యోగవకాశాలను కలుగచేసేటందులకుగాను ఎంపికచేసిన బ్లాకులలో ప్రభుత్వంవారు పైలటు పద్ధతిపై భారీఎత్తున ఉద్యోగావకాశాలను కలిగించే వివిధ పథకాలను అమలుపరుస్తున్నారు అట్టి పైలటు ప్రాజెక్టు ప్రాంతాలు తొమ్మిదింటిలో ఈ శాఖ జాతీయ ఉద్యోగ సహాయం, సమాచార సంస్థలను ఏర్పాటు చేసింది. మరో నాలుగింటిని 1962-63 లో స్థాపించటానికి ఉద్దేశించబడింది.

ఉద్యోగ సలహా కమిటీలు.—యజమానులనుండి, కార్మికులనుండి పూర్తి సహకారాన్ని పొందే నిమిత్తంరాష్ట్ర, జిల్లా స్థాయిలలో ఉద్యోగసలహా కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది జిల్లాస్థాయి కమిటీకి కలెక్టరు అధ్యక్షుడు, ఎంప్లాయిమెంటు ఆఫీసరు కార్యదర్శి రాష్ట్రస్థాయి కమిటీకి కార్మిక శాఖమంత్రి అధ్యక్షుడు డిప్యూటీ డైరెక్టరు కార్యదర్శి ఉద్యోగ సాధక సంస్థల కార్యకలాపాల అభివృద్ధికి సూచనలు చేయటానికి ఉద్యోగ విధానంపై ప్రభుత్వానికి సలహా ఇవ్వటానికి రాష్ట్రస్థాయి కమిటీ ఉద్దేశించబడింది.

ఉద్యోగుల ప్రభుత్వ భీమా పథకం —పరిశ్రమలోని పని వారి ఆరోగ్యాన్ని కాపాడెందుకు వుద్దేశించిన కార్యక్రమమే ఈ ఉద్యోగుల ప్రభుత్వ భీమాపథకం.

ఈ పథకంవల్ల చేకూరే ముఖ్య ప్రయోజనాలు—

(i) అనారోగ్య కాలంలో చేసే సహాయం

(ii) ప్రసూతి సహాయం

(iii) అశక్తత యేర్పడినపుడు చేసే సహాయం

(iv) పనివారిపై ఆధారపడియున్నవారికి చేసే సహాయ

(v) వైద్య సహాయం

ఈ పథకం రొక్క రూపంలోను, వైద్య సహాయం రూపంలోను ఈ రెండు విధాలుగా పనివారికి రక్షణ కల్పిస్తున్నది

ఈ పథకం 1955 లో ఆంధ్ర తెలంగాణా ప్రాంతాల్లో ప్రవేశపెట్టబడింది. 86,000 మందికి ఇది వర్తింప చేయబడింది అప్పటినుంచి యీ పథకం క్రమక్రమంగా అభివృద్ధి చెందుతోన్నది. 1955 లో పూర్తికాలం పనిచేసే వైద్య

శాలలు 9 వుండేవి. కాగా రాష్ట్రంలో ప్రస్తుతం ఆయా ప్రాంతాలందు పనిచేస్తున్న వైద్యశాలలు 82 ఈ పథకంవల్ల చేకూరే ప్రయోజనాలను 1959 నుంచి భీమాచేసిన పనివారి కుటుంబాలకుకూడా విస్తరింపచేశారు. ప్రస్తుతం యీ పథకం దిగువ కేంద్రాలలో అమలులో ఉన్నది.

హైదరాబాదు, సికింద్రాబాదు, వరంగల్, సిర్పూర్ కాగజ్‌నగర్, ఆదోని, రేణిగుంట, గుంటూరు పెదకాకాని, మంగళగిరి, విజయవాడ, ఏలూరు, కాకినాడ, విశాఖపట్నం, చిట్టివలస, విజయనగరం, రాజమండ్రి, కర్నూలు, ధవళేశ్వరం.

ఈ విధంగా ఉద్యోగుల ప్రభుత్వ భీమాపథకం 16 కేంద్రాలలో అమలులో నున్నదన్నమాట వీటిక్రింద కొచ్చే పనివారి సంఖ్య 64,500.

పనివారల విద్యాపథకం.—భారత ప్రభుత్వం రూపొందించిన యీ పథకాన్ని హైదరాబాదులో 1959లో ప్రవేశపెట్టారు పనివారిలో విజ్ఞానాన్ని, ఆత్మవిశ్వాసాన్ని, కర్తవ్యపరాయణతను పెంపొందించటమే ఈ పథకపు ప్రధాన లక్ష్యం. ఈ పథకంక్రింద హైదరాబాదులో ప్రధాన కేంద్రం ఒకటుంది. జిల్లాల్లో 65 ప్రాథమిక కేంద్రాలున్నాయి. హైదరాబాదు కేంద్రం యింత వరకు 198 కార్మికోపాధ్యాయులకు శిక్షణ యిచ్చింది ప్రాథమిక కేంద్రాలలో శిక్షణపొందిన అభ్యర్థుల సంఖ్య 8,294. ఈ కేంద్రాలలో మూడు మాసాలపాటు శిక్షణ యిస్తారు. బోధన ప్రాంతీయభాషల్లో అంటే తెలుగు, ఉరుదు భాషల్లో జరుగుతుంది. ఫ్యాక్టరీలనుండి వాణిజ్య సంస్థలనుండి పనివారిని ఎంపికచేసి వారికీ శిక్షణ యిస్తున్నారు. ప్రస్తుతం ప్రాథమిక కేంద్రాల్లో 1,016 మంది పనివారు శిక్షణ తరగతులకు హాజరవుతున్నారు.

ఉత్పత్తిశక్తి.—దేశంలో ఉత్పత్తిశక్తిని అధికం చేయటానికి ప్రోత్సాహం కల్పించటం, లభ్యమయ్యే జనశక్తి, యంత్రాలు పదార్థాలు విద్యుచ్ఛక్తి సదుపాయాలు గరిష్ఠంగా వినియోగించుకోటానికి సౌకర్యాలు కల్పించటం, దుబారాను అరికట్టడం, దేశప్రజలకు ఉత్తమము, అధికమూ అయిన జీవనప్రమాణాన్ని సమకూర్చడం, యెంతో అవసరమని చాలా కాలంగా భావించబడుతున్నది. ఇందుకుగాను జాతీయ ఉత్పత్తి మండలి స్థాపించబడింది ఇది స్వతంత్ర ప్రతిపత్తిగల సంస్థ. దానిలో యజమానులూ, పనివారూ, ప్రభుత్వమూ, తదితర వివిధ వర్గాలకు చెందిన ప్రతినిధులు ఉంటారు. ఉత్పత్తికి సంబంధించిన విధానాలు, పద్ధతులగురించి యీ మండలి సమాచారాన్ని సేకరించి అందరికీ అందచేస్తుంది. రాష్ట్రానికి చెందిన మండలికూడా వొకటుంది.

పారిశ్రామిక మేనేజిమెంటు, పారిశ్రామిక యింజనీరింగు, పారిశ్రామిక సంబంధాలకుచెందిన వివిధ పద్ధతులలో శిక్షణ యివ్వటం, వుత్పత్తిని గురించిన ఉపయోగకరమైన సమాచారాన్ని అందరికీ అందచేయటం, ఉత్పత్తి కార్యక్రమాలను గురించి పరిశోధన జరపటం, ఒక ఫ్యాక్టరీ పనివారు మరొక ఫ్యాక్టరీ సందర్శించేటట్లు యేర్పాటు చేయటం, మొదలైనవి యీ మండలి కార్యక్రమాల

క్రిందకు వస్తాయి. రాష్ట్రీమండలి పంచదార పరిశ్రమలకొకటి, సిబ్బొంటు పరిశ్రమకు మరొకటి మొత్తం రెండు కమిటీలను యేర్పాటు చేసింది. ఉత్పత్తి విషయాలలో సాంకేతిక శిక్షణ తరగతులను నిర్వహించింది. వివిధ యితర పరిశ్రమలకుకూడా తన కార్యక్రమాలను విస్తృతం చేయటానికి మండలి ఆలోచిస్తున్నది.